Pubilshed from Ananthapuramu

PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




| అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 03 | సంచిక : 175 | బుధవారం | ఫిబ్రవరి 25, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No : 03 | Issue No : 175 | Tuesday | 25 FEBRUARY 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |


Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakinkada, Tirupathi Circulated at Andharapradesh & Telangana





- తిరుమల డిక్లరేషన్ పై జగన్ ధిక్కారం
- గత పాలనలో టీటీడీలో ఉద్దేశపూర్వకంగా అన్యమత ప్రచారం
- జరిగిన అపచారాలపై తీవ్రంగా స్పందించిన హైందవ మఠాలు
- కల్తీకి ఆస్కారం లేని విధంగా కఠినతరంగా నిబంధనలు
- హిందువుల మనోభావాలు కాపాడే బాధ్యత మాది
- కల్తీ నెయ్యి వ్యవహారంపై శాసనసభలో లఘు చర్చలో ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- వైసీపీ హయాంలో మహాపాపం పేరిట సభలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన సీఎం

### తిరుమల గిరులను కుదించారు..



# కల్తీతో అపవిత్రం చేశారు..


**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :** ఓ పద్ధతి ప్రకారమే 2005 నుంచి హిందూమతంపై దాడి జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. తిరుమల పరిధిని ఏడు కొండల నుంచి రెండు కొండలకు మాత్రమే పరిమితం చేస్తూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జీవో తీసుకువచ్చారని అప్పటి నుంచే హిందూ మతంపై క్రమబద్ధంగా దాడి చేస్తూ వచ్చారని ఆక్షేపించారు. అప్పటి పంచాయితీరాజ్ శాఖ కార్యదర్శిగా ఉన్న శామ్యూల్ అనే క్రైస్తవ అధికారి ఈ జీవో జారీ చేశారని వివరించారు. హిందూ సమాజంతో పాటు రెండేళ్ల పాటు తాము చేసిన పోరాటాల కారణంగా వెనక్కు తగ్గారని సీఎం స్పష్టం చేశారు.

కల్తీ నెయ్యి వ్యవహారంపై శాసనసభలో చేపట్టిన లఘు చర్చలో భాగంగా ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఈ వ్యవహారంపై మహాపాపం పేరిట అసెంబ్లీలో ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. వైసీపీ హయాంలో 20.01 కోట్ల లడ్డూ ప్రసాదాన్ని కల్తీ నెయ్యితో తయారు చేసి ఘోర అపచారం చేశారని ముఖ్య మంత్రి అన్నారు. రాజకీయ వివాదం ఉండకూడదని సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధికారులతో సిట్ ఏర్పాటైందని సీఎం వివరించారు.

2 లో..

# రాష్ట్రంలో శాంతి భద్రతల్లేవ్

- చంద్రబాబు పాలన చిత్తశుద్ధి లేదు
- అంతాడైవర్షన్ పాలిటిక్స్
- పాలనలో బాధ్యత కరువైంది
- దేశంలో అట్టడుగు స్థానానికి పోలీస్ వ్యవస్థ
- మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ



**ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా గాడితప్పాయని, దేశంలో ఏ రాష్ట్రంతో పోల్చి చూసినా ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక దోపిడీలు, దౌర్జన్యాలు, హత్యలు, మహిళలపై అఘాయిత్యాలు ఎక్కువైపోయాయని మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.

వెలగపూడిలోని అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలతో కలిసి మీడియాతో మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సర్వేలే శాంతిభద్రతలు పతనమైపోయాయనే విషయాన్ని రుజువు చేస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రభుత్వం పబ్బం గడుపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు పాలనను పూర్తిగా గాలికొదిలేశారని, వైయస్సార్సీపీ హయాంలో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్న పోలీస్ వ్యవస్థ నేడు అట్టడుగు స్థానానికి పడిపోయిందని చెప్పారు.

2 పేజీలో..



### అందరి భద్రతే మాకు ముఖ్యం

- గంజాయి సాగును పూర్తిగా అరికట్టాం
- డ్రగ్స్ నియంత్రణకు పటిష్ట చర్యలు
- డోర్ డెలివరీ చేసిన వారి కుటుంబ సభ్యుల పై కూడా దృష్టి పెట్టాం
- హోంమంత్రి అనిత

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :**

మహిళలు, చిన్నారుల భద్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఏపీ హోం మంత్రి అనిత ప్రకటించారు. ఎవరైనా ఆడపిల్లల జోలికొస్తే అదే వారికి చివరి రోజు అనే సందేశం ప్రజల్లోకి పంపామని గుర్తుచేశారు. గత రెండేళ్లుగా రాష్ట్రంలో నేరాలు పెరిగాయన్న వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఆరోపణలను.. శాసనమండలిలో మంత్రి అనిత తిప్పికొట్టారు.

- మిగతా 2లో..


# వైసీపీ పాలనలో అన్ని శాఖలకు తాళాలు వేశారు



- గత ఐదేళ్లు రాష్ట్రం అస్తవ్యస్తంగా మారింది
- పశుసంవర్ధక శాఖను నిర్వీర్యం చేసిన వైసీపీ
- పశువైద్యశాలలు పేరుకే మిగిలాయి, మందులు,పరికరాలు లేవు ,సిబ్బంది లేరు
- కూటమి ప్రభుత్వం వచ్చాకే పశుసంవర్ధక శాఖ పునరుజ్జీవనానికి చర్యలు
- వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:** గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలోని అన్ని శాఖలకు తాళాలు వేసిన పరిస్థితి నెలకొందని, ముఖ్యంగా పశుసంవర్ధక శాఖను పూర్తిగా నిర్వీర్యం చేసి అభివృద్ధిని కుంటుపెట్టారని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం అసెంబ్లీలో తీవ్ర విమర్శలు చేశారు. శాసనసభలో ఎమ్మెల్యేలు పశు వైద్యశాలల్లో సౌకర్యాల కొరత, వైద్యుల నియామకాలపై అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వైసీపీ హయాంలో పశుసంవర్ధక శాఖలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని, రైతులు, పశుపాలకులకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు కూడా అందించలేని దుస్థితి ఏర్పడిందని మంత్రి తెలిపారు.

2 లో



### తైవాన్‌లో భూకంపం

**తైపీ :** తైవాన్‌లో మంగళవారం స్వల్ప భూకంపం చోటుచేసుకుంది. తైవాన్ ఈశాన్య కౌంటీ యిలాన్ తీరంలో 5.6 తీవ్రతతో భూకంపం వచ్చినట్లు వాతావరణ విభాగం తెలిపింది. భూకంప కేంద్రం 66.8 కి.మీ (41.5 మైళ్లు) లోతులో, కౌంటీ ప్రభుత్వ స్థానం నుండి 16.9 కి.మీ దూరంలో మరియు తీరప్రాంత జలాల్లో ఉందని పేర్కొంది. భూకంపం ధాటికి రాజధాని తైపీలో భవనాలు కొద్దిసేపు కంపించాయి. తైవాన్ రెండు టెక్టోనిక్ ప్లేట్ల జంక్షన్ సమీపంలో ఉందని మరియు భూకంపాలకు గురయ్యే అవకాశం ఉందని తెలిపింది. ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన నివేదికలు రావాల్సి వుంది.

2 లో..

# కళాశాలలను బలోపేతం చేస్తాం

- ముఖ గుర్తింపు వ్యవస్థ ద్వారా ప్రైవేటు బీఈడీ కళాశాలల్లో అవకతవకలకు అడ్డుకట్ట
- శాసనమండలిలో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:**

ప్రభుత్వ డైట్, బీఈడీ, బీపీఈడీ కళాశాలలను బలోపేతం చేస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ కళాశాలల్లో అధ్యాపకుల కొరత, ఖాళీలను భర్తీ చేసేందుకు తీసుకున్న చర్యలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయ శిక్షణా కళాశాలల వివరాలు, ప్రైవేటు ఉపాధ్యాయ శిక్షణా కళాశాలల్లో అవకతవకలు నివారించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, పోటీతత్వ ఆధారిత విద్యకు అనుగుణంగా శిక్షణ విధానాలు, పాఠ్యాంశాల సవరణ గురించి శాసనమండలిలో సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, కావలి గ్రీష్మ, బి.తిరుమలనాయుడు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు.



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ." డైట్(జిల్లా విద్యా, శిక్షణ సంస్థ) కళాశాలల్లో ఉన్న ఖాళీలను డిప్యూటేషన్ విధానంలో భర్తీ చేశాం. కరిక్యులమ్ అప్ డేట్ విషయంలో కన్సల్టేషన్స్ అన్నీ ఈ ఏడాది ఫిబ్రవరి

- మిగతా 2లో..

### భక్తి వైభవం, వైదిక ఘనతలతో
# కుంభాభిషేకం

- మార్చి 6 నుంచి 8వ తేదీ వరకు ప్రత్యేక ఆధ్యాత్మిక మహోత్సవం
- 12 ఏళ్లకోసారి జరిగే కుంభాభిషేకం నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు
- దేశ విదేశాల నుంచి లక్షలాది భక్తులు వస్తారని అంచనా
- ఎక్కడా ఎలాంటి ఇబ్బంది ఎదురుకాకుండా సౌకర్యాలు
- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)



**ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ :**

శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో మార్చి 6 నుంచి 8వ తేదీ వరకు శాస్త్రోక్తంగా, అత్యంత వైభవంగా కుంభాభిషేక హోత్సవం జరగనుందని.. ఆగమ శాస్త్రం ప్రకారం 12 ఏళ్లకోసారి ఆలయంలోని దైవికశక్తి పునరుద్ధరణకు కుంభాభిషేకం మహోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోందని, ఇందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు.

కుంభాభిషేక మహోత్సవం-2026 నిర్వహణపై ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఆలయ ఈవో వీకే శీనా నాయక్ తదిత రులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ కంచి కామకోటి పీఠాధిపతులు శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి చేతు లమీదుగా కనకదుర్గమ్మ ప్రధాన ఆలయ శిఖర విమా నగోపురానికి అభిమంత్రించిన అనేక పుష్కర మహా జీవనదులు, సముద్రోదకములతో కుంభాభిషేకం జరుగుతుందని వివరించారు.

2 లో

### మార్కాపురం జిల్లాలో సీఎం
# చంద్రబాబు పర్యటన

- వెలిగొండ ప్రాజెక్టు సందర్శన అనంతరం ఫీడర్ కెనాల్ పనులకు శంకుస్థాపన
- అనంతరం ప్రజావేదిక సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్న సీఎం



**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం మార్కాపురం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం అసెంబ్లీ సమావేశాలకు హాజరైన అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు బయలుదేరి 12.40 గంటలకు మార్కాపురం జిల్లాలోని గంటావానిపాలెం చేరుకుంటారు. 12.50 గంటలకు ఫీడర్ కెనాల్ పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం ఫీడర్ కెనాల్‌ను పరిశీలిస్తారు. అక్కడి నుంచి 02.10 గంటలకు మార్కాపురం పట్టణం చేరుకుంటారు.

2 పేజీలో..

ప్రజాభూమి



# కళాశాలలను బలోపేతం చేస్తాం

మాసంలో నిర్వహించాం. ఈ నెల 26, 27 తేదీల్లో సెకెండ్ రౌండ్ కన్సల్టేషన్ జరుగుతుంది. అనంతరం నూతన కరిక్యులమ్ రివైజ్ చేసి అమలుచేస్తాం. ప్రధానంగా కాంపిటెన్స్ బేస్డ్ ఎడ్యుకేషన్, ఎఫ్ఎల్ఎన్ ప్రయారిటీ, టెక్నాలజీ ఇంటిగ్రేషన్, ఇండియన్ ఈథోస్ ఇంటిగ్రేషన్ కీలకమైనవని మేం భావిస్తున్నాం. ఇవి మొత్తం ఇంటిగ్రేట్ చేసి అమలుచేస్తాం.

**ప్రైవేటు బీఈడీ కళాశాలల విషయంలో..** ఇప్పటికే ముఖ గుర్తింపు వ్యవస్థ (ఎఫ్ఆర్ఎస్) ను అమలుచేశాం. ఇంజనీరింగ్ లో కూడా అమలుచేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ అమలుచేస్తున్నప్పుడు అటెండెన్స్ కూడా తెలుసుకోవాల్సిన బాధ్యత ఉంది. కాబట్టి ఇంజనీరింగ్ లో కూడా ఎఫ్ఆర్ఎస్ ను అమలుచేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పినట్లు మెథడాలజీ, పెడలాజీని కూడా ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాల్సిన అవసరం ఉంది. ఒకవైపు మనం ఎస్ సీఈఆర్టీని బలోపేతం చేస్తున్నాం, పాఠశాల విద్యలో కరిక్యులమ్ ప్రతి సైకిల్ లో అప్ డేట్ చేస్తున్నాం. ఇందులో భాగంగా ఇక్కడ కూడా చేయాల్సిన అవసరం ఉంది. డైట్స్ లో కూడా బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. తప్పనిసరిగా చేస్తాం. ట్రైనింగ్ సెంటర్స్ లో మౌలిక వసతులు అభివృద్ధి చేసేందుకు ఆదేశాలు జారీ చేశాను.

ప్రభుత్వ డైట్, బీఈడీ, బీపీ ఈడీ కళాశాలల్లో 2019 నుంచి 2024 వరకు రిక్రూట్ మెంట్ జరగలేదు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే 16వేల మంది ఉపాధ్యాయులను నియమించాం. ప్రతిఏడాది రిటైర్ మెంట్స్ చూసుకుని ఏటా డీఎస్సీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నాం. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు ప్రతి శనివారం నో బ్యాగ్ డేగా ప్రకటించాం. నైతిక విలువలపై సలహాదారుగా చాగంటి కోటేశ్వరరావు ని నియమించుకున్నాం. ప్రతివారం నైతిక విలువలపై కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది. దీనిని ప్రతి పాఠశాలకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. పుట్టపర్తి శ్రీ సత్యసాయి ట్రస్ట్ ద్వారా రాగిజావ అందజేస్తున్నాం. అగ్రిమెంట్ కూడా పునరుద్ధరిస్తున్నాం. శ్రీ సత్యసాయి పవచనాలను కూడా పాఠ్యాంశాల్లో చేర్చి నైతిక విలువలను పెంపొందించాల్సిన అవసరం ఉంది. మారుతున్న కాలంలో మానసిక ఆరోగ్యం కూడా చాలా అవసరం. ఏఐ ద్వారా మానసిక సమస్యలను ముందుగానే గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్ర విభజన వల్ల ఎంత నష్టపోయామనేందుకు డైట్ కళాశాలలే నిదర్శనం. ఎస్ సీఈఆర్టీ విభజన వల్ల మన ఇన్ ఫ్రాస్ట్రక్చర్ తెలంగాణలో ఉండిపోయాయి. పదేళ్ల తర్వాత ఎస్ సీఈఆర్టీని బలోపేతం చేస్తున్నాం. రాబోయే రోజుల్లో 3 డైట్ కళాశాలలను సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ గా తీర్చిదిద్దుతాం. మిగతా డైట్ కళాశాలల్లో మౌలిక సౌకర్యాలను మెరుగుపరుస్తామని" తెలిపారు.

## మార్కాపురం జిల్లాలో సీఎం
# చంద్రబాబు పర్యటన



02.30 గంటలకు తర్లుపాడు రోడ్డులో నిర్వహించే ప్రజావేదిక సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. సాయంత్రం 05.20 గంటలకు అమరావతికి చేరుకుంటారు.

**జిల్లా ఏర్పాటు తర్వాత మొదటి పర్యటన**

మార్కాపురం జిల్లా అనేది ఆ ప్రాంత ప్రజల చిరకాల కల. ఎన్నికల ముందు అక్కడి ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మార్కాపురంను జిల్లాగా ఏర్పాటు చేస్తూ జనవరిలో ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. మార్కాపురం జిల్లా ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి సారి పర్యటిస్తున్నారు. అదే విధంగా గత ప్రభుత్వం పూర్తి కాని వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసింది. కెనాల్స్, ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్, జంట సొరంగాలు పనులు కాకపోవడంతో పాటు పునరావాసం కల్పించకుండానే జగన్ జాతికి అంకితం చేశారు. అయితే ప్రాజెక్టును పూర్తి చేసి ఆ ప్రాంత ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించేందుకు సంకల్పించింది. ఈ నేపథ్యంలోనే రూ.456 కోట్లతో నిర్మించే ఫీడర్ కెనాల్ పనులకు రేపు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేస్తారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతల్లేవ్



రాష్ట్రంలో దిగజారిన శాంతిభద్రతల గురించి చర్చించమంటే వైయస్సార్ హయాంలో అంటూ డైవర్షన్ పాలిటిక్స్‌కి కూటమి ప్రభుత్వం తెరలేపిందని ధ్వజమెత్తారు. దేశానికే ఐకాన్‌గా నిలిచిన ఆయన పాలనను విమర్శించే అర్హత కూటమి నాయకులకు లేదని చెప్పారు. కూటమి పాలనలో అవనీతి కింది స్థాయి వరకు వేళ్లూనుకుని పోయిందని, చినబాబు, పెదబాబులకు కమీషన్లు ఇచ్చే పేరుతో రాష్ట్రాన్ని దోచుకు తింటున్నారని మండిపడ్డారు. వైయస్ జగన్ గారు సీఎంగా ఉన్న ఐదేళ్లలో ప్రధాని మోడీకి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకున్నామని చెబుతూ సోము వీర్రాజు వ్యాఖ్యలను ఖండించారు.

**నేరస్తుల్లో తప్పు చేసినా ఏమీ కాదన్న ధైర్యం**

రాజమండ్రిలో కల్తీ పాలతో జరిగిన మరణాలు ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని, కల్తీ పాలు తాగి ఐదురుగు చనిపోయి, వందల మంది ఆస్పత్రిపాలైనా ఇప్పటికీ సంబంధిత అధికారులు ఒక్కరిపైనయినా చర్య తీసుకున్నారా అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు పాలనలో అవినీతి వ్యవస్థీకృతం చేశారని మండిపడ్డారు. తప్పు చేస్తే ప్రభుత్వం శిక్షిస్తుందన్న భయం నేరగాళ్లలో లేదని, ఎన్ని తప్పులు చేసినా తప్పించుకోవచ్చన్న ధైర్యం ప్రభుత్వం నిందితులకు కల్పించిందని చెప్పారు. రాష్ట్రంలో పరిస్థితులు ఇంత దారుణంగా ఉంటే కూటమి నాయకులు మాత్రం మంచి ప్రభుత్వం అంటూ సభలో భజన చేయడం సిగ్గుచేటన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న వారిని వేధిస్తున్నారని, నిందితులను వదిలేసి బాధితులపై కేసులు నమోదు చేస్తున్న దుర్మార్గమైన వాతావరణం రాష్ట్రంలో నెలకొందని అసహనం వ్యక్తం చేశారు. ప్రజా పాలన పట్ల ఈ ప్రభుత్వం బాధ్యత లేకుండా వ్యవహరిస్తోందని చెప్పారు.

## తిరుమల గిరులను కుదించారు
# కల్తీతో అపవిత్రం చేశారు

మొదటి పేజీ తరువాయి

సీబీఐ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటు చేసి విచారణ చేయాలని ఆదేశించినట్టు తెలిపారు. తప్పు చేసిన నిందితులు, అధికారులపై చర్యలు తీసుకోవాలని సీబీఐ రిపోర్టు పంపించిందని అన్నారు. అందుకే ఈ వ్యవహారంపై ఏకసభ్య కమిటీ వేయాలని నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి తెలిపారు. లడ్డూ వ్యవహారంలో అనేక తప్పులు చేశారని సీఎం స్పష్టం చేశారు. 2019-24 మధ్య 59.71 లక్షల లీటర్ల కల్తీ నెయ్యి వినియోగించారని అన్నారు. రూ. 231.51 కోట్ల అక్రమాలు చోటు చేసుకున్నాయన్నారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనల్ని నీరుగార్చారని స్పష్టం చేశారు. కల్తీ నెయ్యి వ్యవహారం ఓ ప్రణాళిక ప్రకారం లాలూచీ పడిన లూటి అని స్పష్టంగా తేలిందన్నారు. కల్తీ నెయ్యి అని నిర్ధారణ అయినా... నివేదికలు వచ్చినా అప్పటి టీటీడీ చైర్మన్ దానిని తొక్కి పెట్టారని అన్నారు. లడ్డూలో జంతు కొవ్వు కలిసిందని తానేమి సొంతగా చెప్పలేదని ఎన్డీడీబీ కాఫ్ ఇచ్చిన నివేదికనే బయటకు వెల్లడించానని అన్నారు.

**అప్పటి బోర్డుకు, చైర్మన్ కు తెలియకుండా తప్పులు జరిగాయా...?**

కల్తీ నెయ్యి సరఫరాకు అనుగుణంగా టెండర్ నిబంధనల్ని సడలించారని.. రోజుకు 4 లక్షల లీటర్ల పాలు సరఫరా చేయాలన్న నిబంధన తొలగించారని పేర్కొన్నారు. నెయ్యి ఉత్పత్తిలో అనుభవాన్ని 3 ఏళ్ల నుంచి 1 ఏడాదికి కుదించారన్నారు. రోజుకు 12 టన్నుల వెన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని 8 టన్నులకు తగ్గించారని అన్నారు. అక్రమాలకు తెరతీసేలా డెయిరీల వార్షిక టర్నోవర్ రూ.250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు పరిమితం చేశారన్నారు. సాంకేతిక అధ్యయనం, ఫీల్డ్ విజిట్లకు పూర్తిగా మినహాయింపు ఇచ్చారని.. వీటితో పాటు ఫుడ్ సేఫ్టీ నిబంధనల్ని కూడా నీరుగార్చారన్నారు. ఈ కల్తీ నెయ్యి వ్యవహారంలో ప్రధాన సూత్రధారులుగా పోమిల్ జైన్ , విపిన్ జైన్ తో పాటు భోలే బాబా ఆర్గానిక్ డెయిరీ ఉందన్నారు. ఏఆర్, శ్రీవైష్ణవీ, మాల్ గంగా డెయిరీలు భోలే బాబా డెయిరీకి షెల్ కంపెనీలుగా వ్యవహరించి కల్తీ నెయ్యి సరఫరా చేశారని సీఎం స్పష్టం చేశారు. రూ.4.5 కోట్ల లంచం డబ్బుతో నాటి చైర్మన్ పీఏ చిన్నప్పన్న అడ్డంగా దొరికి పోయారని సీఎం తెలిపారు. తప్పుడు రిటర్నులతో తప్పుదారి పట్టించారని.. ల్యాబ్ నివేదికల్ని కూడా ఫోర్జరీ చేశారన్నారు. ల్యాబ్ ల కన్నుగప్పి టెండర్లు దక్కించుకున్నారని అన్నారు. కల్తీ నెయ్యి తయారీకి, సరఫరాకు ఓ ముఠాగా ఏర్పడ్డారని... తయారికి వివిధ రకాల రసాయనాలు వినియోగించినట్టు కూడా సిట్ తేల్చిందన్నారు. శ్రీవారి ప్రసాదాన్ని కలుషితం చేసి ఘోర అపచారం చేశారని ముఖ్యమంత్రి అన్నారు. టీటీడీలోని సాంకేతిక నిపుణులకు కూడా ఖరీదైన ఫోన్లు ఎరవేసి కల్తీ నెయ్యికి గేట్లు తెరిచారన్నారు. మోనో గ్లిసరైట్, ఎసిటిక్ యాసిడ్ లాంటి డ్రమ్ములను, లంచాల వివరాలతో కూడిన డైరీని కూడా సిట్ స్వాధీనం చేసుకుందని తెలిపారు. ఈ కుట్రకు పాల్పడిన నిందితులపై సిట్ అభియోగాలు కూడా మోపిందన్నారు. తప్పు చేసిన వ్యక్తులు ఇప్పుడు మళ్లీ బుకాయించి మాపైనే ఆరోపణలు చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇవన్నీ టీటీడీ బోర్డు చైర్మన్ కు తెలియకుండా జరుగుతాయా అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఆ సమయంలో ప్రసాదం తీసుకున్న ప్రతీ ఒక్కరూ నాణ్యత తగ్గిందని చెప్పారని వివరించారు.

**టీటీడీని'అన్యమతస్తులతో నింపేశారు**

ఎవరికి ఏ బాధ వచ్చినా శ్రీ వేంకటేశ్వరస్వామిని మొక్కుకుని ఆయనతో చెప్పుకుంటామని.. 2019-24 మధ్య స్వామి వారికి జరిగిన అపచారం పట్ల తీవ్ర ఆవేదన చెందామని అన్నారు. శ్రీవారి ఆలయంలో అన్యాయం జరుగుతోందని, రాష్ట్రంలో దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయని పోరాడితే కేసులు పెట్టి వేధించారని శాసనసభలో సీఎం వివరించారు. రామతీర్థంలో రాముడి తల నరికారని అక్కడికి వెళ్తే తన పైనా కేసులు పెట్టారని తెలిపారు. బ్రిటీషర్లు కూడా తమ పాలనలో తిరుమల శ్రీవారి జోలికి వెళ్లలేదని ముఖ్యమంత్రి ఆక్షేపించారు. సామాన్య భక్తులు ఏడు కొండలవాడా గోవిందా అనే నామాన్ని స్మరిస్తూ తిరుమలకు వెళ్తారని అలాంటి ఏడు కొండలను రెండు కొండలకు కుదిస్తూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి దాడి మొదలెట్టారని అన్నారు. ఈ నిర్ణయంపై రెండేళ్ల పాటు దేశంలోని హిందువులంతా తీవ్ర ఆందోళనలు చేయటంతో ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకున్నారని అన్నారు. ఈ అంశంపై పోరాటం చేసిన తనపైనా ఆరోపణలు, ఫేక్ ప్రచారం చేశారని ముఖ్యమంత్రి వివరించారు. ఉడిపి పెజోవర్ మఠాధిపతి విశ్వేశ్వర తీర్థ స్వామిజీ ఆదేశం మేరకు ఏర్పాటు అయిన ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ తిరుమలలో అన్యమత జోక్యంపై నివేదిక ఇచ్చిందన్నారు. తిరుమలతో పాటు అక్కడి విద్యా సంస్థల్లో అన్యమత ప్రచారం జరిగిందని, ఉద్యోగులు, దుకాణాల్లోనూ అన్యమతస్తులు ఉన్నట్టుగా తేల్చిందని వివరించారు. గతంలో తిరుమల స్పెసిఫైడ్ అథారిటీ అధ్యక్షుడిగానూ క్రైస్తవుడైన అధికారిని తప్పించాలని ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ నివేదిక ఇచ్చిందని ముఖ్యమంత్రి తెలిపారు. శ్రీవేంకటేశ్వరా యూనివర్సిటీ, పద్మావతి విశ్వవిద్యాలయాలకు కూడా వీసీలుగా క్రిస్టియన్లనే వైఎస్ రాజశేఖర్ రెడ్డి నియమించారని పేర్కొన్నారు. వారి హయాంలో బలవంతపు మత మార్పిడులు కూడా జరిగాయని ఆరోపణలు వచ్చినట్టు వివరించారు. 2019 వైసీపీ అధికారంలోకి వచ్చాక తిరుమలకు వెళ్లే ఆర్టీసీ బస్సు టికెట్లపైనా జెరుసలేం యాత్రకు వెళ్లాలంటూ అన్యమత ప్రచారం చేశారన్నారు. టీటీడీ ప్రతిష్ఠ దిగజార్చేలా గత పాలకులు వ్యవహరించారని.. అన్యమతస్తులైన చైర్మన్లను నియమించారన్నారు. నాటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సతీమణి క్రిస్టియన్ గా బైబిల్ పట్టుకుని తిరిగారని ఆరోపించారు. అప్పటి టీటీడీ చైర్మన్ భూమన కుమార్తెకు మెదక్ చర్చిలో క్రైస్తవ సంప్రదాయంలో వివాహం జరిగిందని గుర్తు చేశారు. ఇలాంటి వారిని చైర్మన్లుగా ఎలా నియమిస్తారని సీఎం ప్రశ్నించారు. గత పాలకుల హయాంలో టీటీడీ వెబ్ సైట్ లో ఏసు ప్రభువు ఫోటో, శిలువ కూడా వచ్చేసిందని అన్నారు. దీనిపై పత్రికల్లో రాస్తే... ఆ పత్రికల్ని బెదిరించటానికి వంద కోట్ల డిఫమేషన్ వేయించారని అన్నారు.

**తిరుమల అంటే గత పాలకులకు చులకన**

లేని పింక్ డైమండ్ చోరీ అంటూ గతంలో తనపై దుష్ప్రచారం కూడా చేశారని ముఖ్యమంత్రి ఆక్షేపించారు. శ్రీవారిని అప్రతిష్టపాలు చేసే కుట్రకు ఇది మరో ఉదాహరణ అని అన్నారు. జంబో పాలక మండలి నియామకంతో రాజకీయ పునరావాసంగా టీటీడీని మార్చేశారని సీఎం అన్నారు. హైకోర్టు తప్పు పట్టటంతో గత పాలకులు ఆ జీవోను వెనక్కు తీసుకున్నారని తెలిపారు. పరకామణిలో చోరీ జరిగితే దానిని కూడా సెటిల్ చేసేందుకు రాజీ ప్రయత్నాలతో పాటు చోరీని సమర్థిస్తూ చులకనగా గత పాలకులు మాట్లాడారని వివరించారు. దేవదేవుడి హుండీలో చోరీ జరిగితే ఇంత చులకనగా మాట్లాడతారా అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. తిరుమల క్షేత్రానికి వెళ్లిన ఎవరైనా అక్కడ నిర్దేశించిన ఆచార సంప్రదాయాలను పాటిస్తారని... శ్రీవారి ఆలయానికి వెళ్లి డిక్లరేషన్ పై సంతకం చేయమంటే చేయకుండా గత పాలకుడు ధిక్కరించారని అన్నారు. డిక్లరేషన్ పై క్యాన్సిల్ అని నమోదు చేసి దౌర్జన్యం ప్రదర్శించారని ఆక్షేపించారు. అధికారం ఉంది కదా అని అహంభావంతో ప్రవర్తించారని ఆక్షేపించారు. 2019-24 మధ్య ప్రణాళికా బద్ధంగా హిందూమతంపై దాడి జరిగిందని ఆరోపించారు. మొత్తం 2032 దేవాలయాలపై దాడి జరిగిందని...విగ్రహాలను ధ్వంసం చేశారని వేటిపైనా కేసు పెట్టి సరైన విచారణ చేయలేదన్నారు. రామతీర్థం, అంతర్వేది రథం, దుర్గగుడి వెండి సింహాల చోరీ లాంటి ఘటనలు చాలా జరిగినా నిందితులపై ఎలాంటి చర్యలూ లేవన్నారు. కూటమి హయాంలో దేవాలయాలపై దాడులకు పాల్పడితే ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. తిరుమలలో జరిగిన ఈ వ్యవహారాలపై హిందూ మతాలు, పీఠాధిపతుల నుంచి పెద్ద ఎత్తున అభ్యంతరాలు వచ్చాయన్నారు.

**కూటమి వచ్చాకే టీటీడీ ప్రక్షాళన**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే టీటీడీలో ప్రక్షాళనా చర్యలు మొదలు పెట్టామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. శ్రీవారి లడ్డూ ప్రసాద నాణ్యతను పెంచామని... ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ అథారిటీ ధృవీకరణ తర్వాతే లడ్డూ తయారీకి వినియోగించే పదార్థాలు కొనుగోలు చేసేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. భక్తులకు వడ్డించే అన్న ప్రసాద పాత దిట్టాన్ని తిరిగి అమల్లోకి తీసుకువచ్చామని... నాణ్యత, రుచి కూడా పెరిగాయని.. 98 శాతం మంది భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారని సీఎం శాసనసభలో వివరించారు. పీఏసీ 5 వెంకటాద్రి నిలయం వద్ద ఆధునిక వసతులతో వంటశాల అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. భక్తులకు కేటాయించే గదులు, కాటేజీలను కేంద్రీకృతం చేసి దర్శనాలతో అనుసంధానించామని వివరించారు. బ్రేక్ దర్శనాలను కూడా నియంత్రించి సాధారణ భక్తుల దర్శన సమయం పెంచామన్నారు. రద్దీ నియంత్రణ కోసం కమాండ్ కంట్రోల్ సెంటర్ నిరంతర పర్యవేక్షణ జరుగుతోందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లోనూ ఈ క్యూ మేనేజ్మెంట్ సిస్టం అమలు చేస్తామని చెప్పారు. దేశీయంగా 200 దేవాలయాల జీర్ణోద్ధరణ కార్యక్రమాన్ని కూడా చేపట్టామని తెలిపారు. వైకుంఠ ఏకాదశి, బ్రహ్మోత్సవాలు, రథసప్తమి లాంటి పర్వదినాల్లో తరలివచ్చిన లక్షల మంది భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టామన్నారు. 60 టీటీడీ దేవాలయాల్లో రూ.700కోట్లతో అన్నదాన కార్యక్రమం చేపడుతున్నామన్నారు. తిరుమలలో గ్రీన్ కవర్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని 3.5 ఎకరాల్లో దివ్య ఔషధ వనం ప్రాజెక్టు కూడా త్వరలో ప్రారంభిస్తామని వివరించారు. అన్నదాన, ప్రాణదాన కార్యక్రమాలను మరింత విస్తరిస్తామని తెలిపారు. శ్రీవారి సేవకుల కార్యక్రమం ద్వారా వైద్యులు కూడా సేవలందించేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. దేశవ్యాప్తంగా 5 వేల దేవాలయాలను నిర్మించేలా కార్యాచరణ చేపట్టామని తెలిపారు.

**హెరిటేజ్ నీతి నిజాయితీతో నిలబడింది**

కుటుంబ వ్యాపార సంస్థగా ఉన్న హెరిటేజ్ ప్రభుత్వంతో ఎక్కడా ఒప్పందాలు చేసుకుని ఉత్పత్తులు విక్రయించలేదని సీఎం స్పష్టం చేశారు. ఏ ప్రభుత్వ శాఖ హెరిటేజ్ నుంచి ఒక్క కిలో నెయ్యి కూడా కొనుగోలు చేయలేదన్నారు. ప్రభుత్వ సహకారం లేకుండానే నీతి నిజాయితీతో హెరిటేజ్ నిలబడిందని శాసనసభలో వివరించారు. అయినా సాక్షి పత్రికలో ఇష్టానుసారంగా కథనాలు రాశారన్నారు. నేరస్తులు ఏ విధంగా సంస్థల క్రెడిబిలిటీని దెబ్బతీస్తారు అనటానికి ఈ రాతలే పెద్ద ఉదాహరణ అన్నారు. గత పాలనలో భారతీ సిమెంట్స్ నుంచి హౌసింగ్ పథకాలు, ప్రాజెక్టుల్లో సిమెంట్ కొనుగోలు చేశారని దీనిపై తామేమి మాట్లాడ లేదని అన్నారు. నెయ్యి వ్యవహారాన్ని హెరిటేజ్ డెయిరీతో ముడిపెట్టే ప్రయత్నం చేశారని సీఎం ఆక్షేపించారు. రోజూ 20 లక్షల లీటర్ల పాలు సేకరించి విక్రయిస్తున్న హెరిటేజ్ నీతి నిజాయితీతో వ్యాపారం చేస్తోందని తెలిపారు. ఇందాపూర్ డెయిరీకి హెరిటేజ్ కు నెయ్యి విషయంలో అసలు సంబంధమే లేదని వివరించారు. పూణేలో ఉన్న ఇందాపూర్ డెయిరీ ప్రసిద్ధ కంపెనీలన్నిటికీ కో మాన్యుఫాక్చరింగ్ చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. మదర్ డెయిరీ, బ్రిటానియా, ఆయుర్వేద ఘీ పతంజలి, డిమార్ట్, రిలయన్స్, దొడ్ల, హాట్సన్ , జీఆర్బీ, అమూల్, హెరిటేజ్ ప్రముఖ సంస్థలకు ఉత్పత్తుల కో మాన్యుఫాక్చరింగ్ చేస్తోందన్నారు. రాజమహేంద్రవరంలో పాల కల్తీ ఘటన జరిగితే దానిపై చర్చించకుండా మండలిలో అడ్డుకున్నారని ముఖ్యమంత్రి అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఈ ఘటనపై చర్చించి తగిన చర్యలు చేపట్టిందని తెలిపారు. గత పాలకులు చేసిన తప్పుల్ని ఒప్పుకో వాలని... దేవాలయాల పవిత్రతను దెబ్బ తీయవద్దని సీఎం హితవు పలికారు. తప్పుచేసిన వ్యక్తులే తమను క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. హైందవ ధర్మంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నా నన్నారు. వేర్వేరు మతాలకు చెందిన వారి మనోభావాలను దెబ్బతీసే అధికారం మరొకరికి లేదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

## భక్తి వైభవం, వైదిక ఘనతలతో
# కుంభాభిషేకం

మహోత్సవానికి గౌరవ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి హాజరవుతారన్నారు. వేద పండితుల ఆధ్వర్యంలో వైదిక క్రతువులు జరుగుతాయని.. దేశ విదేశాల నుంచి లక్షలాది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని, భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకు సమన్వయ శాఖల అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. దసరా ఉత్సవాలతో పాటు అనేక కార్యక్రమాలను చిన్న ఇబ్బంది కూడా లేకుండా విజయవంతంగా నిర్వహించడంలో జిల్లా అధికారులు, ఆలయ అధికారులు కృషిచేశారని.. ఇదేవిధంగా మున్ముందు కూడా కృషిచేయనున్నట్లు పేర్కొన్నారు.

**సామాన్య భక్తులకు పెద్దపీట : కలెక్టర్ డా.జి.లక్ష్మీశ**

కుంభాభిషేకం హోత్సవాల సమయంలో సామాన్య భక్తులకు పెద్దపీట వేయనున్నామని.. మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని విధాలా సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. టీమ్ ఎన్టీఆర్ ఆధ్వర్యంలో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని, గౌరవ ప్రజాప్రతినిధులు, అధికారుల సమష్టి కృషితో ఆధ్యాత్మిక మహా కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని పేర్కొన్నారు. అత్యుత్తమ ప్రమాణాలతో ఏర్పాట్లు చేస్తున్నామని.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. దసరా సమయంలో రోజుకి రెండు లక్షల మంది భక్తులు వచ్చినా ఇబ్బంది లేకుండా చూశామని.. ఇప్పుడు రోజుకు మూడు లక్షల మంది వచ్చినా ఇబ్బంది లేకుండా పూర్తి సన్నద్ధతతో రాజీలేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

**భక్తుల భద్రతకు భరోసా: సీపీ ఎస్వీ రాజశేఖరబాబు**

భక్తుల భద్రతకు భరోసా కల్పిస్తూ పటిష్ట బందోబస్తుకు ఏర్పాట్లు చేస్తున్నామని పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు తెలిపారు. ఏటా అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతూ వస్తోందని.. కుంభాభిషేక మహోత్సవానికి కూడా లక్షలాదిమంది భక్తుల హాజరవుతారని అంచనా వేస్తున్నామని.. ఇందుకు తగ్గట్లు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పోలీసు శాఖ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.లిఆలయ ప్రధాన అర్చకులు లింగంభొట్ల దుర్గాప్రసాద్, వైదిక కమిటీ సభ్యులు షణ్ముకశాస్త్రి కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాల గురించి వివరించారు. భారతదేశంలోని పుణ్య నదులు, తీర్థాలు, సప్త సముద్రాల జలాలను కలశాలలో ఉంచి, యాగశాలలో మంత్రయుక్తంగా పూజించిన తర్వాత వైదికంగా చేసే అభిషేకమే కుంభాభిషేకమని వివరించారు. మార్చి 6న యాగశాలలో ఉదయం 8 గంటల నుండి యాగశాల ప్రవేశం, గణపతి పూజ, పుణ్యాహ వాచనం, దీక్షాధారణ, పంచగవ్య ప్రాశనం, అఖండ దీపారాధన, మధ్యాహ్నం 12 గంటలకు అంకురార్పణ. సాయంత్రం 4 గంటల నుండి అగ్నిప్రతిష్టాపన, మూలమంత్ర హవనములు, హారతి, రాత్రి 7 గంటలకు మంత్రపుష్పము ఉంటుందన్నారు. అదేవిధంగా ఏడో తేదీన యాగశాలలో ఉదయం 8 గంటల నుండి వివిధ పవిత్ర నదీ, సముద్ర జలాలతో అష్టోత్తర కలశస్థాపన, పూజ, పీఠ పూజలు, మధ్యాహ్నం 12 గంటలకు మూలమంత్ర హవనములు. సాయంత్రం 4 గంటల నుండి మూలమంత్రహవనములు, ప్రదోషకాల పీఠపూజలు, హారతి, రాత్రి 7 గంటలకు మంత్రపుష్పము ఉంటుందని వివరించారు. 8వ తేదీన యాగశాలలో ఉదయం 7 గంటల నుండి మంటప పూజలు, మూలమంత్ర హవనములు, ఉదయం 9 గంటలకు పూర్ణాహుతి. ఉదయం 9:34 నిమిషములకు మేషలగ్నంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి ప్రధాన ఆలయ ప్రాంగణంలో కుంభాభిషేకం జరుగుతుందని తెలిపారు. కుంభాభిషేకం అనంతరం రాజగోపురం ప్రాంగణంలో కళావేదికపై శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి వారి అనుగ్రహ భాషణం ఉంటుందని తెలిపారు.



## అందరి భద్రతతే
# మాకు ముఖ్యం

గంజాయి సాగును పూర్తిగా అరికట్టామని, డ్రగ్స్ నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపట్టామని అనిత తెలిపారు.

ఈ సంవత్సరం మహిళపై అత్యాచారాలు, హత్యలు నాలుగు శాతం తగ్గాయని చెప్పడానికి నేను చాలా గర్వంగా ఫీల్ అవుతున్నానని అన్నారు.చీఙూ ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపిందన్నారు. గంజాయి నిర్మూలనకు ఈగల్ అనే ఒక ప్రత్యేకమైన టాస్కోఫోర్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. గంజాయి సాగును జీరో చేశామని అన్నారు. మదనపల్లి ఘటన చాలా బాధాకరమన్నారు. కానీ దారుణానికి ఒడిగట్టిన నేరస్థుడిపై ప్రభుత్వం వైపు నుంచి ఒత్తిడి పెరగడంతోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడని, నేరాలు చేసే ఎవరికైనా ఇదే గతి పడుతుందని హెచ్చరించారు. మహిళా రక్షణ, చిన్నారుల రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. పోక్సో కేసుల్లో శిక్షలు 15 శాతం పెంచగలిగామన్నారు. 506 మందికి శిక్షలు పడితే.. అందులో 9 మందికి మరణ శిక్షలు పడ్డాయని, 169 మందికి జీవితఖైదు పడిందని చెప్పారు.నేరస్థులకు బెయిల్ రాకముందే శిక్షలు వేయించిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. చీఞ ప్రభుత్వం వచ్చేసరికి స్కూల్ పిల్లల బ్యాగుల్లోకి గంజాయి వెళ్ళిందని, ఇప్పుడు అదే స్కూల్ పిల్లలు రోడ్డు మీదకు వచ్చి గంజాయి వద్దు బ్రో- డ్రగ్స్ వద్దు బ్రో అంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. ఒకానొక సందర్భంలో ఆంధ్రప్రదేశ్ డ్రగ్స్,గంజాయి కు హబ్ అని, ఈరోజు గంజాయిని ఎలా అరికట్టాలో ఆంధ్రప్రదేశ్ ను చూసి నేర్చుకునే పరిస్థితి అని చెప్పారు. అందరినీ వెతుకుతున్నాం, ఆఖరికి డోర్ డెలివరీ చేసిన వారి కుటుంబ సభ్యులకు పై కూడా దృష్టి పెట్టామన్నారు. 24 గంటల నుండి 48 గంటల లోపు ఏ నిందితునైన పట్టుకొని అరెస్టు చేస్తున్నామని హోం మంత్రి అనిత అన్నారు.

# వైసీపీ పాలనలో అన్ని శాఖలకు తాళాలు వేశారు

పశువుల చికిత్సకు అవసరమైన మందులు లేవు, ఆధునిక పరికరాలు లేవు, ఉన్న భవనాలు శిథిలావస్థలో ఉండగా, వాటిని చూసుకునే సిబ్బంది కూడా లేకుండా శాఖను నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో పశుసంవర్ధక శాఖ ద్వారా మొత్తం 3176 కేంద్రాలు పనిచేస్తున్నప్పటికీ, గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వీటిలో చాలా కేంద్రాలు పేరుకే పరిమితమయ్యాయని మంత్రి పేర్కొన్నారు. రైతుల విరాళాలతో నిర్మించిన పాత భవనాలను కూడా సంరక్షించలేక, వాటిని శిథిలావస్థకు నెట్టారని ఆరోపించారు. వైసీపీ పాలనలో ఐదేళ్ల పాటు పశుసంవర్ధక శాఖకు నిధులు కేటాయించకుండా, మౌలిక సదుపాయాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని, ఫలితంగా పశువైద్యశాలలు మందుల్లేక, సిబ్బంది లేక, రైతులకు ఉపయోగపడని పరిస్థితిలోకి వెళ్లాయని మంత్రి అన్నారు.

**కూటమి ప్రభుత్వం వచ్చాకే పశుసంవర్ధక శాఖకు ఊపిరి :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పరిస్థితిని సమీక్షించి, పశుసంవర్ధక శాఖ పునరుజ్జీవనానికి చర్యలు చేపట్టిందని మంత్రి తెలిపారు. శిథిలావస్థలో ఉన్న భవనాల స్థానంలో కొత్త భవనాల నిర్మాణానికి =×ణఖీ--చీూదీూ=ణ / జుూఎణ నిధుల సహకారంతో ఇప్పటివరకు 485 భవనాలు నిర్మించామని వివరించారు. ఇంకా 826 పశు సంస్థలకు సంబంధించిన భవనాలు దయనీయ స్థితిలో ఉన్నాయని, వీటిలో 400 సంస్థలకు వెంటనే కొత్త భవనాలు అవసరం ఉండగా ఇందుకు రూ.265.10 కోట్లు, మరో 426 సంస్థలకు తక్షణ మరమ్మతుల కోసం రూ.37.40 కోట్లు అవసరమని మంత్రి వెల్లడించారు. ఈ అన్ని అవసరాలను దృష్టిలో పెట్టుకొని, 2026--27 నుంచి 2028--29 ఆర్థిక సంవత్సరాల మధ్య, RIDF--NABARD బడ్జెట్ కింద దశలవారీగా పశువైద్యశాలల భవనాల నిర్మాణం, మరమ్మతులు చేపట్టేందుకు ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలా శాఖలను నిర్వీర్యం చేయడం కాకుండా, రైతులు, పశుపాలకులకు వాస్తవంగా ఉపయోగపడే విధంగా పశు సంవర్ధక శాఖను బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

# ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగ కీర్తి కిరీటం విశాఖపట్నం

**శాసనసభ ప్రశ్నోత్తరాల్లో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**
**విశాఖ పరిసర ప్రాంత అభివృద్ధికి రూ. 8,650 కోట్ల పెట్టుబడులతో 50 ఒప్పందాలు కుదుర్చుకున్నామని స్పష్టం**
**సీ-ప్లేన్, క్రూజ్ సర్క్యూట్, హెలీ టూరిజంపై ప్రత్యేక దృష్టి సారించామని వివరణ**

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి
ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో విశాఖపట్నం ఒక కలికితురాయి అని, దానిని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అసెంబ్లీలో స్పష్టం చేశారు. విశాఖపట్నం దక్షిణ ఎమ్మెల్యే సిహెచ్. వంశీ కృష్ణ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు మంత్రి కందుల దుర్గేష్ సుదీర్ఘమైన వివరణ ఇచ్చారు. నూతన పర్యాటక పాలసీ (2024-29)తో విశాఖను యాంకర్ హబ్‌గా చేస్తూ 'హబ్ అండ్ స్పోక్' మోడల్‌లో సింహాచలం, బౌద్ధ, బీచ్, ఎకో టూరిజం థీమాటిక్ సర్క్యూట్‌లను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఇటీవల జరిగిన సీఐఐ సమ్మిట్ ద్వారా రూ. 8,650 కోట్ల విలువైన 50 ఒప్పందాలు కుదిరాయని, తద్వారా ఒబేరాయ్, తాజ్, మేఫెర్, అట్మాస్పియర్ కోర్ వంటి ప్రముఖ హోటల్ సంస్థలు విశాఖకు వస్తున్నాయన్నారు. అదే విధంగా స్టేట్ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ బోర్డులో 16 ప్రాజెక్టులను ప్రభుత్వం ఆమోదించింద న్నారు. తద్వారా విశాఖలో 2858 రూమ్ ల ఏర్పాటుకు రూ.4098 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించిందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీమ్ కింద సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి రూ. 54.04 కోట్లు, స్వదేశీ దర్శన్ 2.0 కింద బొర్రా గుహల అభివృద్ధికి రూ. 28.87 కోట్లు కేటాయించి పనులు వేగవంతం చేశామన్నారు. రుషికొండ, తిమ్మాపురం, సాగర్ నగర్ బీచ్, భీమిలి దగ్గర గోస్తనీ బ్యాక్ వాటర్స్ తదితర ప్రాంతాల్లో స్క్యూబా డైవింగ్, పారా మోటరింగ్ వంటి 10 రకాల జలక్రీడలు ప్రారంభమయ్యాయన్నారు. 6 నెలల్లో 25 కంటే ఎక్కువ కార్యకలాపాలు ఇప్పటికే ప్రారంభించడం జరిగింద న్నారు . విశాఖ-భువనేశ్వర్- కోల్ కత్తా, విశాఖపట్నం- చెన్నై-ట్యూటికోరన్ ను సీ క్రూజ్ సర్క్యూట్ గా ఏర్పాటు చేయాలని ప్రతిపాదన చేశామన్నారు. విశాఖ-అరకు సీ ప్లేన్, హెలీ టూరిజం, విశాఖ-చెన్నై-పుదుచ్చేరి క్రూజ్ సర్వీసులను బలోపేతం చేస్తున్నామన్నారు.హైదరాబాద్ - విశాఖపట్నం మధ్యలో క్యారవాన్ బస్సులను ఏర్పాటు చేశామన్నారు. ఈ మధ్య కాలంలో క్యారవాన్ పాలసీని కూడా తెచ్చామన్నారు. తద్వారా అన్ని ప్రాంతాల్లో క్యారవాన్ పార్క్ లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నామన్నారు. అదే విధంగా ఇటీవలి కాలంలో విశాఖ నుండి భీమిలీకి మధ్య ఉన్న సందర్శక ప్రాంతాలన్నీ పర్యాటకుడు సందర్శించేలా ప్రారంభించబడిన హాప్ ఆన్ హాప్ ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సుల ద్వారా సత్ఫలితాలొస్తున్నాయన్నారు. తద్వారా విశాఖలోని బీచ్ లను అభివృద్ధి చేయాలని, విశాఖలోని ఎకనమిక్ రీజియన్ క్రింద ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని భావిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడం ఈ రంగానికి ఊతమిచ్చిన ట్లైందన్నారు. తద్వారా స్థానికులకు ఉపాధి కల్పించేలా హోమ్ స్టే పాలసీ, బ్రెడ్ అండ్ బ్రేక్ ఫాస్ట్ విధానం తీసుకొచ్చి 490 హోమ్ స్టేలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.



**సీఆర్ జెడ్ నిబంధనలపై స్పష్టత:**
బీచ్ రోడ్డులో నిర్మాణాలకు ఆటంకంగా ఉన్న సీఆర్ జెడ్ జోన్ 3 నుండి జోన్ 2కి మార్చే అంశాన్ని అనేక పర్యాయాలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు.'సీఆర్ జెడ్ 19' అమల్లోకి వస్తే పర్యాటక ప్రాజెక్టుల నిర్మాణాలకు ఉన్న అడ్డంకులు తొలగిపోతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ దిశగా తమ ప్రయత్నాలు నిరంతరం కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ లో మరిన్ని పర్యాటక కార్యక్రమాలు చేపట్టి పర్యాటకాభివృద్ధి చేస్తామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు.



## అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ బాలాజీ

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం :
జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల నుండి వస్తు సేవల పన్నులు సజావుగా వసూలు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో వాణిజ్య పన్నుల వసూలు పై సంబంధి త అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ శాఖ పరిధిలో ఆస్తులు, భూముల క్రయవిక్రయాలు జరిగినప్పుడు అందుకు సంబంధించిన వివరాలను వాణిజ్య పన్నుల శాఖ అధికారులకు అందజేయాలన్నారు. తప్పనిసరిగా వస్తు సేవల పన్నులు వసూలు అయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత వ్యక్తులకు సంబంధించి బ్యాంకు వివరాలను కూడా వాణిజ్య పన్నుల శాఖ అధికారులకు అందజేయాలన్నారు. పట్టణాలలో గాని గ్రామ పంచాయితీలలో గాని ప్రభుత్వం చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి కాంట్రాక్టర్ లు తప్పనిసరిగా వస్తు సేవల పన్ను చెల్లించాల్సి ఉంటుందని అటువంటి వివరాలను వాణిజ్య పన్నుల శాఖ అధికారులకు అందజేయాలన్నారు. అలాగే పౌర సరఫరాలు, తూనికలు కొలతలు, గనులు భూగర్భ శాఖల అధికారులు టాస్క్ ఫోర్స్ ఏర్పాటై ఉమ్మడిగా వాహనాలను తనిఖీ చేసి వస్తు సేవల పన్ను వసూలయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలల్లో కూడా వృత్తి పన్ను వసూలు చేస్తున్నారా లేదా విచారించి అందుకు సంబంధించిన వివరాలను వాణిజ్య పన్నుల శాఖ అధికారులకు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో వాణిజ్య పన్నుల శాఖ సంయుక్త కమిషనర్ జి కల్పన, అదనపు ఎస్పీ వి నాయుడు, వాణిజ్య పనుల శాఖ సహాయ కమిషనర్లు సౌమ్య, జగదీష్, రాజకుమార్, డిపిఓ డాక్టర్ జె అరుణ, డిఎస్ఓ మోహన్ బాబు జెడ్పి డిప్యూటీ సీఎం సిఈఓ ఆనంద్ కుమార్ జిల్లా ఆడిట్ అధికారి సూర్య ప్రకాష్ రావు జిల్లా రిజిస్ట్రార్ గోపాలకృష్ణ గనులు భూగర్భ శాఖ ఏజీ కొండారెడ్డి మచిలీపట్నం తాడిగడప ఉయ్యూరు మునిసిపల్ కమిషనర్లు బాపిరాజు, నజీర్, రామారావు వాణిజ్య పన్నుల శాఖ డి ఏ సి చంద్రశేఖర్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## పన్నులు సజావుగా జరగాలి -జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:
జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల నుండి వస్తు సేవల పన్నులు సజావుగా వసూలు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో వాణిజ్య పన్నుల వసూలు పై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ శాఖ పరిధిలో ఆస్తులు, భూముల క్రయవిక్రయాలు జరిగినప్పుడు అందుకు సంబంధించిన వివరాలను వాణిజ్య పన్నుల శాఖ అధికారులకు అందజేయాలన్నారు. తప్పనిసరిగా వస్తు సేవల పన్నులు వసూలు అయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత వ్యక్తులకు సంబంధించి బ్యాంకు వివరాలను కూడా వాణిజ్య పన్నుల శాఖ అధికారులకు అందజేయాలన్నారు. పట్టణాలలో గాని గ్రామ పంచాయితీలలో గాని ప్రభుత్వం చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి కాంట్రాక్టర్ లు తప్పనిసరిగా వస్తు సేవల పన్ను చెల్లించాల్సి ఉంటుందని అటువంటి వివరాలను వాణిజ్య పన్నుల శాఖ అధికారులకు అందజేయాలన్నారు.అలాగే పౌర సరఫరాలు, తూనికలు కొలతలు, గనులు భూగర్భ శాఖల అధికారులు టాస్క్ ఫోర్స్ ఏర్పాటై ఉమ్మడిగా వాహనాలను తనిఖీ చేసి వస్తు సేవల పన్ను వసూలయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలల్లో కూడా వృత్తి పన్ను వసూలు చేస్తున్నారా లేదా విచారించి అందుకు సంబంధించిన వివరాలను వాణిజ్య పన్నుల శాఖ అధికారులకు అందజేయాలన్నారు.ఈ సమావేశంలో వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ జి కల్పన, అదనపు ఎస్పీ వి నాయుడు, వాణిజ్య పనుల శాఖ సహాయ కమిషనర్లు సౌమ్య జగదీష్ రాజకుమార్, డిపిఓ డాక్టర్ జె అరుణ డిఎస్ఓ మోహన్ బాబు జెడ్పి డిప్యూటీ సీఎం సిఈఓ ఆనంద్ కుమార్ జిల్లా ఆడిట్ అధికారి సూర్య ప్రకాష్ రావు జిల్లా రిజిస్టర్ రిజిస్టర్ గోపాలకృష్ణ గనులు భూగర్భ శాఖ ఏజీ కొండారెడ్డి మచిలీపట్నం తాడిగడప ఉయ్యూరు మునిసిపల్ కమిషనర్లు భారతీరాజు బాపిరాజు నజీర్ రామారావు వాణిజ్య పన్నుల శాఖ డి ఏ సి చంద్రశేఖర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## వినూత్నమైన ఆలోచనలతో ముందుకు వెళ్లాలి

**- కెయూ ఉపకులపతి ఆచార్య కె. రాంజీ**
**- లీడర్షిప్ ఎక్స్లెన్స్ అచీవ్మెంట్ ప్రోగ్రామ్**

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:
విద్యార్థులు, యువత వినూత్నమైన ఆలోచనలతో ముందుకు వెళ్లాలని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. రాంజీ పిలుపునిచ్చారు. మంగళవారం సత్యసాయి సేవా సమితి సౌజన్యంతో ఏర్పాటుచేసిన లీడర్షిప్ ఎక్స్లెన్స్ అచీవ్మెంట్ ప్రోగ్రామ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 789 ఫార్ములాను పాటించాలని, ఏడు గంటల నిద్ర, ఎనిమిది గంటల చదువు, తొమ్మిది గంటల ఇతర వ్యాపకాలు కోసం కేటాయించాలని సూచించారు.రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు మాట్లా డుతూ భారతదేశ గొప్పదనాన్ని విదేశాల్లో చాటిన వివేకానందుని స్ఫూర్తి తో ముందుకు సాగాలన్నారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్ర మంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. ఉష ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయకుమారి, మచిలీపట్నం సత్యసాయి సేవా సమితి కన్వీనర్ ఆంజనేయ కుమార్, సౌభాగ్యలక్ష్మి, సాయికృష్ణ చైతన్య తదితరులు ప్రసంగించారు. అనంతరం లీడర్షిప్ ఎక్స్లెన్స్ అచీవ్మెంట్ ప్రోగ్రామ్ పై జిల్లా సత్యసాయి సేవా సంస్థ ల అధ్యక్షులు కొమరగిరి చంద్రశేఖర్ తనదైన శైలిలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. విద్యార్థిని విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు.



## ఎన్టీఆర్‌కు 'భారతరత్న' కోరుతూ పాదయాత్ర చేస్తున్న బి.ఎల్. నరసింహులుకు అవనిగడ్డలో ఘన సత్కారం

అవనిగడ్డ ప్రజా భూమి ప్రతినిధి:
తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావుకు కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న' ప్రకటించాలని డిమాండ్ చేస్తూ శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన బి.ఎల్. నరసింహులు చేపట్టిన పాదయాత్ర సోమవారం అవనిగడ్డకు చేరుకుంది.నిమ్మకూరు నుంచి అకుంఠిత దీక్షతో శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన పట్టుచీరల పాలిష్ కార్మికుడు (చేనేత) బి.ఎల్. నరసింహులు ఎన్టీఆర్ పై తనకున్న అపారమైన అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఎన్టీఆర్ జన్మస్థలమైన నిమ్మకూరులో ఎన్టీఆర్ దంపతుల విగ్రహం వద్ద 41 రోజుల మండల దీక్ష స్వీకరించి, కృష్ణా జిల్లా వ్యాప్తంగా ఈ పాదయాత్రను ప్రారంభించారు. తన ఆరాధ్య నాయకుడికి తగిన గౌరవం దక్కాలన్న ఏకైక లక్ష్యంతో ఆయన ఈ కఠినమైన యాత్రను కొనసాగిస్తున్నారు.పాదయాత్రలో భాగంగా అవనిగడ్డకు చేరుకున్న నరసింహులును తెలుగుదేశం పార్టీ నేతలు మరియు కార్యకర్తలు ఘనంగా ఆహ్వానించి సత్కరించారు. ఒక సామాన్య కార్మికుడు ఎన్టీఆర్ పై భక్తితో ఇంతటి సాహసోపేతమైన నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించి, ఆయన ఆశయం నెరవేరాలని ఆకాంక్షించారు.ఈ పాదయాత్ర కృష్ణా జిల్లాలోని పలు నియోజకవర్గాల గుండా సాగుతూ, తిరిగి నిమ్మకూరులోనే ముగియనుంది. ఎన్టీఆర్ కు భారతరత్న రావాలన్నది కోట్లాదిమంది తెలుగు ప్రజల ఆకాంక్ష అని, ఆ ఆకాంక్షను చాటి చెప్పేందుకే తాను ఈ యాత్ర చేస్తున్నానని నరసింహులు ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు,పార్టీ నాయకులు మండలి రామమోహనరావు, ఘంటసాల రాజమోహనరావు,దాసినేని శ్రీనివాసరావు,మదివాడ రత్నారావు,మెరుగు సోమిరెడ్డి,చెన్ను బాబూరావు, కంచర్ల ఆనంద్,మేడికొండ విజయ్,నాగిడి రాంబాబు,ముళ్ళపూడి శ్రీనివాసరావు,షేక్ బాబావలి,గుంటూరు వినయ్ బాబు,కూరాకుల ప్రసాద్,గాలం శ్రీను,కొల్లూరి వాసు తదితరులు పాల్గొన్నారు.



## శిష్టకరణాల సామాజిక వర్గాన్ని ఆదుకోవాలి

**సామాజిక భవనాలకు నిధులు మంజూరు చేయాలి**
**కార్పొరేషన్ చైర్మన్ లను డైరెక్టర్లను నియమించడంలో సిఫారసు చేయాలి**




ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం :
ఉద్యోగ, ఉపాధి ఆర్థిక రంగాల్లో వెనుకబడిన శిష్టకరణాలను ఆదుకోవాలని టిడిపి శిష్టకరణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, ఏపీ శిష్టకరణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అక్కుమహంతి రాజా కేంద్ర విమానాయనశాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కు విజ్ఞప్తి చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల రెండు రోజుల పర్యటనకు ఆదివారం విచ్చేసిన ఆయన కిడ్నీ తదితర సమస్యలల్లో ఉన్న కొన్ని శిష్టకరణ కుటుంబాలను పలకరించారు. అనంతరం శ్రీకాకుళం లో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ను కలిసి శిష్టకరణాల దయనీయ స్థితిగతులను వివరిం చారు. ముఖ్యం గా కేంద్ర బీసీ జాబితాలో శిష్ట కరణ సామాజిక వర్గాన్ని చేర్పించడం లో ప్రయ త్నాన్ని ముమ్మ రం చెయ్యాలని, సామాజిక భవన నిర్మాణాలకు, స్థలాలు- నిధులు కేటాయించడంలో, ఆర్థిక చేయుత నిమిత్తం సంక్షేమ పథకాలు సంపూర్ణంగా చేరడం కోసం శిష్టకరణ కార్పొరేషన్ కు చైర్మన్, డైరెక్టర్ లను నియమించడం లో కృషి చెయ్యాలని కోరారు. సోమవారం దివంగత ప్రజా నేత కింజరాపు ఎర్రన్నాయుడు జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన అరసవల్లి లో గల మాజీ టీడీపీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవిఇంటికి చేరుకుని ఆమె భర్త మృతి కారణంగా ఆమెకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఇదే సమయంలో అక్కడకు చేరుకున్న మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ తో కూడా ముచ్చటిస్తూ టిడిపి ప్రభుత్వ ప్రగతిని, ఒకనాటి నాయకుల కృషిని గుర్తుచేసుకున్నారు. శిష్టకరణ సాధికార సమితి రాష్ట్ర నాయకులు మానా పురం గౌరీశ్వర రావు సదాశివుని వెంకటేశ్వర రావు, మునగవలస రవీంద్రబాబు, కుప్పిలి వెంక ట రమణమూర్తి, కరకవలస ప్రహ్లాదరావు, ఎస్విడి మురళి, ఆర్వీన్ శర్మ, పెదపెంకి శ్రీరామ్ కుమార్, బలివాడ గోవిందరావు, డబ్బీరు వెంకట రావు , బెహరా నాగేశ్వర రావు తదితరులు వీరితోపాటు ఉన్నారు.




## 'వాచ్ అవుట్ ఫర్ అజ్' తో ఆశయం యొక్క కథను చెబుతున్న సోనాట

**ఈ కొత్త బ్రాండ్ ఫిల్మ్ తమ సొంత విజయ గాథలను సృష్టిస్తున్న నూతన పారిశ్రామికవేత్తల సాహసోపేతమైన కలలు, వేగం మరియు ఆత్మవిశ్వాసాన్ని ఒడిసిపడుతుంది**




తిరుపతి ప్రజాభూమి ప్రతినిధి
హీరోలను వారు ఎక్కడి నుండి వచ్చారో కాదు, వారు ఎంత దూరం వెళ్లడానికి సిద్ధంగా ఉన్నా రనే దాని ద్వారా నిర్వచిస్తారు. లక్ష్యం, వేగం మరియు ఆత్మవిశ్వాసంతో నడిచే తరాన్ని సోనాట యొక్క కొత్త బ్రాండ్ ఫిల్మ్, వాచ్ అవు ట్ ఫర్ అజ్ వేడుక జరుపుకుంటుంది. వారు పట్టుదలతో పరిస్థితులకు అనుగుణంగా మార తారు, అభివృద్ధి చెందాలనే తిరుగులేని ఆకాంక్షను కలిగి ఉంటారు. వారికి, శైలి అనేది వారు ఈ ప్రపంచంలో ఎలా జీవిస్తారనే దానికి ఒక ఉదాహ రణ. కృషి,పట్టుదలతో తమ సొంత మార్గాన్ని నిర్మించుకునే వారిని సోనాటా అభినందిస్తుంది.వాచ్ అవుట్ ఫర్ అజ్ అనేది యువ భారతదేశం యొక్క లయకు అనుగుణంగా కదిలే బ్రాండ్‌గా సోనాట యొక్క తదుపరి అధ్యా యాన్ని సూచిస్తుంది. ఈ చిత్రం ధ్రువీకరణ లేదా అనుమతి కోసం వేచి ఉండటానికి నిరాకరించే మనస్త త్వాన్ని ఒడిసిపడుతుంది. ఇది ఉద్దేశ్యం తో ముందుకు సాగే , తమ సొంత నిబంధనల ప్రకారం తమకంటూ ఒక స్థానాన్ని ఏర్పరచుకునే, మరియు ప్రశంసలతో కాకుండా వ్యక్తిగత మైలురాళ్లతో పురోగతిని కొలిచే ఒక తరాన్ని ప్రతిబింబి స్తుంది. ఆ గడియారం నిర్ణయాలు తీసుకునే మరియు మార్పు లు జరిగే క్షణాలలో తోడుగా ఉండే ఒక స్థిరమైన సహచరునిగా మారుతుంది.ఈ ప్రచారంలో అత్యంత కీల కంగా ముగ్గురు లక్ష్య సాధకుల ప్రయాణా లను అనుసరించే ఒక శక్తివంతమైన చిత్రం ఉంది, ప్రతి ఒక్కరూ తమ స్వంత కలలు, పోరా టాలు మరియు మైలురాళ్లను అన్వేషిస్తుంటారు. రాప్-శైలి కథనంతో రూపొందించబడిన ఈ చిత్రం నిజాయితీ మరియు లయను తెరపైకి తెస్తుంది, యువ భారతదేశ నాడిని ప్రతిబింబిస్తుంది. టైటాన్ కంపెనీలో అనలాగ్ వాచీల చీఫ్ మార్కె టింగ్ ఆఫీసర్ రంజని కృష్ణస్వామి మాట్లా డు తూ, " గత సంవత్సర కాలంగా, గొప్పవారిగా కీర్తించబడాలనే కోరిక, ఆత్మవిశ్వాసం, సంప్రదాయాలను సవాలు చేయడానికి వెనుకాడని కొత్త తరం వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఉండటానికి సోనాటా సంస్థ నిలకడగా అభివృద్ధి చెందుతోంది. విలువ-ఆధారిత ఫ్యాషన్ వాచ్ బ్రాండ్‌గా, మా వ్యూహం ఔచిత్యం, అవకాశాలు, ఆకాంక్షపై ఆధారపడి ఉంటుంది. అభివృద్ధి చెందుతున్న సాధకుల సాంస్కృతిక ప్రేరణలను ప్రతిబింబించడమే కాకుండా వారి ప్రయాణాలకు వీలు కల్పించే బ్రాండ్‌ను నిర్మించడం, భారతదేశపు వినియోగదారుల తదుపరి దశ వృద్ధికి సోనాటాను విశ్వసనీయమైన, సమకాలీన ఎంపికగా ఉంచడం పై మేము దృష్టి సారించాము " అని అన్నారు.




## బాలికల రక్షణ చట్టాలపై అవగాహన

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం :
మహిళలు, బాలికల రక్షణే ధ్యేయంగా రక్షణ చట్టాలు మాదక ద్రవ్యాల పై అవగాహన కల్పిస్తున్న కృష్ణాజిల్లా పోలీసులు,మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది, శక్తి టీం ఈగల్ టీం సభ్యుల ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని విజయానంద డిగ్రీ కాలేజీ నందు విద్యార్థినీ విద్యార్థులకు మాదక ద్రవ్యాల వ్యసనం, సైబర్ క్రైమ్, పోక్సో చట్టం, శక్తి యాప్ యొక్క ఆవశ్యకత, ట్రాఫిక్ నిబంధనలు వంటి అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాదక ద్రవ్యాల వలన శారీరక, మానసిక సామాజికంగా కలిగే తీవ్రమైన దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించారు.. అదనంగా సురక్షితమైన ఇంటర్నెట్ వినియోగం, అనుమానాస్పద లింకులు, ఫేక్ అకౌంట్లు, ఆన్‌లైన్ మోసాల నుండి జాగ్రత్తలు తీసుకోవడం వంటి విషయాలు తెలిపారు. పిల్లల రక్షణ కోసం అమలులో ఉన్న పోక్సో చట్టంలోని ముఖ్య నిబంధనలు, చట్టపరమైన రక్షణలు సహాయ మార్గాల గురించి కూడా విద్యార్థులకు తెలియజేసారు.ప్రతి ఒక్కరు శక్తి యాప్ ను కలిగి ఉండాలని దాని యొక్క వినియోగం ,ఆవశ్యకతల గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. రహదారి భద్రత నియమాలు పాటించడం వల్ల జరిగే ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమం మొత్తం సమయంలో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకోవడంతో, ఈ అవగాహన కార్యక్రమం వారి భద్రత, బాధ్యత, చట్టపరమైన అవగాహనను పెంపొందించే దిశగా ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.



# అనంత లోకాలకు అతిలోక సుందరి.. నేటికి ఎనిమిదేళ్లు

## నేడు దివంగత సినీనటి శ్రీదేవి వర్ధంతి



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా
అతిలోక సుందరి అనగానే గుర్తుకువచ్చే పేరు శ్రీదేవి. అందుకు తగ్గట్టుగానే అందం ఆమెది. తెలుగు, తమిళం, హిందీలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పర్చుకున్నారు శ్రీదేవి. బాల నటిగా సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి అలనాటి సీనియర్ హీరోల సరసన హీరోయినగా నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది శ్రీదేవి. అతిచిన్న వయసులోనే హీరోయిన్‌గా మారి తక్కువ సమయంలోనే అగ్రహీరోల సరసన ఎన్నో సినిమాల్లో నటించింది శ్రీదేవి. ఆ అతిలోక సుందరి శ్రీదేవి దివికేగి నేటికి ఎనిమిదేళ్ళవుతోంది. నేడు శ్రీదేవి 8వ వర్ధంతి. అంతటి మనోహర రూపాన్ని తలచుకుంటూ శ్రీదేవి స్పెషల్ స్టోరీ..బాలనటిగా సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకుంది శ్రీదేవి. పదహారేళ్ళు దాటకముందే అలనాటి అగ్రహీరోలకు జోడీగా హీరోయిన్‌గా మారిపోయింది. 'అనురాగాలు'లో సినిమా సెకండ్ హీరోయిన్‌గా నటించడమే కాకుండా.. 'దేవుడులాంటి మనిషి'లో రాజబాబుకు జంటగా నటించింది. ఆ సినిమాల తర్వాత కాస్త సమయం తీసుకున్న శ్రీదేవి.. దాసరి నారాయణరావు 'మా బంగారక్క' సినిమాలో హీరోయిన్‌గా అరంగేట్రం చేసింది. ఆ సినిమా తర్వాత శ్రీదేవి వెనుదిరిగి చూడాల్సిన అవసరం రాలేదు. తమిళంలో 'పదునారు వయదినిలై'లో నటించిన శ్రీదేవి మరోసారి ప్రేక్షకులను అలరించింది. ఆ సినిమాను కె.రాఘవేంద్రరావు తెలుగులో 'పదహారేళ్ళ వయసు' పేరుతో రీమేక్ చేశారు. అందులో కూడా శ్రీదేవినే హీరోయిన్‌గా హీరోయిన్ గా చేసింది. అందులో శ్రీదేవి నటన ప్రేక్షకులకు మరింత చేరువయ్యింది.

టాప్ హీరోయిన్‌గా శ్రీదేవి మారడానికి ఒకందుకు రాఘవేంద్రరావు గారు చూపించిన తీరు కూడా కావచ్చని చెప్పుకోవచ్చు. యన్టీఆర్‌తో రాఘవేంద్రరావు రూపొందించిన 'వేటగాడు' లో శ్రీదేవిని హీరోయిన్ గా తీసుకున్నారు. కాగా అంతకు ముందే 1972లో యన్టీఆర్ 'బడిపంతులు'లో ఆమె మనవరాలుగా నటించింది. మనవరాలుగా నటించి మళ్లీ అదే హీరోకు జోడిగా నటించిన హీరోయిన్ ఎవరయిన ఉన్నారంటే అది శ్రీదేవి మాత్రమే. ఎన్టీఆర్, శ్రీదేవి కాంబినేషన్లో వచ్చిన వేటగాడు సినిమా సూపర్ హిట్ సాధించింది. ఈ సినిమాతో ఎన్టీఆర్, శ్రీదేవిల జంట ప్రేక్షకులకు తెగ నచ్చేసింది. ఈ మూవీ అనంతరం ఎన్టీఆర్, శ్రీదేవి కాంబోలో వచ్చిన అన్ని చిత్రాలు బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్ సాధించాయి. దీంతో వరుసగా నాలుగు సంవత్సరాలు ఈ జంట నటించిన చిత్రాలు విజయాన్ని సొంతం చేసుకున్నాయి. రాఘవేంద్రరావు తెలుగులో తెరకెక్కించిన 'పదహారేళ్ళ వయసు'ను హిందీలో 'సోల్వా సావన్' పేరుతో రీమేక్ చేశారు. అందులో కూడా శ్రీదేవినే నాయిక. కానీ అక్కడ ఆ సినిమా అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఆ సినిమా తర్వాత బాలీవుడ్‌లో శ్రీదేవికి అంతగా అవకాశాలు రాలేదు. ఆ తర్వాత తెలుగులో విజయం సాధించిన 'ఊరికి మొనగాడు' చిత్రాన్ని హిందీలో కృష్ణ, ఆయన సోదరులు 'హిమ్మత్ వాలా' పేరుతో రాఘవేంద్రరావు దర్శకత్వంలో సినిమా నిర్మించారు. ఈ చిత్రంలో శ్రీదేవిని రాఘవేంద్రగారు చూపించిన తీరు అక్కడి ప్రేక్షకులను కట్టిపడేసింది. ఈ సినిమా తర్వాత బాలీవుడ్ ఇండస్ట్రీలో శ్రీదేవి వరుస ఆఫర్లను అందుకుంది. అప్పటివరకు హీరోయిన్ పాత్రలో మాత్రమే నటిస్తున్న శ్రీదేవిలోని సరికొత్త బయటకు తీశారు డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ. విక్టరి వెంకటేష్ ప్రధాన పాత్రలో ఆర్జీవి తెరకెక్కించిన క్షణ క్షణం సినిమాలో శ్రీదేవి విభిన్నపాత్రలో నటించారు. ఈ చిత్రం ద్వారా శ్రీదేవికి ఉత్తమనటిగా నంది అవార్డు లభించింది. హీరోయిన్‌గా ఫుల్ జోరు మీదున్న సమయంలోనే శ్రీదేవి బాలీవుడ్ హీరో బోనీ కపూర్‌ను వివాహం చేసుకున్నారు. వివాహం అయిన తరువాత కొన్నాళ్ళు కెమెరాకు దూరంగా ఉన్న శ్రీదేవి మళ్లీ 'ఇంగ్లిష్ వింగ్లిష్'తో రీఎంట్రీ ఇచ్చింది. రాజమౌళి తన 'బాహుబలి' లో తొలుత శ్రీదేవిని శివగామి పాత్రకు ఎంచుకున్నారు. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ పాత్ర శ్రీదేవి చేజారిపోయింది. తమిళంలో విజయ్ హీరోగా రూపొందిన 'పులి'లో శ్రీదేవి నటించింది. కానీ ఆ సినిమా విజయాన్ని సాధించలేకపోయింది. తరువాత 'మామ్'గా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ సినిమాతో శ్రీదేవికి జాతీయ స్థాయిలో ఉత్తమ నటిగా అవార్డు లభించింది. 2013లో శ్రీదేవికి పద్మశ్రీ అవార్డు దక్కింది. ఆ తర్వాత శ్రీదేవి 2018 ఫిబ్రవరి 24న అనుమానస్పద రీతిలో కన్నుమూసింది. నేటికి అతిలోక సుందరి అనంతలోకాలకేగి ఇప్పటికీ మూడేళ్ళు గడుస్తున్న ఆమెను గుర్తుచేసుకోనివారుండరు..

## చెస్ టోర్నమెంట్‌లో ప్రతిభ చాటిన హ్యాపీ వ్యాలీ విద్యార్థులు



ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి
ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల పరిధిలోని డాక్టర్ కేకేఆర్ హ్యాపీ వ్యాలీ స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయి చెస్ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు కీర్తి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాఠశాల ప్రిన్సిపల్ మంజునాథ్ మాట్లా డుతూ, ఈనెల 21, 22 తేదీలలో నంద్యాలలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఫైడ్ ఓపెన్ రాపిడ్ రేటింగ్ చెస్ టోర్నమెంట్ 2026 లో తమ విద్యార్థులు పాల్గొని అంతర్జాతీయ స్థాయిలో 44వ ర్యాంకు సాధించారని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 380 మంది పాల్గొన్న ఈ పోటీల్లో తమ విద్యార్థి మెరుగైన స్థానం సాధించడం గర్వకారణమని అన్నారు.విద్యతో పాటు విద్యార్థుల మానసిక, శారీరక దృఢత్వానికి పాఠశాలలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని ఆయన వివరించారు.పాఠశాల చైర్మన్ డాక్టర్ కేకేఆర్ మాట్లాడుతూ, తమ విద్యార్థులు ఆటల్లోనే కాకుండా చదువులో కూడా ప్రతిభ కనబరుస్తున్నారని, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పాఠశాలలో శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. క్రమశిక్షణ, నైపుణ్యం, పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా విజయాలు సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజేత విద్యార్థిని మరియు కోచ్ దాసును చైర్మన్ డాక్టర్ కేకేఆర్, ప్రిన్సిపల్ మంజునాథ్ అభినందించారు.

# సీతానాగారం గోద్రెజ్ ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యంతో వ్యక్తి మృతి

## ఫ్యాక్టరీ ముందు కుటుంబ సభ్యులు ధర్నా.



ప్రజా భూమి ప్రతినిధి-చింతలపూడి.
ఏలూరు జిల్లా చింతలపూడి మండలం సీతా నగరం గోద్రెజ్ ఫ్యాక్టరీలో లారీ డ్రైవర్ సొంగా శ్రీనివాసరావు 51 సం" మృతి చెందాడు. ఆదివారం నాడు పామ్ ఆయిల్ లారీ అన్లోడ్ చేయించడానికి వచ్చి రెండు రోజులు గా అన్లోడ్ అవ్వకపోవడంతో ఫ్యాక్టరీలోనే ఉన్న లారీ డ్రైవర్.సోమవారం సాయంత్రం ఐదు గంటలకు లారీ డ్రైవర్ శ్రీనివాసరావు నాకు ఒంట్లో బాగో లేదని ఫ్యాక్టరీలో లో ఉన్న డాక్టర్ కలచి పరీక్షలు చేయించుకున్నట్లు తోటి డ్రైవర్లు చెబుతున్నారు.డాక్టర్ పరీక్షించి మందులు ఇవ్వకుండా చీటీ రాసించి బయటికి వెళ్లి మందులు తెచ్చుకొని, మరల డాక్టర్కి చూపించమన్నారని చెప్పారని శ్రీనివాసరావు తోటి డ్రైవర్లకు సదరు విషయం మృతుడు తెలిపినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు.లారీ డ్రైవర్ బయటికి వెళ్ళలేక తిరిగి లారీ దగ్గరికి వచ్చి అక్కడే పడిపోయిన ఉన్న మృతుడుని స్థానికులు ఆలస్యంగా గుర్తించారు.రాత్రి తొమ్మిది గంటల సమయంలో డ్రైవర్ చనిపోయారని గుర్తించినట్లు సహ డ్రైవర్లు సమాచారం ఫ్యాక్టరీలో ఉన్న లారీ డ్రైవర్లు అందరూ ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని నిలదీసి కనీసం అంబులెన్స్‌లో కూడా డ్రైవర్ నీ తీసుకు వెళ్లలేని పరిస్థితి డాక్టర్ మరి యాజమాన్యం నిర్లక్ష్యంతోనే డ్రైవర్ చనిపోయారని కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చనిపోయిన లారీ డ్రైవర్ని అంబులెన్స్ లో తీసుకొచ్చి గవర్నమెంట్ హాస్పిటల్ లో చేర్చిన ఫ్యాక్టరీ యాజమాన్యం తమకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారు. ఈ విషయంపై యాజమాన్యం నుంచి ఎటువంటి స్పందన లేదు.

## డ్రోన్ సాయంతో అనాథ పిల్లలు గుర్తించిన శక్తి టీం.



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా
ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ యు.రవి చంద్ర యొక్క ఆదేశాలపై శక్తి టీం డ్రోన్ నిఘాతో 4 గురు అనాథ బాలలను గుర్తించి వారిని బాలల సంరక్షణ అధికారు లకు అప్పగించారు.వైఎస్సార్ కాలనీ డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా నిర్వహించి, అక్కడ సంరక్షణ లేకుండా సంచరిస్తున్న 4 గురు అనాథ పిల్లలును గుర్తించారు. వారిని సురక్షితంగా ఏలూరు బాల సంరక్షణాలయానికి తరలించారు.ఈ సందర్భంగా ఏలూరు శక్తి టీం ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు మాట్లాడుతూ అనాథ పిల్లలు సమాజానికి భారం కాదు, వారు దేశ భవిష్యత్తు. వారికి సరైన మార్గదర్శనం, విద్య, సంరక్షణ అందించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.

# భారతదేశ జనాభా లెక్కింపు -2027
# దేశ, రాష్ట్రాలు అభివృద్ధికి ప్రామాణిక డేటా అత్యంత ముఖ్యమైన జాతీయ కార్యక్రమం.

- జనాభా లెక్కలు సేకరణలో పాల్గొనుట అదృష్టంగా భావించాలని మన సర్వీసుకు తీపిగుర్తులు అని, మనస్సుపెట్టి పనిచేసి లక్ష్యాలను అధిగమించాలి.
- మూడు రోజులు శిక్షణ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకుని, భారతదేశ జనాభా లెక్కింపు మొదటి దశకు సంసిద్ధులు కావాలి.
- జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి




ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా
జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో మంగళవారం భారత జనాభా లెక్కింపు-2027 మొదటి దశలో గృహ నిర్మాణ, గృహ గణన జిల్లా మరియు చార్జ్ స్థాయి అధికారులకు 24-02-2026 నుండి 26-02-2026 వరకు మూడు రోజులు శిక్షణ తరగతులు సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన తొలిరోజు శిక్షణ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. జిల్లా కలెక్టరుతో పాటు, ఏపీ జనాభా లెక్కలు జాయింటు డైరెక్టరు, నేషనల్ ట్రైనరు జి.వి.చంద్రకళ, జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జనాభా లెక్కింపు-2027 దేశ, రాష్ట్రాలు అభివృద్ధికి ప్రామాణిక డేటాను అందించే అత్యంత ముఖ్యమైన జాతీయ కార్యక్రమం అని, భారతదేశ జనాభా లెక్కింపు -2027 సేకరణలో పాల్గొనుటలో ఒక గొప్ప అదృష్టంగా భవించాలని, భవిష్యత్తులో తీపిజ్ఞాపకాలుగా ఉంటాయని మనస్సుపెట్టి పనిచేసి లక్ష్యాలను సాధించాలని అన్నారు. గృహనిర్మాణ మరియు గృహ గణన దశలో సేకరించే వివరాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు రూపకల్పనకు, ప్రణాళికలు అమలుకు కీలకమని పేర్కొన్నారు. నేషనల్ ట్రైనరు అందించే శిక్షణలో మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకుని, ఖచ్చితత్వం మరియు పారదర్శకతతో గణన ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. ప్రతి గృహాన్ని సమగ్రంగా నమోదు చెయ్యడం ద్వారా సరైన మరియు విశ్వసనీయ గణాంకాలు సిద్ధం అమవుతాయని చెప్పారు. ప్రతి పౌరుడు నిర్భయంగా, స్వేచ్ఛగా తన సమాచారాన్ని నమోదు చేసుకునే అవకాశం ఉందని అన్నారు.

ఈ శిక్షణలో జనాభా లెక్కింపు విధానాలు, ఫారమ్‌లు భర్తీ విధానం, డిజిట ల్ సాధనాలు వినియోగం, ఫీల్డ్ స్థాయి సమస్యలు పరిష్కారం వంటి అంశాలపై సవివరంగా అవగాహన కల్పించబడతాయని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీవో యం. అచ్యుత అంబరీష్, జెడ్పీ సిఈవో యం. శ్రీహరి, నగర పాలక సంస్థ కమీషనరు ఏ.భా ను ప్రతాప్, సంబంధిత జిల్లా అధికారులు, జిల్లా కో-ఆర్డినేటరులు బి.భాగ్యప్ప, అశ్విన్ వాజ్ పేయి, తహాశీల్దార్లు, యంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు, డిప్యూటీ తహాశీల్దార్లు, సహాయ గణాంక అధికారులు, డిజిటల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## హోలీ ఎప్పుడు?..మార్చి 3వ తేదీనా లేక 4వ తేదీనా?



ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు
ఈ ఏడాది హోలీ పండుగ తేదీల పై నెలకొన్న గందరగోళానికి ద్రిక్ పంచాంగం తెరదించింది. హోలికా దహన్ మార్చి 3న, రంగుల పండుగ హోలీ మార్చి 4న జరుపుకోవాలని పండితులు పేర్కొన్నారు. మార్చి 2వ తేదీ సాయంత్రం 5:55 గంటలకు ప్రారంభమయ్యే పూర్ణిమ తిథి, మార్చి 3వ తేదీ సాయంత్రం 5:07 గంటలకు ముగుస్తుంది. శాస్త్రం ప్రకారం పౌర్ణమి ఉన్న రోజు సాయంత్రం హోలికా దహన్ నిర్వహించి, మరుసటి రోజు రంగులతో హోలీ జరుపుకోవడం ఆనవాయితీ.


## భద్రాచలం సీతారాముల సన్నిధిలో రెడ్డి అప్పలనాయుడు దంపతులు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా
తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మండలంలోని రెవెన్యూ గ్రామం జనగణన పట్టణం లో భక్త రామదాసు నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానాన్ని మంగళవారం ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు, సతీమణి అనురాధ దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానికి వచ్చిన వారికి ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఆలయ గర్భాలయంలో వారికి వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. అనంతరం సీతారాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సస్యశ్యామలంగా పాలించాలనే ఆశయంతో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని సంకల్పంతోనూ ఈ పూజలు నిర్వహించామన్నారు. ఆ సీతారామస్వాముల వారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలకు శాంతి సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు.

### విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థులపై దాడి చేసిన
# అతోన్మాద ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ గూండాలను తక్షణమే అరెస్టు చెయ్యాలి

## ఏఐఎస్ఎఫ్, ఏలూరు జిల్లా అధ్యక్షులు డి. శివ కుమార్ డిమాండ్



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా
విద్యా కుసుమాలను వికసింపజేసే విశ్వవిద్యాలయాల్లో విద్వేష విషాన్ని చిమ్మేందుకు పరివార్ శక్తులు యత్నించడం దారుణం. విద్యా పరమైన శాస్త్ర, సాంకేతిక అంశాలతో మేధోమథనం జరగాల్సిన చోట ఆర్ఎస్ఎస్‌కు చెందిన కొందరు మరియు ఏబీవీపీ చెందిన కొందరు కలిసి విశాఖపట్నం ఎయులో ఒక పథకం ప్రకారం మతోన్మాదాన్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తుండగా, ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, తదితర విద్యార్థి సంఘాలు ఎప్పటికప్పుడు నిరసనలు తెలుపుతున్నాయి. ఇంత జరుగుతున్నా ఎయు వైస్ ఛాన్సలర్, ఉన్నతాధికారులు మాటలకే పరిమితమయ్యారు తప్ప దాడులకు దిగిన ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ , గూండాలపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గం అని " ఏఐఎస్ఎఫ్ " ఏలూరు జిల్లా అధ్యక్షులు డి. శివకుమార్ తెలిపారు. ఎంతో చరిత్ర కలిగిన ఆంధ్ర విశ్వవిద్యాలయ క్యాంపస్‌లో ప్రశాంత వాతావరణాన్ని దెబ్బతీస్తున్న అరాచక శక్తులపై తక్షణమే చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయ యాజమాన్యం చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర ప్రభుత్వం అయినా స్పందించాలన్నారు. లేకపోతే విశ్వవిద్యాలయాల్లో మత విద్వేష వ్యాప్తికి టిడిపి, జనసేన కూడా పాల్పడుతున్నాయని రాష్ట్ర ప్రజలు భావించాల్సి వస్తుందన్నారు. దేశంలోని విశ్వవిద్యాలయాలు, ఇతర ఉన్నత విద్యాలయాల్లో భావ ప్రకటనా స్వేచ్ఛకు సంకెళ్లు పడుతున్నాయని, విద్యార్థులు సమస్యలు పరిష్కారం పై గొంతుకలు వినిపించే వారిపై నిర్బంధం కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అసమ్మతి, విమర్శతో సహా అర్థవంతమైన చర్చలకు కేంద్రాలుగా భాసిల్లవలసిన ఉన్నత విద్యా కేంద్రాలు నేడు మతతత్వ కార్యక్రమాలకు కేరాఫ్‌గా అడ్రస్ మారుతుండడం విచారకరం ఉంది అన్నారు.పాలక పక్షాల సిద్ధాంతాలు, భావజాలాలే దేశభక్తిపూరితమైనవిగా ప్రచారంలోకి తేవాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. భిన్నత్వంలో ఏకత్వం, పరమత సహనం వంటి ఈ దేశ లక్షణాలను దెబ్బతీసేందుకు పరివార్ శక్తులు సాగిస్తున్న ప్రయత్నాలను ప్రజలంతా ఐక్యమై తిప్పిగొట్టాలని పిలుపునిచ్చారు.

## రూ.1.40 కోట్లతో రహదారి పనులు వేగవంతం



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి
ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల పరిధిలోని ఈదర గ్రామంలోని ప్రధాన రహదారి సంవత్సరాలుగా బీటలవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి నూతన సిమెంట్ రహదారి నిర్మాణానికి రూ.1 కోటి 40 లక్షల నిధులు మంజూరు చేయించారు. వెంటనే పనులు ప్రారంభమై ప్రస్తుతం వేగంగా సాగుతూ తుదిదశకు చేరుకున్నాయి. రహదారి పూర్తయ్యాక గ్రామ ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రాకపోకలు అందుబాటులోకి రానున్నాయి.గ్రామాభివృద్ధికి సహకరించిన మంత్రికి ఈదర గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

# డ్రోన్ సేవలు, పంట నమోదుపై రైతులకు సూచనలు




కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి
ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలంలోని అడవి నెక్కలం, కనసానపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. మండల వ్యవసాయాధికారిణి జె. భవాని మాట్లాడుతూ, డ్రోన్ సేవల కోసం ప్రత్యేక యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రైతులు యాప్ ద్వారా పురుగుమందులు, ఎరువులు చల్లించుకోవచ్చని, దీని వల్ల సమయం, ఖర్చు తగ్గుతాయని చెప్పారు. రేపటితో ఈ-పంట నమోదు గడువు ముగుస్తుందని, నమోదు చేయని వారు రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని సూచించారు. వరి రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు.ఉద్యాన శాఖాధికారి ఆర్. హేమ మాట్లాడుతూ, మామిడి తోటలకు కవర్లపై రాయితీ ఉందని, కూరగాయల శాశ్వత పందిర్లకు ఎకరాకు లక్ష రూపాయల సబ్సిడీ ఉంటుందని తెలిపారు. అనంతరం అధికారులు పంటలను పరిశీలించారు.

# ప్రజాభూమి

## కాకినాడ, తూర్పుగోదావరి 5

బుధవారం 25, ఫిబ్రవరి 2026


# అభివృద్ధికి డేటానే ప్రామాణికం

- జనాభా లెక్కలు సేకరణలో అదృష్టంగా భావించాలి
- మన సర్వీసుకు తీపిగుర్తులని మనస్సుపెట్టి పని చేయాలి
- లెక్కింపు మొదటి దశకు సంసిద్ధులు కావాలిలి.
- జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో మంగళవారం భారత జనాభా లెక్కింపు-2027 మొదటి దశలో గృహ నిర్మాణ, గృహ గణన జిల్లా మరియు చార్జ్ స్థాయి అధికారులకు 24-02- 2026 నుండి 26-02-2026 వరకు మూడు రోజులు శిక్షణ తరగతులు సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన తొలిరోజు శిక్షణ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. జిల్లా కలెక్టరుతో పాటు, ఏపీ జనాభా లెక్కలు జాయింటు డైరెక్టరు, నేషనల్ ట్రైనరు జి.వి.చంద్రకళ, జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జనాభా లెక్కింపు-2027 దేశ, రాష్ట్రాలు అభివృద్ధికి ప్రామాణిక డేటాను అందించే అత్యంత ముఖ్యమైన జాతీయ కార్యక్రమమీ అని, భారతదేశ జనాభా లెక్కింపు -2027 సేకరణలో పాల్గొనుటలో ఒక గొప్ప అదృష్టంగా భవించాలని, భవిషత్తులో తీపిజ్ఞాపకాలుగా ఉంటాయని మనస్సుపెట్టి పనిచేసి లక్ష్యాలను సాధించాలని అన్నారు. గృహనిర్మాణ మరియు గృహ గణన దశలో సేకరించే వివరాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు రూపకల్పనకు, ప్రణాళికలు అమలుకు కీలకమని పేర్కొన్నారు. నేషనల్ ట్రైనరు అందించే శిక్షణలో మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకుని, ఖచ్చితత్వం మరియు పారదర్శకతతో గణన ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. ప్రతి గృహాన్ని సమగ్రంగా నమోదు చెయ్యడం ద్వారా సరైన మరియు విశ్వసనీయ గణాంకాలు సిద్ధం అమవుతాయని చెప్పారు. ప్రతి పౌరుడు నిర్భయంగా, స్వేచ్ఛగా తన సమాచారాన్ని నమోదు చేసుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ శిక్షణలో జనాభా లెక్కింపు విధానాలు, ఫారమ్ లు భర్తీ విధానం, డిజిటల్ సాధనాలు వినియోగం, ఫీల్డ్ స్థాయి సమస్యలు పరిష్కారం వంటి అంశాలపై సవివరంగా అవగాహన కల్పించబడతాయని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీవో యం. అచ్యుత అంబరీష్, జెడ్పీ సిఈవో యం.శ్రీహరి, నగర పాలక సంస్థ కమీషనరు ఏ.భాను ప్రతాప్, సంబంధిత జిల్లా అధికారులు, జిల్లా కో-ఆర్డినేటరులు బి.భాగ్యప్ప, అశ్విన్ వాజ్ పేయి, తహాశీల్దార్లు, యంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు, డిప్యూటీ తహాశీల్దార్లు, సహాయ గణాంక అధికారులు, డిజిటల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.




## లయన్స్ ఫెమినా క్లబ్ సేవలు అభినందనీయం

-మున్సిపల్ కమీషనర్ విజయసారధి




ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు లయన్స్ ఫెమినా క్లబ్ సేవలు అభినందనీయం మున్సిపల్ కమీషనర్ బి విజయసారధి అన్నారు.పశ్చిమ గోదావరి జిల్లా పాలకొలు లయన్స్ ఫెమినా క్లబ్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు చీరలు, గాజు వాటర్ బాటిల్స్ మరియు పురుష సిబ్బందికి వాటర్ బాటిల్స్‌ను మున్సిపల్ కమీషనర్ విజయ సారధి ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అధ్యక్షురాలు రేపాక మీనా మాట్లాడుతూ ప్రతిరోజూ మన పరిసరాలను శుభ్రంగా ఉంచే వారికి సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి డా. మౌని కావలి, డా. జయ దుర్గాదేవి, సృజన పాల్గొన్నారు.

## మంచి నీటి సమస్యను తీర్చండి



ప్రజా భూమి ప్రతినిధి-ఏటపాక

మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ బూరుగువాయి తండా మరియు లక్ష్మీపురం గ్రామం కన్నయ్య చర్చి గుంపు ప్రజలకు నీటి కష్టాలు చాలా కాలం నుంచి ఉన్నాయని సరైన నీటి సౌకర్యం లేకుండా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి సమస్యను తీర్చాలని ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్ మరియు పంచాయతీ సెక్రెటరీ వివరించి గ్రామాలలో పర్యటించాలని కనితి మధు విన్నవించారు. సర్పంచ్ మరియు సెక్రటరీ గ్రామాలలో పర్యటించి ప్రజలు పడుతున్న నీటి సమస్యను చూసి,బూరుగువాయ తండా డ్రైనేజీ వ్యవస్థ చాలా అస్తవ్యస్తంగా ఉందని వారు గమనించి సమస్యను పరిష్కరిస్తామని గ్రామస్తులకు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు గుగులోత్ శ్రీను, మురళి , రాము ,బిక్షం ,బోడ లింగయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వాతావరణంలో జరుగుతున్న మార్పులను గూర్చి సర్వేపై అవగాహన

ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ఏలేశ్వరం ప్రభుత్వ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల లో జరిగిన వాతావరణం లో వచ్చే మార్పుపై లయ సంస్థ, డిగ్రీ కళాశాల విద్యార్థులచే సంయుక్తం గా నిర్వహించే కార్యక్రమంకి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. సునీత అధ్యక్షతన మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితి లో వాతావరణం లో వచ్చే పెను మార్పు లను ముందుగానే ఉహించి ఏలేశ్వరం పట్టణం విద్యార్థుల చే సర్వే నిర్వహించడం వల్ల భవిష్యత్ లో వచ్చే పరిణామం ల గూర్చి ముందుగానే గ్రహించవచ్చు అన్నారు .ఈ కార్యక్రమం లో పాల్గొన్న లయ ప్రతినిధి.పి శ్రీనివాస్ మాట్లాడుతూ ఏలేశ్వరం పట్టణం లో 20 వార్డ్ లాల్లో నివసిస్తున్న ప్రజల జీవన పరిస్థితి, వారి అవసరాలు, భవిష్యత్ లో ప్రజల కు ఏ ఏ అవసరాలు, వారికీ కావాలి. ఎంత మందికి స్వంత ఇండ్లు ఉన్నాయి. ఇంకా ఎంత మందికి ఇండ్లు లేవు. దరిద్రరేఖ దిగువలో ఉన్నారు. వారి ఆదాయం వివరాలు తదితర అంశాలు విద్యార్థులకు వివరించారు. ఈ అవగాహన సదర్స్ ద్వారా భవిష్యత్ లో సోలార్ ద్వారా విద్యుత్ వినియోగం, మంచినీటి వనరుల అభివృద్ధి ఏవిధంగా చేయొచ్చు అనే అంశాలు సేకరణకు విద్యార్థుల నేర్చుకోవాలని భోటని లెక్చలర్, ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ ప్రయాగ మూర్తి మూర్తి పగడాలతో ఆదివాసీ అభ్యుదయ సొసైటీ సంస్థ కార్యదర్శి పట్నాయక్ డిగ్రీ కళాశాల విద్యాధిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం




ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మంగళవారం నాడు జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి అధికారులతో మాసిక క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని ఎస్.డి.పి.ఓలు, సి.ఐలు మరియు ఎస్.ఐలతో కలిసి నేరాల అదుపు, పెండింగ్ కేసులు మరియు సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ యొక్క సమీక్షలో సి.సి.టి.ఎన్.ఎస్. క్రైమ్ మరియు క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ మరియు సిస్టమ్స్ డేటా ఆధారంగా జిల్లాలో నమోదైన కేసుల ప్రస్తుత స్థితిగతులను ఎస్పీ సమీక్షించారు. ముఖ్యంగా మూడేళ్లకు పైబడి పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. డ్రోన్ వినియోగం, 112 అత్యవసర సేవలు, ఇ-చలానా వసూళ్లు మరియు 'వాట్సాప్ గవర్నెన్స్' ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించాలని సూచించారు. ఇ-సాక్ష్య, సి ఈ ఐ ఆర్ రిపోర్ట్ మరియు మెడ్లీపర్ అప్లికేషన్ల పనితీరుపై దిశానిర్దేశం చేశారు. రాబోయే వారం రోజుల్లో జరగబోయే జాతరలు, పండుగల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాపై నిరంతరం నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కులపరమైన సమస్యలు తలెత్తకుండా సామరస్య కమిటీల ద్వారా శాంతిని నెలకొల్పాలని సూచించారు.రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచాలని, పెండింగ్‌లో ఉన్న వారెంట్లు మరియు అరెస్టులను వెంటనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు.మార్చి 14న జరగనున్న లోక్ అదాలత్ కోసం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని, ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా చూడాలని కోరారు.జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు పోలీసు యంత్రాంగానికి సహకరించాలని ఎస్పీ కోరారు. రాత్రి సమయాల్లో గస్తీ పెంచాలని మరియు కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు చేరువ కావాలని అధికారులకు సూచించారు.

## రాజోలు డీసీసీబీ బ్రాంచ్ వద్ద సహకార సంఘ ఉద్యోగుల ఆందోళన



ప్రజాభూమి ప్రతినిధి-రాజోలు

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల 9వ రోజు ఆందోళన కార్యక్రమంలో భాగంగా రాజోలు సబ్ డివిజన్ పరిధిలో మామిడి కుదురు, రాజోలు, సఖినేటిపల్లి, మలికిపురం బ్రాంచీల పరిధిలో గల సొసైటీ సీఈఓ లు మరియు సిబ్బంది రాజోలు బ్రాంచ్ వద్ద సమ్మెలో పాల్గొన్నారు. వారికి పలు సంఘాల చైర్మన్లు, డైరెక్టర్స్ సమ్మెకు సంఘీభావం తెలియపరచియున్నారు.కసుకుర్తి త్రినాధ స్వామి, పిప్పళ్ళ రాము (రాంబాబు),ఆకుల సత్యనారాయణ సంఘ నాయకులు లీలా కృష్ణ, భాస్కర రావు, రాఘవేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పన్నులు వసూళ్లుపై కార్యదర్శులకు శిక్షణ తరగతులు



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

తాళ్లపూడి మండలం లోని పంచాయతీ కార్యదర్శులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని తాళ్లపూడి మండల పరిషత్ కార్యలయం లో చేపట్టారు. అన్ని గ్రామ పంచాయతీ ల యందు ఆర్థిక నిర్వహణ, డిజిటల్ చెల్లింపులు మరియు సేవ డెలివరీల పై గ్రేడ్ -1 నుండి గ్రేడ్- 5 పంచాయితీ కార్యదర్శులు మరియు గ్రేడ్ -6 డిజిటల్ అసిస్టెంట్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో కార్యాలయ సూపరెండేంట్ నిర్మల, ఎన్.ఆర్.జి.ఎస్ ఎపిఓ రమాదేవి, పలు పంచాయతీల కార్యదర్శులు పాల్గోన్నారు.

# సమ్మె కాలంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



ప్రజా భూమి ప్రతినిధి-చింతూరు

ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చింతూరు ఐసిడిఎస్ కార్యాలయం ముందు అంగన్వాడి రిలే నిరాహార దీక్ష శిబిరానికి ముఖ్య అతిథులుగా పోలవరం జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజేశ్వరి. తుమ్మల ఎంపిటిసి వేక రాజ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల వేతనాలు పెంచాలి. ఏదైతే సమ్మె కాలంలో అంగన్వాడీలు చేస్తున్నటువంటి సమ్మె టెంట్లు దగ్గరికి ఈ కూటమి నాయకులు వెళ్లి మేము అధికారంలోకి వస్తే ఖచ్చితంగా సమ్మె కాలంలు ఇచ్చిన హామీలు అన్ని కూడా నెరవేర్చమని ఆరోజు అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అసలు అంగన్వాడి సమస్యలు మీద ఏ ఒక్క రోజు కూడా మాట్లాడిన దాకా లేవని అన్నారు. అంగన్వాడి కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి. పెండింగ్ లో ఉన్న 1810 మినీ వర్కర్లకు క్వాలిఫికేషన్ ఉన్న వర్కర్ల అందరిని కూడా మెయిన్ సెంటర్ గా మార్చాలి. గాడ్యూటీ అమలుకు గైడెన్స్ రూపొందించాలి వేతనాలతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలి. అంగన్వాడీ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి. హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడెన్స్ రూపొందించి అమలు చేయాలి. పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి. మే నెల అంతా వేసవి సెలవులు జీవో వెంటనే ఇవ్వాలి. లబ్ధిదారులకు బియ్యం పప్పు ఆయిల్ కందిపప్పు పాలిటీలు పెంచాలి మెనూ చార్జీలు పెంచాలి. ప్రభుత్వమే గ్యాస్ సరిపడా చేయాలి. అని అన్నారు. అనంతరం గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ మాట్లాడుతూ అంగన్వాడీ కార్మికులు చేస్తున్నటువంటి నిరాహార దీక్షలకి గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పొడియం లక్ష్మణ్ అంగన్వాడీ కార్మికులు నూకరత్నం. చిట్టమ్మ. చుక్కమ్మ. దుర్గ. విజయ. వసంత.. తదితరులు కార్మికులు పాల్గొన్నారు

## గ్రామ స్థాయి కమిటీలలో దివ్యాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలి

-బడుగు మహిమ రావు



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

గ్రామస్థాయిలో పనిచేస్తున్న ఆరోగ్య, పరిశుభ్రత తదితర కమిటీలలో దివ్యాంగులను తప్పనిసరిగా భాగస్వామ్యం చేయాలని పారా సంస్థ సిబిఆర్ కోఆర్డినేటర్ బడుగు మహిమ రావు కోరారు. సోమవారం నిర్వహించిన ప్రజా పరిష్కార వేదికలో ఆయన జిల్లా అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీరాజ్ అధికారి శాంత లక్ష్మీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పిజిఆర్ఎస్ నోడల్ ఆఫీసర్ డా. ప్రతాప్‌లను కలిసి గ్రామస్థాయిలో దివ్యాంగుల భాగస్వామ్యం పెంచాల్సిన అవసరాన్ని వివరించారు. దివ్యాంగుల సామాజిక అభివృద్ధి, గౌరవంతో కూడిన జీవనం, ఆత్మస్థైర్యం పెంపు లక్ష్యంగా 2016 దివ్యాంగుల హక్కుల చట్టం ప్రకారం ఈ కమిటీలలో వారికి ప్రాతినిధ్యం కల్పించడం సమాజంలోని అందరి బాధ్యత అని ఆయన తెలిపారు. దివ్యాంగులను గ్రామస్థాయి నిర్ణయాలలో భాగం చేస్తే వారి సమస్యలు సమర్థవంతంగా పరిష్కారం అవుతాయని, సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. వినతి పత్రం స్వీకరించిన అధికారులు ఈ అంశంపై సానుకూలంగా స్పందిస్తూ, దానిపై ఎలా ముందుకు వెళ్లాలనే విషయంపై అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

వేగేశ్వరపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం తెలుగు/ సంస్కృతం 267 మంది విద్యార్థులులకు గాను 260 మంది పరీక్ష రాసారు. 7 గురు పరీక్షకు గౌర్హజరయ్యారు. ఈ పరీక్షా కేంద్రం వద్ద తాళ్లపూడి కరిబండి గనిరాజు సూర్య కుమారి జూనియర్ కళాశాల, తాళ్లపూడి ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు, అన్నదేవరపేట బాలికల జూనియర్‌కళాశాల విద్యార్థులు, వేగేశ్వరపురం కళాశాల విద్యార్థులతోపాటు పరీక్షలు రాశారు. చీఫ్ సూపరింటెండెంట్ సూర్యకళ, డివో సునిల్‌జయ ఉదయ్ పరీక్షలను పర్యవేక్షించారు.

## పునర్విక‌కు సాయి స్ఫూర్తి హాస్పిటల్ అధ్వర్యంలో విరాళాలు సేకరణ


ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి




సేవ్ పునర్విక అంటూ మండల కేంద్రమైన తాళ్లపూడి లో సాయి స్ఫూర్తి ఆస్పత్రి అద్వర్యం లో విరాళాలు సేకరించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఖరీదైన వైద్య ఖర్చులు నిమిత్తం సాయి స్ఫూర్తి యాజమాన్యం స్పందించి తమ వంతు ఆర్థిక సహాయం చేస్తూ తాళ్లపూడిలో ర్యాలీగా వెళ్లి విరా ళాలు సేకరించినట్లు ఆస్పత్రి సి.ఈ.ఓ గూడా విజయరాజు, మేనేజింగ్ పార్టనర్ సుధీర్ లు తెలిపారు. పంచాయతీ కార్యాలయం నుండి ప్రక్కిలంక టి జంక్షన్ వరకు ర్యాలీగా వెళ్లి సేవ్ పునర్విక అంటూ నినాదాలు చేశారు. అరుదైన వ్యాధి తో బాధ పడుతూ, కోట్లాది రూపాయల విలువైన వైద్య ఖర్చులు అవసరమైన పునర్విక కోసం ప్రతి ఒక్కరు స్పందించాల్సి ఉందన్నారు. ఈ ర్యాలీ లో ఆటో యూనియన్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఏలేశ్వరం ఆర్టీసీ డిపో కార్మికులు నిరసన.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం



విద్యుత్ బస్సులు పేరుతో ఆర్టీసీని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే చర్యలు మాను కోవాలని ఎన్ ఎమ్ యు పిలుపు మేరకు ఏలేశ్వరం డిపో ఆవరణలో కార్మికులు మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు విధులకు ఎర్ర రిబ్బన్లు ధరించి హాజరైయ్యారు. అనంతరం సిబ్బంది భోజనం విరామ సమయంలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం డిపో అధ్యక్షుడు కె.ఎస్. కె. రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ బస్సులను ప్రైవేట్ సంస్థలకు అప్పచెప్పే విధానాన్ని మానుకోవాలని, విద్యుత్ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బంది తోనే నడపాలని, ఖాళీగా ఉన్న కండక్టర్ డ్రైవర్ మెకానిక్ ఆఫీస్ సిబ్బంది ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంగం డిపో కార్యదర్శి కె. త్రిమూర్తులు, గ్యారేజీ అధ్యక్షుడు శేఖర్ బాబు, భీమన సూరిబాబు, వై అప్పారావు, కే ఎస్ నారాయణ, చింతపల్లి సతీష్, ముత్తా విష్ణు, రాజేష్, రవి ఉన్నారు.

కోనసీమ తిరుమల వాడపల్లి

# శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో వేలం పాటలు

### గణనీయంగా పెరిగిన ఆదాయం



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

ఆత్రేయపురం మండలం వాడపల్లిలోని కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం కార్యాలయంలో దేవస్థానానికి సంబంధించిన పలు హక్కుల కోసం బహిరంగ వేలం, సీల్డ్ టెండర్లు, ఈ-టెండర్లు నిర్వహించారు. ఈ కార్యక్రమం దేవస్థానం ఈవో డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో, ధర్మకర్తల మండలి చైర్మన్ సభ్యుల సమక్షంలో నిర్వహించారు. పార్కింగ్, బియ్యం, తలనీలాలు, షాపులు, పట్టు కండువాల సరఫరా వంటి అంశాలకు సంబంధించిన టెండర్లను నిర్వహించగా, గ్రూప్ టెంపుల్స్ లక్ష్మీ పోలవరం ఈవో బి. కిరణ్ తనిఖీదారుగా వ్యవహరించారు. ఈ ఏడాది నిర్వహించిన వేలం పాటల ద్వారా దేవస్థానానికి గత సంవత్సరంతో పోలిస్తే గణనీయమైన ఆదాయం పెరిగింది. శ్రీ స్వామివారికి సమర్పించిన బియ్యాన్ని ప్రోగు చేసుకుని తీసుకువెళ్లే హక్కును వాడపల్లి గ్రామానికి చెందిన సఖినాల వెంకటరావు సంవత్సర కాలానికి రూ. 81,63,309కు దక్కించుకున్నారు. గతంలో ఈ హక్కుకు రూ. 51,11,830 మాత్రమే వచ్చినప్పటికీ, ఈసారి రూ. 30,51,479 అధిక ఆదాయం నమోదైంది. అలాగే స్వామివారికి సమర్పించిన తలనీలాలను ప్రోగు చేసుకుని తీసుకువెళ్లే హక్కును ప్రకాశం జిల్లా చీమకుర్తి గ్రామానికి చెందిన యాదగిరి ఎంటర్‌ప్రైజెస్‌కు చెందిన కె. రాజు రూ. 20,07,000కు దక్కించుకున్నారు. గత సంవత్సరం రూ. 7,70,777 వచ్చిన ఈ విభాగంలో ఈసారి రూ. 12,36,223 అధిక ఆదాయం లభించింది. శ్రీ స్వామివారి సేవలు, కళ్యాణోత్సవాల్లో ఉపయోగించే పట్టు కండువాల సరఫరా హక్కును విజయనగరానికి చెందిన శ్రీ విజయకుమార్ వస్త్రాలయం వారు సంవత్సర కాలానికి ఒక్క కండువా రూ. 69 చొప్పున సరఫరా చేయడానికి లోయెస్ట్ టెండర్ దక్కించుకున్నారు. దేవస్థాన అవసరాల కోసం సెక్యూరిటీ సప్లై హక్కును రాజమండ్రికి చెందిన సారిక సెక్యూరిటీ సర్వీసెస్ సంస్థ దక్కించుకుంది. పార్కింగ్ ప్రదేశంలో ఏర్పాటు చేయనున్న 20 షాపులకు బహిరంగ వేలం నిర్వహించగా కేవలం రెండు షాపులకు మాత్రమే టెండర్లు దాఖలయ్యాయి. పార్కింగ్ టెండర్‌కు సంబంధించి బహిరంగ బాక్స్ టెండర్లలో ఎవరూ పాల్గొనకపోవడంతో ఆ వేలాన్ని వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, గ్రూప్ టెంపుల్స్ లక్ష్మీ పోలవరం ఈవో బి. కిరణ్, ధర్మకర్తల మండలి సభ్యులు మస్కపల్లి త్రిమూర్తులు, గ్రామస్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు ఏ కష్టం వచ్చినా అండగా నిలవండి

**-సింగిల్ విండో ప్రెసిడెంట్, డైరెక్టర్లకు పరిటాల శ్రీరామ్ సూచన**
**-తాడిమర్రి ప్రెసిడెంట్, బత్తలపల్లి డైరెక్టర్లు శ్రీరామ్‌తో భేటి**
**-పదవులు వచ్చేలా సహకరించిన శ్రీరామ్ కు కృతజ్ఞతలు, సన్మానం**

ప్రజాభూమి, ధర్మవరం



రైతులకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా అండగా నిలవాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రెసిడెంట్, డైరెక్టర్లకు ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సూచించారు. తాడిమర్రి పీఏసీఎస్ ప్రెసిడెంట్ గా కునుకుంట్ల గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి, బత్తలపల్లి పీఏసీఎస్ డైరెక్టర్లు బసికొండ రవీంద్ర, నాగార్జున రెడ్డిలు నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో వారు అనంతపురం క్యాంపు కార్యాలయంలో శ్రీరామ్ తో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. తమకు పదవులు వచ్చేలా సహకరించినందుకు వారు శ్రీరామ్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ తో పాటు ఇతర పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. తాడిమర్రి, బత్తలపల్లి ప్రాంతాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు చాలా కీలకంగా ఉన్నాయని శ్రీరామ్ అన్నారు. ఇక్కడ రైతాంగం ఎక్కువగా ఉం దని.. ఇలాంటి సమయంలో వారికి అవసరమైన సేవలు అందించడంలో ఎలాంటి లోపాలు ఉండకూడదన్నారు. అర్హత ఉన్న ప్రతి రైతుకు రుణాల మంజూరు, సకాలంలో ఎరువులు, విత్తనాల పంపిణీ వంటివి అందేలా చూడాలన్నారు. సొసైటీ ఆర్థిక ప్రగతికి, కార్యకలాపాలను పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఒక చిన్న తప్పిదం జరిగినా.. అది ప్రభుత్వానికి మచ్చ వస్తుందని..దీనిని మీరు బాధ్యతగా తీసుకోవాలని శ్రీరామ్ సూచించారు..

## బడ్జెట్లో రైతుల సంక్షేమానికి మొండి చేయి: సిపిఐ



ప్రజాభూమి, ఎన్ పి కుంట

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026--27 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదని సిపిఐ మండల నాయకులు, రైతు సంఘం ప్రతినిధులు విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా బడ్జెట్ రూపొందించారని వారు ఆరో పించారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ షేక్షావలికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద ప్రజలు, రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతులకు అందాల్సిన రాయితీలు నిలిపివేశారని, అన్నదాత సుఖీభవ గతేడాది బకాయిలను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయాలని, ఆర్‌బీఐ నిబంధనల మేరకు రూ.2 లక్షల వరకు పూచీకత్తులేని రుణాలు మంజూరు చేయాలని కోరారు. రుచిత పంటల భీమా పథకాన్ని పునరుద్ధరించాలని, ధరల స్థిరీకరణ నిధికి రూ.3,000 కోట్లు, ప్రకృతి విపత్తుల నిధికి రూ.4,000 కోట్లు, వడ్డీ రాయితీకి రూ.2,000 కోట్లు, మైనర్ ఇరిగేషన్‌కు రూ.5,000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల భీమా పరిహారం తక్షణమే చెల్లించాలని, కొత్త కౌలు చట్టం తీసుకురావాలని, ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని, వ్యవసాయ అనుబంధ రంగాలకు అధిక కేటాయింపులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సూర్యనారాయణ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి రాజారెడ్డి, వ్యవసాయ మండల కార్యదర్శి రమణ, మాజీ కార్యదర్శి అమీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ ...అంగన్వాడి యూనియన్ నాయకులు

ప్రజాభూమి, ధర్మవరం



అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని, కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, తల్లికి వందనం తోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు చేయాలని, డిమాండ్ చేస్తూ గత రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్త ఆందోళన లో భాగంగా రెండవ రోజు మంగళవారం ధర్మవరం,( శ్రీ సత్య సాయి జిల్లా) ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలను నిర్వహించారు. అంగనవాడి వర్కర్స్ , హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు సరస్వతి, చంద్రకళ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అయూబ్ ఖాన్, జె.వి, రమణ మాట్లాడుతూ.. గత 42 రోజులు సమ్మె సందర్భంగా ఈరోజు ప్రభుత్వంలో ఉన్నటువంటి పెద్దలు, సమ్మె శిబిరాల వద్దకు వచ్చి అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఆ హామీలను అమలు చేసేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు.రోజు రోజుకు అంగన్వాడీల పై పని భారం పెంచుతున్న ప్రభుత్వం జీతాలు పెంచేందుకు ఏమాత్రం సిద్ధపడటం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా అంగన్వాడీలకు జీతాలు పెంచాలని, అర్హత కలిగిన మెయిన్ వర్కర్స్ ను సూపర్వైజర్ గా ప్రమోట్ చేయాలని, అంగన్వాడి సెంటర్ల లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నిరాహార దీక్ష మార్చి 02 న విజయవాడలోని అలంకార్ సెంటర్లో, మహాధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు, సెక్టార్ లీడర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి కింద లక్ష్మీదేవికి చెక్కును అందజేసిన: ఎంపీ అంబిక

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురం నగరంలోని పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఎల్లనూరు మండలం, తిమ్మంపల్లి గ్రామానికి చెందిన ఎం.లక్ష్మీదేవి అనారోగ్యంతో బాధపడుతూ, వైద్యం చేయించుకుని చికిత్సకు అయినటువంటి మెడికల్ ఖర్చులకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 50,462 రూపాయలను అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ అంబిక మాట్లాడుతూ తమ దృష్టికి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఎం.లక్ష్మీదేవికి సహాయం చేయడం జరిగిందన్నారు. ఆమె త్వరగా చికిత్స చేయించుకోవాలని, ఆరోగ్యం బాగా చూసుకోవాలని తెలియజేశారు. సీఎం సహాయం కింద ఆర్థిక సహాయం చేసినందుకు ఎంపీ అంబిక లక్ష్మీనారాయణకు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి లబ్ధిదారురాలు లక్ష్మీదేవి ఎప్పటికీ రుణపడి ఉంటామని వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

- తాగునీరు, రోడ్ల నిర్మాణాల కోసం వినతి పత్రం అందజేసిన సునీత
- మంత్రులు లోకేష్, రాంప్రసాద్ రెడ్డి, జనార్దన్ రెడ్డిలతో కూడా భేటి
- నియోజకవర్గంలోని సమస్యల్ని వివరించి నిధులు ఇవ్వాలని కోరిన సునీత
- సానుకూలంగా స్పందించిన పవన్ కళ్యాణ్, ఇతర మంత్రులు



ప్రజాభూమి, ధర్మవరం

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తో ఎమ్మెల్యే పరిటాల సునీత భేటి అయ్యారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఆమె పవన్ కళ్యాణ్ ఛాంబర్ లో ప్రత్యేకంగా భేటి అయ్యారు. తమ నియోజకవర్గంలో తాగునీరు, రోడ్ల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. వేసవి కాలం మొదలైన నేపథ్యంలో నియోజకవర్గంలో తాగునీటి సమస్య తీవ్రంగా మారనుందని.. దీని వలన గ్రామస్థులు ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. కొన్ని గ్రామ పంచాయతీల్లో అత్యవసర నీటి సరఫరా పనులను అమలు చేయడం కోసం సీపీడబ్ల్యూఎస్ కు నిధులు మంజూరు చేయాలని కోరారు. అనంతపురము రూరల్ మండలములోని 27 గ్రామాలకు, మరియు ఆత్మకూరు మండలములోని 25 గ్రామాలకు ఇస్తున్న సమగ్ర సురక్షిత మంచినీటి పథకం ఇంతవరకు సత్యసాయి నీటి పథకంపై ఆధారపడి ఉందన్నారు. పథకం ఏర్పాటు చేసి 30 సంవత్సరాలైనా.. ఇప్పటికీ అంతరాయాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ 52 గ్రామాలకు గాను రూ.50కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అనంతపురము రూరల్ మండలంలోని 12గ్రామాలకు, రాప్తాడు మండలంలోని 26 గ్రామాలకు ఇంత వరకు సరైన నీటి సౌకర్యం లేక తాగునీటికి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. అనంతపురం రూరల్ ప్రాంతాల్లో సమ్మర్ స్టోరేజి ట్యాంకును, పైపు లైనుల మరమ్మత్తులు చేయడంతో పాటు 2ఎం.ఎల్.డి. స్లో సాండ్ (రా) ఫిల్టర్ల స్థానంలో 6ఎంఎల్.డి. రాపిడ్ సాండ్ ఫిల్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు రూ.55కోట్ల అవసరం ఉంటుందన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల్లో అన్ని గ్రామాలకు తాగునీటి అవసరాలకు గొల్లపల్లి రిజర్వాయర్ నుండి సీపీడబ్ల్యూఎస్ పథకం నిర్మాణానికి రూ.180 కోట్లు మంజూరు చేయాలని కోరారు. దీంతో పాటు రామగిరి, కనగానపల్లి, సీ.కే.పల్లి, రాప్తాడు, ఆత్మకూరు మండలాల్లోని కొన్ని గ్రామాల్లో రోడ్లు చాలా దయనీయ స్థితిలో ఉన్నాయన్నారు. దీని వలన చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇక్కడ రోడ్ల పునర్నిర్మాణం కోసం రూ.11.50 కోట్లు రూపాయలు అవసరం ఉన్నందున నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించారు. తాగునీటి అవసరాలు తీర్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాలలో జలజీవన్ మిషన్ క్రింద చేస్తున్న పనులకు సంబంధించిన బిల్లులతో పాటు ఈ రూ.11.50కోట్ల రోడ్డు పనులకు అనుమతులు మంజూరు చేస్తానని, గతంలో అడిగిన రోడ్డు పనులను వెంటనే ప్రారంభించవచ్చని హామీ ఇచ్చారు.

**అభివృద్ధి పనులు, సమస్యల పై మంత్రులను కలిసిన ఎమ్మెల్యే సునీత :** రాప్తాడు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు, అలాగే సమస్యలపై ఎమ్మెల్యే పరిటాల సునీత పలువురు మంత్రులను కలిసి వినతి పత్రాలు అందజేశారు. అసెంబ్లీ లాబీలోనే మంత్రి నారా లోకేష్ ని కలిసి ఆత్మకూరు మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలకు ఆడిటోరియం, కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం రూ.60లక్షల నిధులు కేటాయించాలని కోరారు. ఆత్మకూరు మండలంలో ఎస్సీ ఎస్టీ జనాభా ఎక్కువగా ఉండటం వలన ఏపీఎస్ డబ్ల్యూఆర్ స్కూల్ మంజూరు చేయాలని, ఫైనాన్స్ డిపార్ట్మెంట్లో పెండింగ్ లో ఉన్న నసనకోటలో ఎంజేపీ బాలికల గురుకుల జూనియర్ కాలేజీ ఫైల్ క్లియర్ చేయాలని కోరారు. రామగిరి మండల కేంద్రంలో జూనియర్ కళాశాల కోసం హాస్టల్ మంజూరు చేసి భవన నిర్మాణానికి రూ.2.50 కోట్ల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మరో మంత్రి మండ్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసి కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండల కేంద్రాల్లో అసంపూర్తిగా ఉన్న స్పోర్ట్స్ స్టేడియంలను పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఆత్మకూరు మండలంలో నూతన స్టేడియం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి జనార్దన్ రెడ్డిని కలిసి అనంతపురం బైపాస్ - కనగానపల్లి రోడ్డుకు రూ.30కోట్లు, కనగానపల్లి-చిగరచెట్టు రోడ్డుకు రూ.20కోట్లు, ధర్మవరం-కళ్యాణదుర్గం రోడ్డులకు రూ.22కోట్లు, అనంతపురం-చిగిచెర్ల రోడ్డుకు రూ.18కోట్లు మంజూరు చేయాలని కోరారు. దీనిపై మంత్రులు సానుకూలంగా స్పందించారు. అధికారులతో మాట్లాడి సంబంధిత పనులకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

## ప్రజా సమస్యలపై మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టి... వెంటనే చర్యలు

- పోలీసు కాలనీ ప్రజలకు ఉపశమనం... పార్కు సమస్యలపై చర్యలు
- ప్రజా ఫిర్యాదులకు తక్షణ స్పందన... పార్కు సమస్యలపై హరీష్ బాబు ప్రత్యక్ష పరిశీలన



ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని పోలీసు కాలనీలో ఉన్న శ్రీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ మునిసిపల్ పబ్లిక్ పార్క్ అభివృద్ధి, శుభ్రత మరియు ప్రాథమిక సదుపాయాల మెరుగుదలపై మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయానికి కాలనీ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై వెంటనే చర్యలు ప్రారంభమయ్యాయి. ప్రజా సమస్యలపై స్పందనలో భాగంగా, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలనే లక్ష్యంతో మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు మంగళవారం పార్కును సందర్శించి సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కులో పేరుకుపోయిన చెత్త, పాడైపోయిన విద్యుత్ దీపాలు, చిన్నారుల ఆట పరికరాల కొరత, వాకింగ్ ట్రాక్ సరిగా లేకపోవడం వంటి సమస్యలను గుర్తించారు. అలాగే పార్కులో శ్రీ శివాజీ మహారాజ్ గారి విగ్రహం ఏర్పాటు, చిన్నపిల్లల కోసం రంగులరాట్నం, ఫైబర్ ఉయ్యాలలు వంటి వినోద సదుపాయాలు ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని ప్రజలు వినిపించినట్లు తెలిపారు. పార్కు పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను తక్షణమే తొలగించేందుకు హరీష్ బాబు మున్సిపల్ కమిషనర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్‌తో మాట్లాడి వెంటనే శుభ్రత చర్యలు చేపట్టాలని సూచించారు. పార్కులో పాడైపోయిన లైట్ల స్థానంలో కొత్త లైట్లు ఏర్పాటు చేయించేందుకు విద్యుత్ శాఖ అధికారులతో కూడా చర్చించారు. అదేవిధంగా పోలీసు కాలనికి వెళ్లే ప్రధాన రహదారిలో మున్సిపాలిటీ ఇచ్చిన రెండు నీటి కనెక్షన్ల వద్ద వాటర్ చాంబర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని గుర్తించి సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. మిగిలిన అభివృద్ధి పనులు, పార్కు సదుపాయాల విస్తరణ మరియు ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుపై రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం కల్పిస్తామని హరీష్ బాబు తెలిపారు. స్థానిక ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పార్కును ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేసి అందరికీ ఉపయోగకరమైన ప్రజా విశ్రాంతి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు కొనసాగుతాయని తెలిపారు.

## పట్టణ అభివృద్ధికి అన్ని విధాలా కృషి

**-ప్రజల సహకారం ఎంతో అవసరం -వార్డుల్లో అభివృద్ధి పనులకు భూమిపూజ**



ప్రజాభూమి, హిందూపురం టౌన్



శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ నేతృత్వంలో హిందూపురం పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని మున్సిపల్ చైర్మన్ డి.ఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. రూ.92.50 కోట్ల అభివృద్ధి పనుల్లో భాగంగా మంగళవారం వివిధ వార్డుల్లో రహదారులు, కాలువలు తదితర అభివృద్ధి పనులకు చైర్మన్ తో పాటు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, బాలాజీ భూమిపూజ చేశారు. ఎస్.సి. సబ్ ప్లాన్ గ్రాంట్ కింద 8వ వార్డు శ్రీకంఠపురంలో రూ.22 లక్షలతో స్మశాన వాటిక, ప్రహరీ గోడ, గది నిర్మాణం పనులకు పూజలు నిర్వహించి ప్రారంభించారు. అలాగే 27వ అంబేద్కర్ నగర్ లో రూ.14 లక్షలతో రహదారి, కాలువలు, కల్వర్టు నిర్మాణం పనులను ప్రారంభించారు. దీనికి తోడు 4వ వార్డు త్యాగరాజ నగర్, 33వ వార్డు మేళాపురంలలో నూతనంగా రహదారి, మురికి కాలువల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హిందూపురం అభివృద్ధి కోసం ఇటీవల విడుదలైన రూ.92.50 కోట్ల నిధులతో ఎన్నో సంవత్సరాల నుండి వార్డులలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులు ఇక నుండి తొలగిపోతాయని తెలిపారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హిందూపురం రూపురేఖలు మార్చి, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తారని తెలిపారు. రాష్ట్రంలోనే హిందూపురం అభివృద్ధిలో ముందంజు ఉంటుందని, పట్టణ అభివృద్ధికి ప్రజలందరూ సహకార అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, టీడీపీ సీనియర్ నాయకులు, టీడీపీ నాయకులు, మునిసిపల్ అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ కాటకోటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు: ధర్మవరం డిఎస్పీకి ఘన సన్మానం

**శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల కృషి అభినందనీయం**

**అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు**

ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరం నియోజకవర్గ తాడిమర్రి మండలంలోని చిల్లవారిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ కాటకోటేశ్వర స్వామి దేవస్థానంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ధర్మవరం డిఎస్పీ హేమంత్ కుమార్ నేతృత్వంలో పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. వేలాదిగా తరలివచ్చే భక్తుల రద్దీని క్రమబద్ధీకరించడంలోనూ, ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడటంలోనూ పోలీసులు పోషిస్తున్న పాత్రను గ్రామస్తులు కొనియాడారు. ఈ క్రమంలో, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రత్యేక చొరవ చూపిన ధర్మవరం డిఎస్పీ హేమంత్ కుమార్ ని చిల్లవారిపల్లి గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. దుశ్శాలువాతో కప్పి, పూలమాలలు వేసి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ హేమంత్ కుమార్ మాట్లాడుతూ.. భక్తుల భద్రతే తమ ప్రథమ ప్రాధాన్యతని, ఉత్సవాలు విజయవంతం కావడానికి సహకరిస్తున్న గ్రామస్తులకు, ఆలయ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రహదారి భద్రతా నియమాలు పాటించాలి

**-విధిగా హెల్మెట్ ధరించాలి**

**-వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించిన డిఎస్పీ**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రహదారి భద్రత నియమాలు పాటించి ప్రమాద రహితంగా గమ్యస్థానాలను చేరుకోవాలని హిందూపురం డిఎస్పీ వీకే మహేష్ సూచించారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం డీఎస్పీ కె.వి. మహేష్ రూరల్ సీఐ జనార్ధన్ తో కలిసి లేపాక్షి పోలీస్ స్టేషన్ పరిధిలోని చోళముద్రం టోల్ ప్లాజా రహదారిపై ప్రత్యేక వాహన తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ కేవీ మహేష్ మాట్లాడుతూ, రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా పేర్కొన్నారు. హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వాహనదారులకు హెల్మెట్ ప్రాముఖ్యత గురించి వివరించారు. నిర్లక్ష్యంగా వాహనం నడిపితే జరిగే ప్రమాదాలపై కౌన్సెలింగ్ నిర్వహించారు. రహదారి ప్రమాదాల నివారణలో హెల్మెట్ ఎంత కీలకమైన పాత్ర పోషిస్తుందో స్పష్టంగా తెలియజేశారు. ఇందులో భాగంగా వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేసి, తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమాలు పాటిస్తామని వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రాణ రక్షణకే హెల్మెట్ ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు తిరిగి అనుకోని సంఘటనలు చోటు చేసుకుంటే కుటుంబాలు అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని తెలిపారు. అన్నింటిని దృష్టిలో ఉంచుకొని వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి ఎస్ఐ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
బుధవారం 25 ఫిబ్రవరి 2025

# రైతుల శ్రేయస్సే ధ్యేయంగా శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

## లింగాలలో శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి

ప్రజాభూమి పులివెందుల



రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా లింగాల మండలం చిన్నకు డాల గ్రామంలో ఏపీ మార్క్‌ఫెడ్, నాఫెడ్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రాన్ని కూటమి నాయకులు లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ దేవిరెడ్డి సంజీవ రెడ్డి, లింగాల మండల టీడీపీ అధ్యక్షుడువిశ్వనాథ రెడ్డి, లింగాల సింగిల్ విండో అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి,పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీ గడ్డం అమర్నాథ్ యాదవ్ లు విచ్చేసి రిబ్బన్ కట్ చేసి కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. అన్నదాతలు ఆరుగాలం శ్రమించి పండించిన ప్రతి గింజకూ ప్రభుత్వ మద్దతు ధర దక్కాలనే ఉద్దేశ్యంతోనే ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులెవరూ దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, నేరుగా ఈ కొనుగోలు కేంద్రంలోనే తమ శనగలను విక్రయించి ఆర్థికంగా ప్రయోజనం పొందాలని వారు పిలుపు నిచ్చారు. రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తుందని వారు ఈ సందర్భం గా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల సింగిల్ విండో సొసైటీ అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి, సారెడ్డి గంగాధర్ రెడ్డి,మార్క్‌ఫెడ్, నాఫెడ్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# సమతుల్య ఆహారం శరీర పెరుగుదలకు, రోగ నిరోధక శక్తికి అవసరం

### - సిహెచ్ఓ లు రాణి, దేవి

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్--2 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం సందర్భంగా "పోషక ఆహారం -- దాని అవసరం" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎస్. నాగేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైస్ ప్రిన్సిపాల్ డా. కె. సతీష్ మాట్లాడుతూ, ప్రతిరోజు తీసుకునే ఆహారంలో సమతుల్యత ఉండటం అత్యంత ముఖ్యమని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలికి తగిన మెలుకువలు పాటించాలని విద్యార్థులకు సూచించారు. ముఖ్య అతిథిగా హాజరైన సిహెచ్ఓ లు రాణి మరియు దేవి లు మాట్లాడుతూ, మనిషి శారీరక మరియు మానసిక పెరుగుదలకు విటమిన్లు, కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు వంటి పోషకాలు కీలక పాత్ర పోషిస్తాయని వివిధ ఉదాహరణలతో వివరించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చని తెలిపారు. అలాగే సమాజంలో జరుగుతున్న ఆహార కల్తీ విధానాలు, వాటి వల్ల కలిగే దుష్పరిణామాల గురించి విపులంగా వివరణ ఇచ్చారు. కల్తీ ఆహారం ఆరోగ్యానికి హానికరమని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనంతరం సమీప ప్రాంతాల్లో పోషక ఆహారం ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.ఎం. ఓబుల్ రెడ్డి, డా. సి. మల్లీశ్వరమ్మ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# మాటలు చెప్పి మూటలు కాజేసి

ప్రజా భూమి తొండూరు :



లావాదేవీల్లో ఓటీపీలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికి చెప్పొద్దు్న కాలాలకు అనుగుణంగా దుస్తులు,ఆహారంలో మార్పులు చేసుకున్నట్లే పాస్ వర్డ్ లను మార్చుకోవడం తప్పనిసర్ని డిజిటల్ మోసాలను అరికట్టే విషయంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాల్ని డిజిటల్ ప్రపంచంలో అప్రమత్తంగా లేకపోతే మోసపోక తప్పదని చెప్పడానికి పైఉదాహరణలే నిదర్శనన్న ఓటీపీలు,పాస్ వర్డ్ లు,ఆధార్ నంబర్లను గుర్తుతెలియని వ్యక్తులకు సైతం ఇస్తూ మోసపోతున్న ఘటనలు తరచూ చోటు చేసుకుంటుఉన్నాయ్ని ఇందులో విద్యావంతులే ఎక్కువగా ఉండటం గమనార్హం సైబర్ నిరగల వాళ్లకు చిక్కి నష్టపోతున్నార్ను ఎవరికీ చెప్పొద్దు్ను నంబర్లతో వచ్చే లింకులను హ్యాకర్స్ నుంచి వచ్చినవిగా గుర్తించి అప్రమత్తం కావాల్ని హెల్ప్ లైన్ పేరిట వచ్చే లింకుల్ను ఓటిపిల జోలికెళ్లవద్దు్న ఫోన్ చేసిన ఓటీపీ చెప్పమంటే అంగీకరించవద్దు్న నమ్మించే ప్రయత్నం చేస్తార్ను నమ్మకం లేని వ్యక్తుల్ను ఫోన్లకు స్పందించి ఆధార్ నంబర్,బ్యాంకు వివరాలు, పాస్ వర్డ్,ఓటిపి,సివీవీ నంబరు, కేవైసీ చేయవద్దున్న మూడు నెలలకోసారి మార్చండి ప్రభుత్వ పథకాల పొందేవార్ను పెన్షన్ తీసుకునేవారున్న నగదు లావాదేవీలు జరిపే వార్ను కేవైసీ రిజిస్ట్రేషన్,బ్యాంకుల నుంచి ప్రజల వ్యక్తిగత డేటా లీక్ అవుతూ ఉంటుంద్ని ఇదివరకే కొందరికి పాస్ వర్డ్, బ్యాంకుశ వివరాలు వెల్లడించి ఉంటార్ను దీర్ఘకాలం అదే పాస్ వర్డ్ ఉంచితే అక్రమాలు జరిగే అవకాశం ఉంటుంద్ని అందుకే ప్రతి మూడు నెలలకోసార్ను డేటా సురక్షితం కాదని తెలిపిన వెంటనే పాస్ వర్డ్ పిన్ నెంబర్లు,మార్చుకోవాల్ని

# మినుము రైతుకు కష్టకాలం

ప్రజా భూమి తొండూరు :



అన్నదాతలను వివిధ రకాల తెగుళ్లు కలవరపెడుతున్నాయ్ని మిరపను మాత్రం ఆశించే తామర పురుగు ఈ ఏడాది పత్తి,మినుము సైతం సోకింద్ని రబీలో సాగుచేసిన మినుము పంటపై తామర పురుగు ఉధృతి అధికంగా ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నార్ను దిగుబడిపై ప్రభావం మినుము ఎక్కువగా బూడిద,పండాకు తెగుళ్లు అధికంగా ఆశించేవ్ని ప్రస్తుతం తామర పురుగు ఉధృతి పెరిగింద్ని పూత దశలో ఉన్న పంటకు తామర పురుగు ఆశించడంతో పోతరాలి దిగుబడులు తగ్గే పరిస్థితి నెలకొందని రైతులు పేర్కొంటున్నార్ను దీనికి తోడు ఎండు తెగులు అధికంగా ఆశించిందని చెప్పార్ను ఫలితంగా పంట పూత,కాయ దశలో ఎండిపోతోందని చెబుతున్నార్ను

# ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం

## నిరుద్యోగ భృతి కోసం నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారు

## ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని నిరుద్యోగ భృతి కోసం నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నివాస ప్రాంగణంలో ప్రజాదర్బార్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నదాత ఆర్తనాదాలు ఎక్కువయ్యాయని, కూటమి ప్రభుత్వం రైతన్నను పట్టించుకోవడంలేదని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా ప్రభుత్వం కల్పించలేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు నత్తనడకన నడుస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి 20నెలలు అయినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫల మైందన్నారు. అంతకు ముందుగా పులివెందుల నియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదా నంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందు కు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్య లను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

# శ్రీ నందీశ్వర ఆలయ ప్రతిష్ఠా, కుంభాభిషేక మహోత్సవాలు



ప్రజాభూమి, వేంపల్లె

మండలంలోని నందిపల్లె గ్రామంలో రూ.6 కోట్లతో నూతనంగా నిర్మించిన శ్రీ నందీశ్వర ఆలయ ప్రతిష్ట, కుంభాభిషేక మహోత్సవాలు ఘనంగా కొనసాగుతునాయని ఆలయ ఛైర్మన్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా వేద పండితుల నేతృత్వంలో గణపతి పూజ, యగశాల ప్రవేశం, కలశ స్థాపన, అంకు రార్పణ, అగ్నిప్రతిష్ట, దీక్షాహోమం, వాస్తు హోమం, చండీ యాగం తదితర పూజా కార్యక్రమాలు వైదిక పండితులు నిర్వహించారన్నారు. 26వ ఉదయం 11.38నిమిషములకు కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామివారిచే ఆలయ కుంభాభిషేకం జరుగుతుందని వేద పండితులు తెలిపారు. ఆలయ ఛైర్మన్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ 5 రోజుల పాటు భక్తులకు అల్పాహారం, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని పూజా కార్యక్రమాలు వీక్షించారు. వేంపల్లె మండల ప్రజలు శ్రీ నందీశ్వరుడి ప్రతిష్ఠా కార్యక్రమాల్లో పాల్గొని కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# ఆపస్ అన్నమయ్య జిల్లా సిపిఎస్ కన్వీనర్ రమేష్

ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య



అపస్ అన్నమయ్య జిల్లా కార్యవర్గ సమావేశంలో వి. రమేష్ ను అపస్ అన్నమయ్య జిల్లా సిపిఎస్ కన్వినర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అన్నమయ్య జిల్లా ఆపస్ జిల్లా అధ్యక్షులు మంద నరసింహ తెలిపారు. ఈ సందర్భంగా వి. రమేష్ మాట్లాడుతూ, తనను సిపి స్ కన్వినర్‌గా ఎన్నుకొని విశ్వాసం ఉంచిన జిల్లా నాయకత్వానికి మరియు సమావేశానికి హాజరైన ప్రతి సభ్యునికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు నరసింహులు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పచ్చర్ల సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ రమణ రెడ్డి, తన గురువర్యులు శ్రీ పరుశురాం, నాగేశ్వర్ , నాగేంద్ర బాబు మరియు సమావేశానికి హాజరైన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ సిపిఎస్ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం మరియు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. అలాగే సంఘం బలోపేతానికి మరియు సభ్యుల ఐక్యతకు కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, సంఘ ప్రతినిధులు మరియు సిపిఎస్ సభ్యులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆంధ్ర ప్రదేశ్అంగన్‌వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ సి ఐ టి యు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు లక్కిరెడ్డిపల్లి ప్రాజెక్ట్ గాలువీడు రామాపురం లక్కిరెడ్డిపల్లి అంగన్‌వాడీ వర్కర్లు మరియు సహాయకులు నిరాహార దీక్ష రెండవ రోజు చేపట్టారు. ఈ సందర్భంగా కనీస జీతం 26,000, ఉపాధ్యాయులు మరియు సహాయకులకు పదోన్నతులు మరియు పెన్షన్ ప్రయోజనాలు అందించాలని మినీ అంగన్వాడి సెంటర్ మెయిన్ అంగన్వాడి సెంటర్లుగా అప్డేట్ చేయాలని గత ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రెండవ రోజు సమ్మె చేపట్టారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షురాలు సుకుమారి ,ప్రధాని కార్యదర్శి ఓబులమ్మ ,గౌరవ అధ్యక్షురాలు ప్రభావతి ,అంగన్వాడి వర్కర్లు సహాయక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ శివ మహాపురాణ సారాంశంపై మహా ప్రవచనం

### - ఆలయ కార్యనిర్వహణాధికారి. కడప సుభాష్



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవస్థానం అయిన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో నేడు బుధవారం ఆధ్యాత్మిక వైభవం నెలకొననుంది. నైమిశారణ్య పీఠాధిపతులు, హిందూ ధార్మిక సేవ సంస్థ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ బాలా బ్రహ్మానంద సరస్వతి స్వామివారుశ్రీ శివ మహా పురాణం సారాంశంపై విశిష్ట ప్రవచనం అందించనున్నారు. ఈ కార్యక్రమం గురించి ఆలయ కార్యనిర్వహణాధికారి కడప సుభాష్, దేవస్థాన పాలకమండలి చైర్మన్ పీవీ.రమణ లు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని,. ప్రవచన కార్యక్రమం సాయంత్రం 3 గంటలకు శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రారంభమవుతుందని తెలిపారు. భక్తులు సమయానికి విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దేవస్థాన అధికారులు విజ్ఞప్తి చేశారు.

# చీని తోటలలో అంతర పంటగా చిరుధాన్యాల పెంపకం పై శిక్షణ కార్యక్రమం

ప్రజాభూమి,పులివెందుల



పట్టణంలోని ఏపీ కార్లర్ లో తిరుపతి ప్రాంతీయ ఉద్యాన పరిశోధన స్థానంఅసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా.బి. గోవింద రాజులు ఆధ్వర్యంలో చీని తోటలలో అంతర పంటగా చిరుధాన్యాల పెంపకం పై శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసీఏఆర్- ఐఎల్ఎమ్ఆర్ హైదరాబా ద్ నిధులతో ఎస్సీ సబ్ ప్లాన్ ప్రాజెక్టులో భాగంగా లింగాల మండలంలోని బోనాల, కమసముద్రం, దొండ్లవాగు గ్రామాలకు చెందిన చీని తోటలు వున్న ఎస్సీ రైతులకు వ్యవసాయ పనిముట్లు (స్ప్రేయర్లు, వర్మికంపోస్టు, వేప పిండి, కొడవళ్లు,ఎరువులు పంపిణీ చేశారు. డా. వి.యెన్. పి. శివరామ కృష్ణ, ప్రధాన శాస్త్రవేత్త హెడ్, అరటి పరిశోధన స్థానం వారు మాట్లాడుతూ చిరుధాన్యాలను అంతరపంటగా వేసుకుంటే వచ్చే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డా. సి.ప్రత్యూష వివిధ చిరుధాన్యా లు అంతర పంటగా ఎలా వేసుకోవాలి,యాజమా న్య పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో అరటి పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డా. ఎ. రేష్మ,డా. వై. శిరీష, రీసర్చ్ అసోసియేట్ డా. మౌనిక, రెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేటలో జనసేన 'ఉద్యమి' సభ్యత్వ నమోదుపై సమీక్ష

## అతికారి క్రిష్ణ నేతృత్వంలో కీలక సమావేశం



ప్రజాభూమి, రాజంపేట: జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ ఉద్యమి సభ్యత్వ నమోదు సమన్వయకర్తగా నియమితులైన ఏపీ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాసరావు మంగళవారం రాజంపేటను సందర్శించారు. ఈ సందర్భంగా జనసేన పార్లమెంట్ సమన్వయకర్త అతికారి క్రిష్ణ ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పిఓసీ లు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. సభ్యత్వ నమోదు వేగవంతం చేయడం మరియు భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా నాయకులంతా అతికారి క్రిష్ణ నాయకత్వంపై పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తూ, ఉమ్మడి కడప జిల్లాలో ఆయన వెంటే నడుస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తామని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో నియట్లజక వర్గంలోని అన్ని మండలాల నుండి పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సహకరించిన జిల్లా స్దాయి అధికారులకు ఘన సత్కారం

ప్రజాభూమి, సిద్ధవటం:





లంకమల అభయారణ్యంలోని వంతాటిపల్లి కోనలో వెలసిన శ్రీ నిత్య పూజయ్య స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడంలో సహకరించిన ప్రముఖులను జిల్లా స్దాయి అధికారులను మంగళవారం ఆలయ పాలకమండలి ఘనంగా సత్కరించింది. ఆలయ చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజంపేట టీడీపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు, జాయింట్ కలెక్టర్ భావన, అడిషనల్ ఎస్పీ మనోజ్ హెగ్డేలకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆలయ మర్యాదలతో గౌరవించారు. గత ఏడాది కంటే ఈసారి భక్తుల రద్దీ పెరిగినప్పటికీ, ఉన్నతాధికారుల పర్యవేక్షణ మరియు జగన్మోహన్ రాజు అందించిన సహాయ సహకారాలతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశామని ఆలయ ఈవో శ్రీధర్ తెలిపారు. చైర్మన్ రాజేంద్రప్రసాద్ అనుభవం ఈ ఉత్సవాల నిర్వహణకు ఎంతగానో దోహదపడిందని సింగిల్ విండో అధ్యక్షులు దశరథ నాయుడు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.

# మాధవరం-1 పంచాయతీలో నిలిచిన పాలన బాధ్యతలు చేపట్టేందుకు కార్యదర్శుల విముఖత




ప్రజాభూమి, సిద్దవటం: మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీలో గతంలో జరిగిన పన్నుల వసూళ్ల అవకతవకలు, రికార్డుల ఫోర్జరీ వంటి అక్రమాలపై విచారణలు జరగడం, ముగ్గురు కార్యదర్శులపై కేసులు నమోదు కావడంతో కొత్తవారు రావడానికి భయపడుతున్నారు. ఉన్న కార్యదర్శి సెలవులో ఉండటంతో ఇన్‌ఛార్జ్ బాధ్యతలు తీసుకోవడానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో పారిశుద్ధ్యం, పైప్‌లైన్ లీకేజీలు, వీధి దీపాల వంటి కనీస సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. సుమారు 15 వేల జనాభా ఉన్న మేజర్ గ్రామ పంచాయతీలో బిల్లుల మంజూరు, పాలకవర్గ సమావేశాలు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. త్వరలోనే డిప్యూటేషన్‌పై మరొక కార్యదర్శిని నియమించి పాలనను పునరుద్ధరిస్తామని ఎంపీడీవో ఫణిరాజకుమారి భరోసా ఇచ్చారు.

# జాతీయ స్థాయి ఒలింపియాడ్‌లో శ్రీ నలంద విద్యార్థుల ప్రతిభ




ప్రజాభూమి, సిద్దవటం: అపెక్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మ్యాథ్స్ అండ్ సైన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐఐటీ-నీట్ ఒలింపియాడ్‌లో శ్రీ నలంద ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ, రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. రెండో తరగతి విద్యార్థి యగ్నేశ్వర్ రెడ్డి జాతీయ స్థాయిలో 3వ ర్యాంకు సాధించగా, నాలుగో తరగతికి చెందిన ఎన్.వి. కీర్తి రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకును కైవసం చేసుకున్నారు. వీరితో పాటు బి. సాన్విక శ్రీ, పి. ప్రవీణ, పి. పద్మజ జోనల్ స్థాయి ర్యాంకులు సాధించారు. హైదరాబాద్‌లోని భారతీయ విద్యాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ మోటివేషనల్ స్పీకర్లు శ్రీకృష్ణ చైతన్య రెడ్డి, కడియాల ప్రభాకర్ రావు చేతుల మీదుగా విద్యార్థులు అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల కృషిని, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల సహకారాన్ని పాఠశాల కరస్పాండెంట్ బి. వెంకటసుబ్బయ్య, ఏఓ వెంకటేష్ అభినందించారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

బుధవారం 25 ఫిబ్రవరి 2025

# పులికాట్ అంతర్రాష్ట్ర వివాదం పరిష్కారానికి ఎంపీ గురుమూర్తి కృషి

## -జిల్లా కలెక్టరును కలిసి మత్స్యకారుల సమస్యలపై ఎంపీ చర్చలు



ప్రజా భూమి ప్రతినిధి :తిరుపతి

పులికాట్ సరస్సు అంతర్రాష్ట్ర జల వివాద సమస్య పరిష్కారం కోసం సంబంధిత గ్రామాల మత్స్యకారులు, వారి నాయకులతో కలిసి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి జిల్లా కలెక్టరును కలిశారు. పన్నంగాడు ప్రాంతంలో ఉన్న పులికాట్ సరస్సు పబ్లిక్ మ్యాప్స్ ప్రకారం పూర్తిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిధిలోనే ఉండగా, ఈ ప్రాంతం అంతర్రాష్ట్ర సరిహద్దుకు సుమారు 3.34 కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ తమిళనాడు రాష్ట్రానికి చెందిన మత్స్యకారులు సరిహద్దులు మార్చి చేపల వేట కొనసాగిస్తున్నారని కలెక్టరుకి వివరించారు. ఈ సమస్యపై కూలంకుషంగా చర్చలు జరిపి, మత్స్యకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను జిల్లా కలెక్టరుకు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ సమస్య పరిష్కారం కోసం తిరువళ్ళూరు జిల్లా కలెక్టరుతో సంప్రదింపులు జరిపినట్లు తెలిపారు. ప్రస్తుతం తమిళనాడులో ఎన్నికల సన్నాహాలు కొనసాగుతున్న నేపథ్యంలో సమస్య పరిష్కారానికి కొంత సమయం పదుతుందని, ఆందోళన చెందవద్దని మత్స్యకారులకు భరోసా ఇచ్చారు. ఈ అంశంపై సోమవారం తిరువళ్లూరు జిల్లా కలెక్టరుతో జూమ్ కాల్ ద్వారా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం మాట్లాడిన ఎంపీ గురుమూర్తి ఈ అంశాన్ని ఇప్పటికే పలుమార్లు పార్లమెంటులో ప్రస్తావించిన విషయాన్ని గుర్తు చేస్తూ, రాబోయే పార్లమెంటు సమావేశాల్లో మరోసారి లేవనెత్తుతానని హామీ ఇచ్చారు. అలాగే కేంద్ర హోం మంత్రి అమిత్ షా దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. మత్స్యకారులు స్నేహభావంతో వ్యవహరించి ఎలాంటి గొడవలకు దూరంగా ఉండాలని ఎంపీ పిలుపునిచ్చారు.



# శ్రీవాణి నిధులతో శివాలయం కు 20 లక్షలు మంజూరు



ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి రూరల్

తిరుపతి జిల్లా ఇన్చార్జి వెంకట్ నారాయణ ఎజుకోట్ ఇంజనీరు వెల్లడించారు. శ్రీకాళహస్తి చుక్కల నిడిగల్లు గ్రామంలో చుక్కల నిడిగల్లు ఎస్టి కాలనీ శివాలయం కు 20 లక్షలు శ్రీవాణి ట్రస్టు నిధులతో మంజూరయ్యాయి ఈనెల 26వ తేదీన ఉదయం 8 గంటల నుంచి 9 గంటల మధ్యలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆయన అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు ఆయన సహకారంతో నిధులు మంజూరయ్యాయని కమిటీ సభ్యులు వెల్లడించారు చుక్కల నిడిగల్లు ఎస్టి కాలనీలో బోడి దేవాలయం చుక్కలు నిడిగల్లు చెరువు వద్ద వెలిసిన స్వర్ణముఖి నది విశ్వరుడు లింగం 500 సంవత్సరాల పైబడి ఉన్న ఆలయంలో ఇటీవల 30 సంవత్సరాల ముందు నిధులు కోసం ఎవరో దొంగలు స్వామివారిని పక్కకు వాల్చి బంగారు ఉంటాయని అప్పటినుంచి శివుడికి నీడ లేకపోవడం వల్ల కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే ఆయన సహాయంతో నిధులు మంజూరు చేశారు తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో కలిసి మా శివాలయం పరిస్థితి విన్నవించడం జరిగింది.దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ వారందరూ సహకారంతో ఈ ఆలయ పుణ్య నిర్మాణం ప్రారంభిస్తున్నాం తిరుపతి జిల్లా కలెక్టరేట్ ఏసి రామకృష్ణ ఏ ఈ చుక్కల నిడిగల్లు భక్తులు ప్రజలు శ్రీకాళహస్తి దేవస్థానం అయ్యవారు శివప్రసాద్ శర్మ బాలాలయం చేసి శివయ్యను ఏర్పాట్లు చేసాము అక్కడి నుంచి శివుడిని తొలగించి గుడి నిర్మాణం పూర్తయిన తర్వాత మళ్లీ శివయ్య అక్కడే ప్రతిష్టిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధికారులు తదితరులు పాల్గొన్నారు



# రెండవ రోజు కొనసాగిన అంగన్వాడీల రిలే దీక్షలు

ప్రజా భూమి ప్రతినిది: శ్రీకాళహస్తి టౌన్

అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ మూడు లక్షల 32 వేల కోట్ల లో ఒక్క రూపాయి కూడా అంగన్వాడీల వేతనాలకు ఖర్చు చేస్తున్నట్లు ప్రకటించక పోవడం ఎంతో బాధాకరమని సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 20 నెలలు కాలం గడిచినప్పటికీ అంగన్వాడి కార్యకర్తల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఎంతో దురదృష్టకరమని అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ఐ.సి.డి.ఎస్ కార్యాలయం ఎదుట మంగళవారం ప్రజా సంఘాలైన సి.ఐ.టి.యు, ఐ.ఎఫ్.టి.యు ఆధ్వర్యంలో రెండవ రోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సి.ఐ.టి.యు నాయకులు పెనగడం గురవయ్య మాట్లాడుతూ ప్రభుత్వం చెల్లిస్తున్న వేతనం వారి కుటుంబ పోషణకు ఏ మాత్రం సరిపోవడం లేదని రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలను దృష్టిలో ఉంచుకొని అంగన్వాడి కార్యకర్తల వేతనాలను పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం ఎక్కడా కూడా రక్తహీనత ఉండకూడదని, పౌష్టిక ఆహారం అంగన్వాడీ కార్యకర్తల ద్వారా ప్రతి ఒక్కరికి అందజేస్తున్నామని అంటుంటారు. కానీ పౌష్టికాహారం అందజేసే అంగన్వాడి కార్యకర్తల కుటుంబాల్లో మాత్రం చాలీచాలని జీతాలతో కుటుంబ పోషణ ఎంతో బాధాకరంగా వెల్లదీస్తున్నారని తెలిపారు. అంగన్వాడీల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేంతవరకు సిఐటియు వారికి అండగా ఉండి పోరాటాలు చేస్తూనే ఉంటుందని అన్నారు. అలాగే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం కింద ప్రతి ఒక్క అంగన్వాడీ కార్యకర్తకు 26 వేల రూపాయల జీతం ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్ గా మార్చాలని ప్రజా సంఘాల తరఫున డిమాండ్ చేశారు. అలాగే ఈనెల 25, 26, 27వ తేదీలలో జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట రిలే దీక్షలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు నాయకులు గంధం మణి, రాజా, రేవతి, పుష్ప, సక్కుబాయి, ఐ. ఎఫ్.టి.యు నాయకులు జాకీర్, కల్పన తదితరులు పాల్గొన్నారు.




# డ్రగ్స్ వద్దు - జీవితం ముద్దు -:ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి

## ఎస్. ఆర్. కండ్రిగ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి, చిత్తూరు



మత్తు పదార్థాల నివారణ మరియు ఉపయోగిస్తే కలిగే దుష్పరిణామాలపై జిల్లా ఎస్పీ తుషార్ దూడి, ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో పాలసముద్రం మండలంలోని ఎస్.ఆర్. కండ్రిగ లోని జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల నందు సుమారు 300 మంది విద్యార్థులకు పాలసముద్రం ఎస్.ఐ రాజశేఖర్ రెడ్డి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా ఎస్.ఐ. మాట్లాడుతూ... మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ప్రమాదకరమైనవి అని హెచ్చరించారు. ఒక్కసారి అలవాటైతే చదువు, ఆరోగ్యం, కుటుంబం, సమాజం అన్నీ దూరమవుతాయని తెలిపారు. డ్రగ్స్ వలన శారీరకంగా మాత్రమే కాకుండా మానసికంగా కూడా తీవ్ర నష్టం కలుగుతుందని, ఆ ప్రభావం జీవితాంతం వెంటాడుతుందని అన్నారు. విద్యార్థులు మంచి అలవాట్లు పెంచుకొని క్రీడలు, యోగా, చదువు వంటి సానుకూల కార్యకలాపాల వైపు దృష్టి పెట్టాలని సూచించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండి లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగితే మాత్రమే మంచి భవిష్యత్తు సాధ్యమని తెలిపారు. ఎవరైనా మత్తు పదార్థాల వినియోగం లేదా అక్రమ రవాణా విషయాలు తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మిస్ట్రెస్ శ్రీమతి కె.హరిత, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు :-సీఐ ఎం.మురళీకృష్ణ



ప్రజాభూమి ప్రతినిధి: సూళ్లూరుపేట

తిరుపతి జిల్లా సూళ్ళూరుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ తిరుపతిజిల్లా వ్యాప్తంగా 84పరీక్ష కేంద్రాల్లో ఇంటర్మీడియెట్ పరీక్షలు జరుగుతున్నాయి సూళ్ళూరుపేట నియోజకవర్గంలో మొత్తం7పరీక్ష కేంద్రాలు సూళ్ళూరుపేట పట్టణాల్లో 3 కేంద్రంలో ఇంటర్మీడియెట్ పరీక్షలు ప్రశాంతగా జరుగుతుంది ఉదయం 9 గంటలు దాటితే పరీక్షలకు అనుమతించరని, సరైన సమయంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్షల సమయంలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు చెప్పారు పరీక్షలపై సీసీ కెమెరాల నిఘా ఉంటుందన్నారు. ప్రత్యేక మొబైల్ పెట్రోలింగ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు పరీక్షలు జరుగుతున్న సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్లు నిరంతరం తిరుగుతుంటాయని, చిట్టీలు, పుస్తకాలు పెట్టి మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీసుకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల ఉన్న జిరాక్స్ సెంటర్లన్నిటినీ మూసివేస్తున్నట్లు చెప్పారు పరీక్ష కేంద్రాలకు స్మార్ట్ వాచీలు, మొబైల్ ఫోన్లు, ఐపాడ్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం లేదని, విద్యార్థులు వాటిని తీసుకొని రావద్దని సూచించారు. సూళ్ళూరుపేట పట్టణంలో ఎక్కడైనా పరీక్ష కేంద్రం వద్ద ఎటువంటి చిన్న ఘటన జరిగినా వెంటనే డయల్ 100, పోలీసు వాట్సప్ నెంబర్ 9440796360/ 9440796361 కు సమాచారం తెలపాలని సీఐ ఏం.మురళీకృష్ణ కోరారు.



# అంగన్వాడి హెల్పర్స్ రెండవ రోజు రిలే నిరాహార దీక్ష

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

ఐ సి డి ఎస్ పిచ్చాటూరు ప్రాజెక్టు లోని నాలుగు మండలాల్లో ఉన్న అంగన్వాడి హెల్పర్స్ రెండవ రోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొనడం జరిగింది ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజు మాట్లాడుతూ హెల్పర్స్ కి కనీస వేతనం 18000 ఇవ్వాలని రిటైర్డ్ అయిన హెల్పర్స్ కి జీవితంలో సగం జీవితం ప్రతినెల పెన్షన్ రూపంలో ఇవ్వాలని. ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న హెల్పర్స్ కి ఇంతవరకు యూనిఫామ్ ఇవ్వలేదు వెంటనే యూనుఫామ్ మంజూరు చేయాలి. అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు తమ విధులు నిర్వహించేటప్పుడు అనివార్య కారణాల వలన చనిపోతే మట్టి ఖర్చులు జీవో 15000 రూపాయలు మంజూరు చేసింది ప్రభుత్వం కానీ బడ్జెట్ ఇవ్వలేదు వెంటనే బడ్జెట్ మంజూరు చేయాలి. అంగన్వాడి కేంద్రాల్లో వర్కర్ రిటైర్డ్ అయిన తరువాత హెల్పర్స్ కి రాజకీయ జోక్యం లేకుండా వర్కర్ ప్రమోషన్ ఇవ్వాలి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి పాత చట్టాలను కొనసాగించాలి. అంగన్వాడి కేంద్రాలకు ప్రభుత్వమే గ్యాస్ సర్ఫ్రా చేయాలి ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ఎం రాజేశ్వరి కార్యదర్శి ఇంద్రాణి హెల్పర్స్ పాల్గొన్నవారు జ్యోతి స్వాతి సులోచన నందిని కవిత లతా గీత నిరంజన్ తదితరులు పాల్గొనడం జరిగింది




# సెవెన్ హిల్స్ కళాశాలలో దంత ఆరోగ్య శిబిరం విజయవంతం



ప్రజాభూమీ ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రపురంమండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో మంగళవారం నాడు హరి ప్రియ దంత వైద్యశాల సహకారంతో కళాశాల ఐ. క్యు. ఏ.సి ఆధ్వర్యంతో ఉచిత దంత ఆరోగ్య పరిశీలన శిబిరం విజయవంతంగా నిర్వహించ బడింది. ఈ వైద్య శిబిరంలో 120 మంది లబ్ధిదారులు పాల్గొని ఉచిత దంత పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా శిబిరంలో రా. పి. సుసీత పాల్గొని దంత ఆరోగ్యం పై అవగాహన కల్పించి, సరైన దంత సంరక్షణ విధానాలపై సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో కళాణశాల ఎన్. ఎస్. ఎస్ కో- ఆర్డినేటర్ శరవణ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మయ్య పాల్గొన్నారు. హరిప్రియ దంత వైద్యరాల స్పింది లబ్దిదారులకు దంత పరీక్షలను నిర్వహించారు.




# భద్రత కోసం పాత కలెక్టర్ భవనం పరిశీలిన -జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:

చిత్తూరు జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కేసుల్లో పట్టుబడిన మాదక ద్రవ్యాలను సురక్షితంగా భద్రపర్చేందుకు పాత కలెక్టర్ కార్యాలయం నందు ఉన్న భవనాన్ని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మోహన్ కుమార్ పాల్గొన్నారు. గిరింపేట లో ఉన్న పాత కలెక్టరేట్లో టౌన్ ప్లానింగ్ విభాగంలోని హాలును పరిశీలించారు. భవనంలో అవసరమైన మరమ్మత్తులు, భద్రతా ఏర్పాట్లు చేపట్టేందుకు సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. మాదక ద్రవ్యాల భద్రపరిచే ప్రక్రియలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, భవనం పూర్తి స్థాయిలో వినియోగానికి అనుకూలంగా ఉండేలా త్వరితగతిన మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ,ఆర్ అండ్ బి ఇ ఇ, శ్రీనివాసులు, అర్బన్ ఎమ్మార్వో కులశేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తిరుపతి 897వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**తిరుపతి స్థానిక హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగిన తిరుపతి పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న పొనగంటి భాస్కర్...**



ప్రజాభూమి ప్రతినిధి :తిరుపతి

తిరుపతి ఆధ్యాత్మిక రాజధాని తిరుపతి నగరం అరుదైన మైలురాయిని చేరుకుంది. ఫిబ్రవరి 24వ తేదీతో తిరుపతి పుణ్యక్షేత్రం ఏర్పడి 896 ఏళ్లు పూర్తి చేసుకుని, నేడు 897వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని తిరుపతి నగరవాసులు మరియు వివిధ సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత వైభవంగా జరిగింది. ఈరోజు ఉదయం తిరుపతి అలిపిరి వద్ద భక్తిశ్రద్ధలతో టెంకాయలు కొట్టి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు, స్థానికులకు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు టిడిపి నాయకులు బిజెపి నాయకులు తదితరులు భారీగా పాల్గొన్నారు .

# వికసిత్ భారత్ - జీ రామ్ జీ పథకం కింద ఇసుక తాగేలికి -రూ .46 లక్షలతో రోడ్డు పనులు ప్రారంభం

ప్రజా భూమీ ప్రతినిధి: ఏర్పేడు



ఇసుక తాగే :వికసిత్ భారత్ - జీ రామ్ జీ పథకం కింద సుమారు 46 లక్షల రూపాయల తో రోడ్డు నిర్మాణం కు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. మంగళవారం ఉదయం ఈ వనులను కాంట్రాక్టర్ నూతలపాటి సూర్యనారాయణ నేతృతంలో పనులను ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు పేరం ధనంజయులు నాయుడు, ఏపీ సీడ్స్ మాజీ డైరెక్టర్ కందటి శివశంకర్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై భూమి పూజ చేసి రోడ్డు పనులను ప్రారంభించారు. పూతలపట్టు - నాయుడుపేట పాత రహదారి నుంచి ఇసుక తాగేలి వరకు ఒక కిలోమీటర్ తారు రోడ్డు, 120 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణాన్ని పనులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు హంస ,ముని రామయ్యలు, సర్పంచ్ కందాటి గరవమ్మ, ప్రభాకర్ రెడ్డి, మధు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. అనేక సంవత్సరాలుగా గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేక ప్రజలు అవస్థలు పడేవారు . ప్రస్తుతం టిడిపి హయాంలో ఇసుక తాగేలికి తారు రోడ్డు సౌకర్యం ఏర్పడడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.





# శ్రీ ఉగ్ర ప్రత్యంగిరా కాళిపీఠం ఆలయంలో 17వ వార్షిక మహోత్సవాలు..!



ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:

చంద్రగిరి మండలంలోని తొండవాడ గ్రామంలో ఉన్న శ్రీ ఉగ్ర ప్రత్యంగిరా కాళిపీఠం ఆలయంలో 17వ వార్షిక మహోత్సవం సందర్భంగా లక్ష కుంకుమార్చన,సహస్ర కలశాభిషేక మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ పీఠాధిపతి సూరి స్వామి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉత్సవాలు ఫిబ్రవరి 24వ తేదీ మంగళవారం నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఇందులో భాగంగా మంగళవారంఉదయం 6 గంటల నుండి 7 గంటల మధ్యఅభిషేకం నిర్వహించారు. అనంతరం ఉదయం9గంటలకువేద పండితులుజి.సీతారామ శర్మ బృందంచే గణపతి పూజ, కొడి స్తంబ ఆవిష్కరణ, స్వస్తివాచనము,కలశ స్థాపన, ఆరాధన,అగ్నిప్రతిష్ట, గణపతి, నవగ్రహ హోమాలు,సహస్ర కలశ స్థాపననిర్వహించి, నైవేద్యం, హారతులు ఇచ్చిభక్తులకు దర్శన ఏర్పాటు చేశారు.సాయంత్రం 5 గంటలకు సహస్రనామార్చన, ప్రదోషకాల పూజ,నైవేద్యము, మంత్రపుష్పము హారతులు ఇచ్చి తీర్థ ప్రసాదము వినియోగం గావించిరి.ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగాతిరుపతికి చెందిన గాలి బాబు నాయుడు, పైడిపల్లి గ్రామానికి చెందిన తమ్మి రెడ్డి నరసింహ రెడ్డి వ్యవహరించిరి,వీరికి ఆలయ కార్యనిర్వాహకులుపూజారి శివశంకర ప్రసాద్,వడ్డీ కాసుల రామ్మూర్తి నాయుడు తీర్థప్రసాదాలు ఇచ్చి సత్కరించారు.



# జనసేన ఉద్యమ సభ్యుత్వం కార్యక్రమం

## జనసేన పార్టీ ఇంచార్జ్ ఉయ్యాలా ప్రవీణ్



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

ఫిబ్రవరి 26వ తేదీ నుండి జనసేన ఉద్యమి సభ్యత్వం కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించాలని జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనసేన శ్రేణులని ఆదేశించడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు ఉమ్మడి నెల్లూరు జిల్లాకి చెందిన తిరుపతి పార్లమెంట్ పరిదిలోని సూళ్లూరుపేట, సర్వేపల్లి, గూడూరు నియోజకవర్గాల జనసేన నాయకులు నాయుడుపేట లోని సూళ్లూరుపేట నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. తిరుపతి పార్లమెంట్ పరిదిలోని అన్ని నియోజకవర్గాలకి తిరుపతి శాసనసభ్యులు శ్రీ ఆరాణి శ్రీనివాసులు ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి పరిశీలకులుగా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నియమించడం జరిగింది, త్వరలో శ్రీ ఆరాణి శ్రీనివాసులు కూడా అన్ని నియోజకవర్గాలు పర్యాటస్తారని అయన తెలియజేసారు. 400 రూపాయలు సభ్యత్వం రుసుము కట్టి ఉద్యమి సభ్యత్వ నమోదు చేసుకున్నవారికి పార్టీ గుర్తింపుతో పాటు, రూ.500000 ప్రమాద భీమా లేదా హాస్పిటల్ ఖర్చులకి రూ. 50.000 ఇవ్వడం జరుగుతుంది. ఇది కేవలం ప్రమాదవశాత్తు సంబవించిన సంఘటనలకే వర్తిస్తుంది. భవిష్యత్తు లో జనసేన పార్టీ తరపున పోటీ చేయాలన్నా ఈ ఉద్యమి సభ్యత్వం తప్పనిసరి అన్ని అధ్యక్షులు నిర్ణయించడం జరిగింది. సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఈ కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభించి మునుపెన్నడు లేనివిధంగా మరింత ఉత్సాహంగా ఉద్యమి సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మన నియోజకవర్గ జనసేన నాయకుల్ని, వీర మహిళలని మరియు జనసైనికులని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ బొబ్బేపల్లి సురేష్ నాయుడు, గూడూరు నియోజకవర్గం నుండి ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు రాష్ట్ర లీగల్ సెల్ సెక్రెటరీ తీగల చంద్రశేఖర రావు, గూడూరు నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ మోహన్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు అట్ల కృష్ణారావు, నాయుడుపేట ఏఎంసీ డైరెక్టర్ గిండి సతీష్, నాయుడుపేట శ్రీ పోలేరమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ బాలు శెట్టి, జ్యోతిష్. మూడు నియోజకవర్గాల జనసేన నాయకులు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న ఆధారంతో అంతర్రాష్ట్ర దొంగని అరెస్ట్ చేసిన రేణిగుంట పోలీసులు



ప్రజా ప్రతినిధి రేణిగుంట




రేణిగుంట పట్టణ పరిధిలోని ఇంట్లో బంగారు వెండి ఆభరణాలు చోరీకి గురవడంతో బాధితుడు ఫిర్యాదు మేరకు, కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించిన రేణిగుంట పోలీసులు.సీసీ కెమెరాల ఆధారంగా, స్థానికుల సమాచారంతో నిందితుడిని గుర్తించారు. రేణిగుంట సీఐ జయచంద్ర ఆధ్వర్యంలో, ఎస్సై ధర్మారెడ్డి తమ సిబ్బందితో కలిసి రేణిగుంట రైల్వే స్టేషన్ సమీపంలోని, వేణుగోపాలపురం కూడలి వద్ద నిందితుడిని మంగళవారం అదుపులోకి తీసుకొని విచారించగా, అతని వద్ద 97 గ్రాముల బంగారు,110 గ్రాములు వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. సుమారు దీని విలువ రూ.14 లక్షలు ఉంటుందనిఅంచనా వేశారు. పోలీసులు తెలిపిన కథనం మేరకు, తమిళనాడు రాష్ట్రం తిరువల్లూరు జిల్లా, వంగత్తూరు గ్రామానికి చెందిన ప్రభాకర్,గా గుర్తించారు. నిందితుడిపై తమిళనాడు రాష్ట్రంలో దొంగతనాలకు, సంబంధించిన కేసులపై, మూడు పోలీస్ స్టేషన్ పరిధిలో, మూడు కేసులు నమోదు అయి ఉన్నాయని తెలిపారు. జైలు శిక్ష అనుభవించి బెయిల్ పై విడుదలైన ,అనంతరం అతని తీరు మార్చుకోకుండా యధావిధిగా ,మళ్లీ దొంగతనాలకు పాల్పడుతున్నాడని తెలిపారు. డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలు ,తమదుకాణాల వద్ద మరియు నివాస ప్రాంతాల్లో, తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. బయటకు వెళ్లేటప్పుడు (ఎల్ హెచ్, ఎం ఎస్) యాప్ సేవలను ,వినియోగించుకోవాలని సూచించారు. అంతేకాకుండా వాహనదారులు, వాహనాలను భద్రత ఉన్న ప్రదేశాల్లో మాత్రమే పార్కింగ్ చేయాలని సూచించారు. నిందితుడిని అరెస్ట్ చేసి బంగారు ఆభరణాలు మరియు వెండి ఆభరణాలు రికవరీ చేసిన పోలీసులు బృందాన్ని జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ప్రత్యేకంగా అభినందించారు.

# ఆర్థిక అభివృద్ధికి మహిళా సంఘాల సహకారం - ఏపీఎం ధనుంజయ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం



ప్రతి ఒక్క డ్వాక్రా సంఘ సభ్యురాలు స్వయం ఉపాధి పొంది అభివృద్ధి చెందేందుకు సెర్ప్ అమలు చేసే అన్ని రకాల ఆర్థిక సహాయాన్ని అందుకొని అభివృద్ధి చెందాలని సెర్ప్ సహాయ ప్రాజెక్టు మేనేజర్ టి.ధనంజయ రెడ్డి అన్నారు.మంగళవారం నారాయణవనం మహిళా సమాఖ్య కార్యాలయం లో మండల సమైక్య సమావేశం ఎమ్ ఎస్ అధ్యక్షురాలు పి. రామ తులసి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవనోపాదులు మెరుగు పరుచుకొని స్వయం ఉపాధి పొందుటకు సంఘం గ్రామ సంఘం నందు ఆర్థిక ప్రణాళికలను అమలు చేయాలని తెలిపారు. ఎం సి ఎల్ ఎఫ్ సాధనకు జరిగిన గ్రామ స్థాయిలో జరిగిన కార్యక్రమాలలో అందరూ చైతన్యం పొందడం జరిగిందన్నారు.జీవనోపాదులో ఇన్కమ్ ప్రొఫైల్ సర్వే చేపట్టడం ద్వారా వారి యొక్క ఆర్థిక స్థితిని తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు.అందుకు తగ్గట్టుగా ప్రస్తుతం చేస్తున్న జీవనోపాదులు అభివృద్ధి చేసుకునేందుకు బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు అందజేసే విధంగా ప్రణాళికలు అమలు చేస్తామని తెలిపారు.ప్రభుత్వపథకాలను వి ఓ అధ్యక్షులు సమావేశాలలో తెలిపి వాటిని సద్వినియోగం చేసుకొని ప్రగతి బాటలో నడవాలని సూచించారు. ఆదాయాన్ని పొందేందుకు ప్రతి మహిళ వారి యొక్క ప్రణాళికను అమలు చేయాలని కోరారు.జండర్ కార్యక్రమాల ద్వారా మహిళ సమానత్వం పొందేదుకు అన్ని రశీగాలలో అవకాశాలు అందుకోవాలని సూచించారు. మండల సమైక్య అధ్యక్షురాలు పి. రామ తులసి మాట్లాడుతూ ఎమ్ ఎస్ నందు కమిటీలు ఏర్పాటు చేసుకుని నాయకత్వాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. బిఎమ్ సియూకు పాలు పెంచుకొని ఆదాయాన్ని పెంచుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమశీలో ఏపిఎంలు పి.సుదర్శన రాజు టి. ధనంజయ రెడ్డి ,శ్రీజ ఏసీఈఓ జ్యోతిశ్వర్ రెడ్డి, సూపర్ వైజర్ శరత్ కుమార్,సి సి లు నాగేంద్రరావు, రాజేశ్వరి, అరుణ్ కుమార్, ఎమ్మెస్ కార్యదర్శి శాంతి కోశాధికారి జ్యోతి, అకౌంటెంట్ మల్లిక పాల్గొన్నారు.

# పార్లమెంట్ కార్యాలయం భూమి పూజ



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు తిరుపతి లో అవిలాల గ్రామం బాలాజీ డైరీ ఎదురుగా చిత్తూరు హైవే ప్రక్కన పార్లమెంట్ కార్యాలయం భూమి పూజ కార్యక్రమం జరపడం జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిది గా రాయలసీమ జోన్ ఇంచార్జి దీపక్ రెడ్డి పార్లమెంట్ అధ్యక్షులు పన బాక లక్ష్మి ఆధ్వర్యంలో జరపడం జరిగింది ఈ కార్యక్రమం లో స్టేట్ ఎస్ సి ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ పూరిమిట్ల కుమారి మరియు స్టేట్ చైర్మన్ లు డైరెక్టర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

# ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో ముగ్గురికి 5 సం.లు కఠిన కారాగార శిక్ష..!

## -- ఒక్కొక్కరికి రూ.3 లక్షల జరిమానా..

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:

పాకాల మండలం, పాకాల పోలీస్ స్టేషన్ పరిధిలో 2018 సం"లో నమోదైన ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో,జిల్లా పోలీసుల సమర్థవంతమైన దర్యాప్తు మరియు'గుడ్ ట్రయల్ మానిటరింగ్'వ్యవస్థ ఫలితంగా న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది.ఈ కేసు విచారణను జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు పర్యవేక్షణలో పకడ్బందీగా నిర్వహించడం, ద్వారా నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవడం జరిగింది.తిరుపతి ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి ఏ.నరసింహామూర్తి ముగ్గురు నిందితులకు ఐదు(5)సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధించడంతో పాటు, ఒక్కొక్కరికి రూ.3,00,000/- (మూడు లక్షల రూపాయలు)జరిమానా విధించారు.జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా



ఆరు(6)నెలల సాధారణ కారాగార శిక్ష అనుభవించవలసి ఉంటుందని ఆదేశించారు.రామచంద్రపురం మండలం పరిధిలోని ఎన్ ఆర్ కమ్మపల్లికి చెందిన కొడవాటి కంటి శేఖర్ నాయుడుఏరాజా, తిరుచానూరు రోడ్డులోని కాసింగా గడ్డ చెందిన నక్క గౌతం,తిరుపతి మారుతి నగర్ కు చెందిన రఘు వెంకటేష్ఏవెంకీ,తిరుపతి జిల్లాకు చెందినవారు.వీళ్ళు శిక్ష విధించబడిన నిందితులు. అడవుల సంపదను దోచుకునే వారికి చట్టపరమైన కఠిన శిక్షలు తప్పవు.ఎర్రచందనం అక్రమ రవాణాపై జిల్లా పోలీసులు సున్నితంగా గమనిస్తూ,కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తారు.చట్టాన్ని ఉల్లంఘించే వారిపై రాజీ లేకుండా వ్యవహరిస్తాము అని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.ఈ కేసు విచారణ,పర్యవేక్షణ మరియు కోర్టు లైజనింగ్‌లో సమర్థవంతంగా పని చేసిన డీఎస్పీ చంద్రగిరి బేతపూడి ప్రసాద్,స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ఏ.అమరనారాయణ,అప్పటి ఎస్.ఐ పాకాల యు.వెంకటేశ్వరులు(దర్యాప్తు అధికారి)ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పాకాల ఎం.సుదర్శన ప్రసాద్,కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ హరినాథ్,కోర్టు హెడ్ కానిస్టేబుల్ కె.కులశేఖర్ వారిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.జిల్లాలో ఎర్రచందనం అక్రమ రవాణాపై పోలీసుల చర్యలు మరింత కట్టుదిట్టం చేయడం జరిగిందని,ప్రజలు అనుమానాస్పద కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# ఏడుగురు గంజాయి ముఠా అరెస్ట్

## రిమాండ్ కు తరలింపు ఎస్ ఐ మల్లికార్జున

ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం




గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఏడుగురు గంజాయి ముఠాను తిరుపతి జిల్లా వరదయ్యపాలెం పోలీసులు పట్టుకున్నారు. వరదయ్యపాలెం ఎస్సై మల్లికార్జున తెలిపిన వివరాల మేరకు... వరదయ్యపాలెం మండలం అవంతి కాలనీ సమీపంలోని ఓ మామిడి తోటలో కొంతమంది గంజాయి అక్రమ రవాణా చేస్తున్నారని అందిన సమాచారం మేరకు ఎస్సై మల్లికార్జున తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడులలో తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం మన్నారు పోలూరు కు చెందిన మొద్దు హరికృష్ణ, తొండ ప్రసాద్, తుపాకుల ప్రతాప్, చరణ్ రాజ్, సోము, మహమ్మద్ కలీం అనే వ్యక్తులతో పాటు మరో మైనర్ బాలుడిని కూడా అదుపులో తీసుకున్నారు. మరో ఇద్దరు హారారిలో ఉన్నట్టు ఎస్సై తెలిపారు. వీరి నుంచి నాలుగు కిలోల గంజాయి, నాలుగు సెల్ ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నన్నారు. వీరిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలిస్తున్నామని ఎస్సై మల్లికార్జున వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబులు తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్ కు దూరంగా భవిష్యత్తుకు దగ్గరగా విద్యార్థుల్లో చైతన్యశీ నింపిన సిఐ తిమ్మయ్య

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సుకు శ్రీకాళహస్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ తిమ్మయ్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా సిఐ తిమ్మయ్య మాట్లాడుతూ, విద్యార్థి దశలో సరైన దారిని ఎంచుకోవడం ఎంతో కీలకం. మాదక ద్రవ్యాలు తాత్కాలికంగా ఆనందం ఇచ్చినట్టుగా అనిపించినా, అవి మన ఆరోగ్యం, చదువు, భవిష్యత్తు అన్నింటినీ నాశనం చేస్తాయి. ఒకసారి అలవాటు పడితే బయటపడటం చాలా కష్టం" అని హెచ్చరించారు. డ్రగ్స్ వలన కలిగే శారీరక, మానసిక సమస్యలను ఉదాహరణలతో వివరించి, చెడు స్నేహితుల ప్రభావానికి లోనుకాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరైనా మిమ్మల్ని మాదక ద్రవ్యాల వైపు ప్రలోభపెడితే వెంటనే ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలి. మీ భద్రత కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది అని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు రమణయ్య మాట్లాడుతూ, విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి చదువులో, క్రీడల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించాలని ఆకాంక్షించారు. పాఠశాల స్థాయిలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తామని చెప్పారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్యార్థులు దగ్గర ప్రతిజ్ఞ చేపించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు

## -జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:



జిల్లాలో అర్హులైన వారందరికీ అక్రిడేషన్ కార్డుల మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన ఐపిూజ రెండవ కమిటీ సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కన్వీనర్, ఎన్ వేలాయుధం, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనల మేరకు, అర్హత కలిగిన ప్రతి ఒక్క ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్న జర్నలిస్టులకు తగిన సహాయ సహకారాలు అందిస్తామని వివరించారు. కేబుల్ టీవీలకు చిన్న పత్రికలకు,వార పక్షపత్రికలకు అక్రిడిడేషన్ రెండో విడత సమావేశంలో ఆమోదించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు, ఎస్ గంగాధర్, జి రమేష్ బాబు, ఏ బాలాజీ, లక్ష్మీపతి, హరి ప్రసాద్, గోపి, పి రాజేంద్ర నాయుడు, పి చంద్ర ప్రకాష్, జగదీష్, వై కాళేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కైలాస ధామంను సందర్శించిన వర్తక సంఘం నాయకులు..!

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:



కైలాస ధామం కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు మంగళవారం కైలాస ధామంలో జరుగుతున్న పనులను పరిశీలించిన వర్తక సంఘం నాయకులు.కైలాస ధామంలో జరుగుతున్న, జరగబోయే పనులను వివరాలను వర్తక సంఘం నాయకులకు తెలిపిన కైలాస ధామం కమిటీ సభ్యులు.ఈ సందర్భంగా వర్తక సంఘం నాయకులు మాట్లాడుతూ గతకొన్నిసంవత్సరాలుగా చంద్రగిరి ప్రజల కలను నెరవేరుస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని కి ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు.కైలాస ధామంకు వర్తక సంఘం తరపున తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.వర్తక సంఘం నాయకుల సూచనలు, సలహాలు స్వీకరించిన కైలాస్ ధామం కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో కైలాస ధామం కమిటీ సభ్యులురమేష్ రెడ్డి,నాగరాజు నాయుడు, సైట్ ఇంజినీర్ మనోహర్ రెడ్డి,వర్తక సంఘం నాయకులు సుధాకర్ రెడ్డి, గుణ, మునిరత్నం రాయల్,రూపా రామ్, కరుణాకర్ రావు(కిషోర్),ఓంప్రకాష్, ప్రకాష్,పూస రామ్, విష్ణు ప్రకాష్, దినేష్ కుమార్, ముకేశ్ తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థిని మృతిపై వైద్యుడి వివరణ

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



రేణిగుంట మండలం నారాయణ కాలేజ్ హాస్టల్‌లో ఉంటున్న ఇంటర్మీడియట్ విద్యార్థిని ,అనారోగ్యంతో మృతి చెందిన ఘటనపై స్థానిక పద్మావతి హాస్పిటల్ వైద్యుడు ప్రసాదరావు మీడియాతో మాట్లాడుతూ వివరణ తెలిపారు. ఈ నెల 20వ తేదీన సుమారు రాత్రి 7:30 నుండి 8 గంటల సమయంలో, హాస్టల్ వార్డెన్ ఆ విద్యార్థిని తన క్లినిక్‌కు, తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. విద్యార్థిని గతమూడు రోజులుగాజ్వరం, దగ్గు, జలుబుతో బాధపడుతున్నట్లు వార్డెన్ తెలిపారు. ఆ రోజు తీవ్రమైన తలనొప్పితో ఆవిద్యార్థిని చాలాఎక్కువగా, ఏడుస్తూ కనిపించిందని వైద్యుడు పేర్కొన్నారు. విద్యార్థిని, శరీరఉష్ణోగ్రత 103 డిగ్రీలకు పైగా ఉండటంతో, నొప్పి నుండి ఉపశమనం పొందేందుకు కేవలం పారాసిటమాల్ ఇంజెక్షన్ మాత్రమే ఇచ్చానని ఆయన వెల్లడించారు. విద్యార్థిని పరిస్థితిని చూసి, తక్షణమే మెరుగైన వైద్యం కోసం పెద్ద ఆస్పత్రికి తీసుకెళ్లాలని, అలాగే ఆమె తల్లిదండ్రులకు సమాచారం అందించాలని, వార్డెన్,కు సూచించినట్లు వైద్యుడు తెలిపారు. విద్యార్థిని తన క్లినిక్‌లో కేవలం 15 నిమిషాలు మాత్రమే ఉందని, ఆ తర్వాత వారు వెళ్ళిపోయారని ఆయన అన్నారు, తన క్లినిక్ కు రావడానికి ముందు వారు ఎక్కడెక్కడ చికిత్స చేయించారో తనకు తెలియదని, ఒక అర్హత కలిగిన, వైద్యుడిగా తాను కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేశానని వెల్లడించారు.

# అంగన్వాడి హెల్పర్స్ కు కనీస వేతనం 18000 రూపాయలు చెల్లించాలి

## రెండవ రోజు కొనసాగుతున్న అంగన్వాడీల రిలే నిరాహార దీక్ష

ప్రజాభూమి ప్రతినిధి (సత్యవేడు) కేవీబీపురం

అంగన్వాడి కేంద్రాలలో పనిచేస్తున్న మినీ వర్కర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్ కోరారు. మంగళవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న రిలే నిరాహార దీక్ష రెండో రోజు కూడా కొనసాగుతున్నాయి. దీక్షకు ఏఐటీయూసీ తమ మద్దతును తెలిపింది.ఈ సందర్భంగా సిఐటి నాయకులు మెలుగు రమేష్ మాట్లాడుతూ వేతనాల పెంపుపై ప్రభుత్వం దాటవేత ధోరణి అవలంబిస్తోందని ఆరోపించారు.మంత్రి గుమ్మిడి సంధ్యారాణితో యూనియన్ నేతలు చర్చలు జరిపిన ఫలితం లేకపోవడంతో అంగన్వాడీలు దీక్షను ఉధృతంగా చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ అనివార కారణాల వల్ల చనిపోతే అందించే మట్టి ఖర్చులకు గాను బడ్జెట్లో నిధులు కేటాయించాలన్నారు. హెల్పర్స్ కు కనీస వేతనం 18000 చెల్లించాలని తెలిపారు. అర్హులైన మినీ వర్కర్లకు పదోన్నతి ఇవ్వాలని పేర్కొన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలన్నారు.అలాగే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి గ్రాట్యుటీ, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సత్యవేడు ప్రాజెక్టు అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి నిర్మల,అధ్యక్షులు శాంతి, కార్యకర్తలు లక్ష్మీ సునీత జీవిత తేజ అనూష సుబ్బలక్ష్మి ప్రియాంక,ఏఐటీయూసీ నాయకులు చంద్ర పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం అందించాలి

**- బాధితుల వైద్యం ఖర్చులు ఎంతైనా ప్రభుత్వమే భరించాలి**

**- ఇప్పటికే బిల్లులు చెల్లించి ఉంటే బాధితులకు రీయింబర్స్ చేయాలి**

**- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన వైయస్సార్సీపీ నాయకులు**

ప్రజాభూమి ప్రతినిధి, రాజమహేంద్రవరం:

కూటమి పాలనలో పాలు, నీళ్లు, ఆహారం, మద్యం.. ఇలా అన్నింటా కల్తీ అనేది నిత్యకృత్యమైందని, పాలనపై సీఎం చంద్రబాబు పట్టుకోల్పోయాడని వైయస్సార్సీపీ నాయకులు స్పష్టం చేశారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో కల్తీ పాల కారణంగా అస్వస్థతకు గురై పలు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ కూటమి 20 నెలల పాలనలో మొత్తం 36 ఘటనలు జరిగితే 900 మందికి పైగా బాధితులు ఆస్పత్రి పాలయ్యారని, 40 మంది అమాయకులైన పేద విద్యార్థులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి సంపాదన మీద దృష్టిపెట్టిన చంద్రబాబు పాలనను పూర్తిగా గాలికొదిలేశాడని దాని ఫలితంగానే కల్తీలతో నేరగాళ్లు రెచ్చిపోతున్నారని స్పష్టం చేశారు. గత వైయస్సార్సీపీ పాలనలో ఇలాంటి ఘటన ఒక్కటీ జరగలేదని, కానీ కూటమి పాలనలో సర్వసాధారణం అయిపోయినా ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్టయినా ఉండటం లేదన్నారు. వైయస్సార్సీపీ ప్రశ్నించినప్పుడు మాత్రం పరిహారం ప్రకటించి చేతులు దులిపేసుకుంటున్నారే తప్ప, పునరావృతం కాకుండా చూడటంపై వైద్యారోగ్యశాఖ దృష్టిపెట్టడం లేదని ఆరోపించారు. అసలీ రాష్ట్రంలో వైద్యాశాఖ మంత్రి ఉన్నాడా అనే అనుమానం కలుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాల కల్తీ ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం చెల్లించాలని వైయస్సార్సీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న కుటుంబాలకు వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలని, ఇప్పటికే బిల్లులు చెల్లించి ఉంటే వాటిని బాధితులకు రీయింబర్స్ చేయాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా డైవర్షన్ పాలిటిక్స్ చేయకుండా చిత్తశుద్ధితో పనిచేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు.

మీడియా సమావేశంలో మాజీ మంత్రులు విడదల రజిని, చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ, తానేటి వనిత, సీదిరి అప్పలరాజు, మాజీ ఎంపీ మార్గాని భరత్, మాజీ ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా, తలారి వెంకట్రావు, వైయస్సార్సీపీ నాయకుడు డాక్టర్ గూడూరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పాలు, నీళ్లు, తిండి, మద్యం.. అన్నీ కల్తీనే

### - విడదల రజిని, మాజీ మంత్రి

కల్తీ మాటలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పాలన కూడా కల్తీ చేసింది. అందుకే పాలు, తిండి, నీరు, ఆఖరుకి కల్తీ మద్యం.. ఇలా ప్రతిదాన్నీ కల్తీ చేస్తూ దోపిడీ చేసే వారి ఆగడాలు ఎక్కువైపోయాయి. రాష్ట్రంలో వైద్యారోగ్య శాఖ నిద్రపోతోంది. ఫుడ్ సేఫ్టీ వ్యవస్థ పని చేస్తుందా? కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా 900 మంది డయేరియాతో ఆస్పత్రుల్లో చేరారు. సంక్షేమ హాస్టళ్లలో చదివే ఎంతోమంది విద్యార్థులు చనిపోయారు. కల్తీ పాలతో అస్వస్థతకు గురైన బాధితులు రాజమండ్రి ,కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రులకు వెళితే వైద్యం నిరాకరిస్తున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులు లక్షల ఫీజులతో దోపిడీ చేస్తున్నారు. కల్తీ పాలతో అస్వస్థతకు గురై రెయిన్ ఆస్పత్రిలో చేరిన రితిక్ అనే బాలుడిని కాపాడుకునేందుకు తల్లిదండ్రులు రూ. 8.50 లక్షల బిల్లులు కట్టాల్సి వచ్చింది. ఫిబ్రవరి 16 నుంచి కల్తీ పాల దారుణాలు వెలుగుచూసినా స్పందించాల్సిన ప్రభుత్వం మొద్దు నిద్రపోతోంది. కల్తీ పాలతోపాటు బాధితుల నుంచి బ్లడ్ శాంపిల్స్ తీసుకున్నామని చెబుతున్నారే కానీ వాటి రిపోర్టులు బయటపెట్టడం లేదు. కల్తీ పాల వల్ల రీనల్ ఫెయిల్యూర్ జరిగిందని చెబుతున్నారు. బాధితులకు ఏకంగా డయాలసిస్ చేయాల్సిన దుస్థితి ఏర్పడిందంటే పరిస్థితి ఘోరంగా ఉందని అర్థమవుతుంది. అయినా వైద్యారోగ్యశాఖ స్పందించడం లేదు.

## పరిహారం ఇచ్చి చేతులు దులిపేసుకునే కుట్ర

### - సీదిరి అప్పలరాజు, మాజీ మంత్రి

కల్తీ పాల వ్యవహారం చూస్తే ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. వందల కుటుంబాల్లో బాధితులున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి పేదవాడికి వైద్యం అందని ద్రాక్షగా మారిపోయింది. 20 నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా వేలమంది ఆస్పత్రుల పాలైన ఘటనలున్నా ఇప్పటికీ ప్రభుత్వ తీరులో మార్పు రావడం లేదు. 2024 జూలై లో తొలిసారి శ్రీకాకుళం కేజీబీవీ హాస్టల్‌లో డయేరియా ప్రబలినప్పుడే ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేసి ఉంటే ఇన్ని దారుణాలు జరిగేవి కావు. గత ఐదేళ్ల వైయస్సార్సీపీ పాలనలో ఇలాంటి ఘటన ఒక్కటీ చూడలేదు. కానీ కూటమి పాలనలో కల్తీ అనేది నిత్యకృత్యమైంది. 20 నెలల్లో 36 ఘటనలు చోటుచేసుకున్నాయి. ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఎక్కువ మంది పేద విద్యార్థులే బలైపోతున్నారు. అయినా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా ఉండటం లేదు. వైద్యారోగ్యశాఖ మంత్రి అనేవాడు ఉన్నాడా అనే అనుమానం కలుగుతోంది. ఘటనలు జరిగినప్పుడు పరిహారం ప్రకటించి ప్రభుత్వం చేతులు దులిపేసుకుంటోంది. చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో సింథటిక్ మిల్క్ తయారీ యూనిట్ వెలుగులోకి వచ్చినా కనీసం పట్టించుకోలేదు. అవినీతి, దోపిడీపైనే దృష్టి పెట్టిన చంద్రబాబు.. పాలన గాలికొదిలేశాడు. పాలనపై పట్టుకోల్పోయాడు. వైయస్సార్సీపీ హయాంలో మిల్క్ ప్రొక్యూర్‌మెంట్ యాక్ట్ తీసుకొచ్చారు. కానీ ఆ నిబంధనలు ఏవీ ఇప్పుడు అమలు కావడం లేదు. దాన్ని పట్టించుకునే యానిమల్ హజ్బెండరీ డైరెక్టర్ అనేవాడే లేడు. ఇలాంటి ఘటనలు గతంలో వైయస్సార్సీపీ హయాంలో జరిగితే వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్యం అందించడం జరిగేది. కానీ నేడు ఆరోగ్యశ్రీ అనే పేరే వినిపించడం లేదు. కూటమి పాలనలో కల్తీ కాటుకి ఇప్పటికే దాదాపు 40 మంది పిల్లలు చనిపోయారు.

## కల్తీ రాజకీయాలతో పాలనను పక్కదోవ పట్టించాడు

### - చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, మాజీ మంత్రి

రాజమహేంద్రవరంలో చోటుచేసుకున్న కల్తీ పాల సరఫరా ఘటనలో అధికారికంగా ఇప్పటికే ఐదుగురు ప్రాణాలు కోల్పోగా 19 మంది వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. ఆస్పత్రికి చేరకుండానే ఒకరు చనిపోయారు. ప్రమాదం జరిగిన వెంటనే మాజీ సీఎం వైయస్ జగన్ గారు పార్టీ శ్రేణులను అప్రమత్తం చేశారు. ప్రజారోగ్యంపై ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ఘటనపై ప్రతిపక్షం స్పందించిన తర్వాతే ప్రభుత్వం స్పందించింది. సంబంధిత మంత్రులెవరూ ఇప్పటివరకు స్పందించనే లేదు. పాలనలో చంద్రబాబు పూర్తిగా పట్టుకోల్పోయారు. కల్తీ రాజకీయాలతో పాలనను పక్కదోవ పట్టించాడు. ఎన్ని అరాచకాలు చేసినా తమకు ఏమీ కాదనే ధీమాతో నేరస్తులు రెచ్చిపోతున్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.25 లక్షల పరిహారం అందించడంతోపాటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారి వైద్యం ఖర్చులు ప్రభుత్వమే భరించాలి. బాధితులు ఎక్కడెక్కడ ఉన్నారో గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించాలి. బాధితుల పక్షాన వైయస్సార్సీపీ పోరాడుతుంది. వారికి మేం నిత్యం అందుబాటులో ఉంటాం. రాజమండ్రి చరిత్రలో ఎప్పుడూ జరగని ఘోరం ఇది. ఏమవుతుందో తెలుసుకునే లోపే ఐదుగురు చనిపోయారు. గడిచిన రెండేళ్ల కూటమి పానలలో కల్తీ అనేది సామాన్య విషయంగా మరిపోయింది. ఏ వ్యవస్థ మీదా ప్రభుత్వ నియంత్రణ అనేది లేదు. నాడు వైయస్సార్సీపీ పాలనలో పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందిస్తే నేడు వైద్యారోగ్య రంగం అనేది పూర్తిగా నిర్వీర్యం అయిపోయింది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస సౌకర్యాలు ఉండటం లేదు. కల్తీ పాల ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలి. డైవర్షన్ పాలిటిక్స్ చేయకుండా, లంచాల మత్తులో అధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడకుండా నిందితులను కఠినంగా శిక్షించాలి. బాధితులందరికీ ఉచితంగా వైద్యం అందించాలి. ఇప్పటికే ఆస్పత్రులు తీసుకున్న ఫీజులు వెనక్కివ్వాలి.

# హెరిటేజ్ కోసమే అసెంబ్లీ సాక్షిగా అధికార పార్టీ డ్రామా

- షేర్లను పెంచుకోవడానికే చర్చ పేరుతో రచ్చ
- కూటమి నేతల అబద్ధాల వేదికగా శాసనసభ
- హెరిటేజ్ లాభాల కోసం టీటీడీ పరువు తీస్తారా?
- రూ.278 నెయ్యి రూ. 658 ఎలా అయ్యింది?
- ఏడుకొండల పవిత్రతను కాపాడింది వైయస్సార్.
- అపవిత్రం చేస్తోంది చంద్రబాబు
- సనాతన ధర్మం ముసుగులో వైయస్సార్సీపీపై విష ప్రచారం
- హిందూ సాంప్రదాయం లోనే నా బిడ్డ పెళ్లి
- బాబు వియ్యంకుడు బాలకృష్ణ, సోదరుడు రామ్మూర్తి నాయుడులే సాక్షి
- ప్రజాభూమి ప్రతినిధి,భూమన కరుణాకర రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి:

శాసనసభ వేదికగా తిరుమల లడ్డూ అంశంపై జరిగిన చర్చ కేవలం రాజకీయ కక్షసాధింపు కోసమేనని, పడిపోతున్న హెరిటేజ్ సంస్థ షేర్ల విలువను పెంచుకోవడానికే చంద్రబాబు ప్రభుత్వం ఈ నాటకానికి తెరలేపిందని వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి మండిపడ్డారు. మంగళవారం తిరుపతిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఆయన కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. చంద్రబాబు హయాంలోనే నెయ్యి కల్తీకి పునాదులు పడ్డాయని, నెయ్యి సరఫరా చేస్తున్న ఇందాపూర్ డెయిరీ (హెరిటేజ్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్), హర్ష్ ఫ్రెష్ (బోలేబాబా) సంస్థలను గతంలో చంద్రబాబు ప్రభుత్వమే తీసుకొచ్చిందని స్పష్టం చేశారు. గతంలో రూ. 278కే నెయ్యి సరఫరా చేసిన ఇందాపూర్ సంస్థకు, ఇప్పుడు ఏకంగా రూ. 658 చెల్లించడంలో ఉన్న అంతరార్థం ఏమిటని ప్రభుత్వాన్ని నిలదీశారు. కేవలం వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర రెడ్డిలను అరెస్టు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పావులు కదుపుతోందని ఆయన మండిపడ్డారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పనిచేసిన సిట్ తన ఛార్జిషీట్‌లో ఎక్కడా మా ప్రమేయం ఉందని చెప్పలేదని.. అయినా ప్రభుత్వం మాత్రం అబద్ధాలతో బురద జల్లుతోందని మండిపడ్డారు. దివంగత వైయస్సార్ హయాంలో అన్యమత ప్రచారాన్ని అడ్డుకోవడానికి మరియు ఏడు కొండల పవిత్రతను కాపాడటానికి జీవో నెం. 746, 747లను తీసుకొస్తే.. దానిపైనా సభలో చంద్రబాబు పచ్చి అబద్ధాలు చెబుతూ టీటీడీని చంద్రబాబు అపవిత్రం చేస్తున్నారని మండిపడ్డారు. మరోవైపు తాను క్రిస్టియన్ అంటూ వ్యక్తిగత విమర్శల చేయడంపైనా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుచానూరులో హిందూ సంప్రదాయం ప్రకారం 30 వేల మంది సాక్షిగా జరిగిన తన కుమార్తె వివాహానికి... చంద్రబాబు వియ్యంకుడు బాలకృష్ణ, సోదరుడు రామ్మూర్తి నాయుడు కూడా వచ్చి అక్షింతలు వేసిన విషయాన్ని గుర్తు చేశారు. లడ్డూ వ్యవహారంలో మేము ఏ తప్పూ చేయలేదు కాబట్టి ఎవరికీ భయపడే ప్రసక్తే లేదని భూమన స్పష్టం చేశారు. కేవలం రాజకీయ ఉనికి కోసం, తమ వ్యాపార సంస్థల లాభాల కోసం పవిత్రమైన శాసనసభను అపవిత్రం చేస్తున్న చంద్రబాబు తీరును తీవ్రంగా ఆక్షేపించారు. ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే... శాసనసభలో హెరిటేజ్ షేర్లు విపరీతంగా పడిపోతున్నాయి కనుక వాటిని పైకి లేపడానికి శాసనసభలో పాత్రికేయ సమావేశం తరహాలో తిరుమల లడ్డూ అంశంపై ఏకపక్ష చర్చ జరిగింది. వైయస్సార్సీపీ మీద, వైయస్.జగన్ మీద ప్రభుత్వం పనికట్టుకుని దుష్ప్రచారం చేస్తూ.. ఉద్దేశపూర్వకంగా దాడి చేసింది. ఏడాది కాలంగా చెప్పినమాటలనే మరలా మరలా చెబుతూ వస్తోన్న కూటమి నేతలు ఇవాళ శాసనసభ సాక్షిగా మరలా అవే అబద్ధాలను వల్లే వేశారు. దెయ్యాలు వేదయజ్ఞం చేసినట్లు.. కూటమి నేతలు హిందూ ధర్మం మీద మాట్లాడ్డం అంత కంటే దారుణం.

**ఇందాపూర్ టెండర్లపై సభ సాక్షిగా అబద్ధాలు...**

నెయ్యి కల్తీకి సంబంధించి పచ్చి అబద్ధాలతో ఇవాళ అసెంబ్లీలో 4 గంటలపాటు చర్చ సాగింది. హర్ష్ ఫ్రెష్ డెయిరీని మేమే తీసుకొచ్చామని చెప్పారు. బోలేబాబాకు పూర్వనామమైన హర్ష్ ఫ్రెష్ డెయిరీని తెచ్చిందే చంద్రబాబు ప్రభుత్వం. వారి హయాంలోనే 80 వేల కేజీల నెయ్యిని వాళ్లు సరఫరా చేశారు. చంద్రబాబు టైంలోనే హర్ష్ ఫ్రెష్ డెయిరీకి టెండర్లలో పాల్గొనే అవకాశం ఇచ్చారు. హెరిటేజ్ సంస్థ వెబ్ సైట్ లో తన మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ గాపేర్కొన్న ఇందాపూర్ డెయిరీని తీసుకొచ్చింది కూడా చంద్రబాబే. అదే ఇందాపుర్ సంస్థ కేజీ రూ.278 కి సరఫరా చేశారు. ఆశ్చర్యకరంగా టీటీడీ బోర్డు సభ్యుడిగా ఉన్న జ్యోతుల నెహ్రూ కర్ణాటక మిల్క్ డెయిరీ సంస్థ 20 లక్షల కేజీల నెయ్యి సరఫరా టెండర్లలో పాల్గొని, 10 లక్షల కేజీల నెయ్యి సరఫరా టెండర్లలో పాల్గొనలేక పోయారు,అందువల్ల ఎల్ -2 గా ఉన్న ఇందాపూర్ డెయిరీకి ఇచ్చామని చెప్పారు. అంటే బోర్డులో తీర్మానాలు కూడా చూసే ఓపిక లేని వారు బోర్డు సభ్యులుగా ఉన్నారు.

కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ కు వచ్చిన 20 లక్షల కేజీల నెయ్యి సరఫరా టెండర్... కేవలం కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ మాత్రమే పాల్గొన్న ఏకైక బిడ్డర్ ఉన్న టెండర్. అందులో మరెవ్వరూ పాల్గొనలేదు. కానీ పాలకమండలి సభ్యుడు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాత్రం అదే టెండరులో ఎల్ -2 గా ఉన్న ఇందాపూర్ డెయిరీకి 35 శాతం సరఫరాకు అవకాశం ఇచ్చామని శాసనసభసాక్షిగా పచ్చి అబద్ధాలు చెప్పారు. ఈ టెండర్లు అయిన మూడో రోజునే కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ డైరెక్టర్ మీడియాతో మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 50 లక్షల కేజీలు సరఫరా చేశాం, మరో 20 లక్షల కేజీలు నెయ్యి సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. అయినా కూడా కూటమి ప్రభుత్వంలోని పెద్దలు కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ వారిని నెయ్యి సరఫరా చేయకుండా బలవంతంగా ఆపి... మీరు 10 లక్షల కేజీలకే పరిమిత అవ్వాలని చెప్పారు. ఆ తర్వాత మిగిలిన 10 లక్షలకు టెండర్లు పిలిచి, ఇందాపూర్, మదర్ డెయిరీలు రెండూ ఎల్-1, ఎల్ -2 గా టెండర్లు దక్కించుకున్నాయి. అదే టెండర్లలో కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ కూడా ఎల్ -3 గా పాల్గొంది. అంటే కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ సరఫరా చేయలేమని చెప్పిందన్న కూటమి నేతల వ్యాఖ్యలు అబద్ధాలేని తేలిపోయింది. రూ.658, రూ.657 లకు కోట్ చేసి టెండర్లు తీసుకున్నారు. ఇదే విషయాన్ని మా నాయకుడు వైయస్.జగన్ ప్రస్తావించారు. హెరిటేజ్ మాన్యుఫ్యాక్చరింగ్ సంస్థ అయిన ఇందాపూర్ రూ.278 కే ఆ రోజు నెయ్యి సరఫరా చేస్తే... ఒకేసారి రూ.658 కు ఎలా పెరిగిందని ప్రశ్నిస్తే వాటికి సమాధానాలు చెప్పడం లేదు.

**వైయస్సార్సీపీ నేతల అక్రమ అరెస్టే లక్ష్యంగా....**

కేవలం వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకరరెడ్డిల అరెస్టు చేయడమే లక్ష్యమన్నట్టు మాట్లాడారు. సిట్ తన ఛార్జిషీట్ లో ఎక్కడా మా ప్రమేయం ఉందని ప్రస్తావించలేదు. మేము సుబ్రమణ్యం స్వామి చేత రిట్ పిటిషన్ వేయించినట్లు మాపై ప్రచారం చేయిస్తున్నారు. మీరు భగవంతుడి పట్ల చేస్తున్న అపచారం పై ఆయన సుప్రీం కోర్టుకు వెళ్లి ఉండొచ్చు. మీరు దాని గురించి మాట్లాడుతున్నారే తప్ప మేమెక్కడ ప్రస్తావించలేదు. అసెంబ్లీ సాక్షిగా అందరూ పచ్చి అబద్ధాలే మాట్లాడారు.

**ఏడు కొండలు జీవో ఇచ్చిందే వైయస్సార్...**

ఓ శాసనసభ్యుడు దివంగత నేత వైయస్.రాజశేఖర్ రెడ్డి రెండు కొండలు జీవో తెచ్చారని ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నాడు. వాస్తవానికి 2007 జూన్ నెలలో జీవో నెంబరు 746, జీవో నెంబరు 747 రెండింటిని వైయస్.రాజశేఖర్ రెడ్డి గారే ఇచ్చారు. హిందూ దేవాలయాల్లో అన్యమత ప్రచారం జరగకూడదని 747 జీవోను, 352 కిలోమీటర్ల పరిధిలో ఉన్న ఏడు కొండలన్నీ శ్రీ వేంకటేశ్వరస్వామి క్షేత్రానికి చెందుతాయని జీవో ఇచ్చింది కూడా వైయస్.రాజశేఖర్ రెడ్డి మాత్రమే. గతంలో 1894 ప్రాంతంలో బ్రిటిష్ వారు తిరుమల 25 కిలోమీటర్ల పరిధిలో ఉందని చెబితే.. దాన్ని సవరించి 352 కిలోమీటర్లకు పెంచి తిరుమల క్షేత్ర మహిమను పెంచింది వైయస్.రాజశేఖర్ రెడ్డి అయితే... 2009 ఎన్నికల్లో ప్రచారం చేస్తూ... టీడీపీ అధికారంలోకి వస్తే వైయస్సార్ ఇచ్చిన రెండు జీవోలను తీసివేస్తానని ముస్లిం మైనార్టీ సభలో చెప్పిన వ్యక్తి చంద్రబాబు నాయుడు. ఆయన వైయస్సార్ గురించి, జీవోలు గురించి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారు.

**బట్టబయలైన హెరిటేజ్ - ఇందాపూర్ బంధం..**

సుప్రీం కోర్టు ప్రకటించిన సిట్ తన నివేదికలో వైయస్సార్సీపీ నేతల ప్రమేయం లేదని, కరుణాకర్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి లను దోషులగా ప్రకటించలేదన్నదే చంద్రబాబు బాధ. నెయ్యి వ్యవహారంలో టీడీడిలో పనిచేస్తున్న పనిచేస్తున్న అధికారులు, నెయ్యి సరఫరాదారులు, కింద స్థాయి ఉద్యోగులు 36 మందిని దోషులగా ప్రకటిస్తే దానిపై మీరు ఏకసభ్య కమిషన్ వేశారు. ఆ ఏకసభ్య కమిషన్ పరిధిని కూడా సుప్రీం కోర్టు నిర్దేశించింది. అయినా వైయస్సార్సీపీ నేతలు నెయ్యి కల్తీ వ్యవహారంలో కూటమి నేతలు భగవంతుడ్ని అడ్డం పెట్టుకుని రాజకీయాలు నడుపుతున్నారన్న అపచారం నింద మీ మీద పడింది. దాన్ని తుడ్చుకోవడానికి మీరే ఇందాపూర్ డెయిరీని తీసుకొచ్చారు. దీంతో ఇందాపూర్ కి హెరిటేజ్ కి మధ్య ఉన్న సంబంధం బయటపడ్డంతో ఒక్కసారిగా హెరిటేజ్ షేర్లు విలువ అమాంతంగా పాతాళం లోకి పడిపోయాయి. దాన్ని పైకి లేపడానికే మీరు శాసనసభలో నెయ్యి వ్యవహారాన్ని చర్చకు తీసుకొచ్చారు. కానీ వాస్తవాలు ప్రజలక చెప్పాలన్న ఉద్దేశం మీకు లేదు.

**ఛాలెంజ్ చేస్తున్నాం నిరూపించండి..**

మేము బయపడి పారిపోయే మనుషులం కాదు. మేం ఏ తప్పూ చేయలేదు కాబట్టి ధైర్యంగా ఉన్నాం. నీ హయాంలో నియమించిన సిట్ మీరు చెప్పినట్లు వింటుంది కాబట్టి.. మేం దాన్ని వ్యతిరేకించాం. సుబ్బారెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మీరు దాన్ని కూడా ఆక్షేపిస్తారు. సాక్షాత్తూ అదే సుప్రీం కోర్టు మీ పట్ల ఆక్షేపణ తెలిపింది. ఆ విషయం గురించి మాట్లాడ్డం లేదు. నిపుణులు ఏడాది కాలంగా పదుల సంఖ్యలో మాట్లాడుతూ... కొవ్వు పూర్తిగా లేదని ఎన్ డీ డీ బీ,ఎన్ డీ ఆర్ ఐ లు నూటికి నూరుశాతం చెప్పరని.. ఆవుల తినే ఆహారం కారణంగా అందులో ఒకటి అరా కొవ్వు శాతం ఉంటుందన్న విషయాన్నే ఎన్ డీ డీ బీ ప్రకటించిందని చెప్పారు. అయినా చంద్రబాబు ఇవాళ శాసనసభ సాక్షిగా ఎన్ డి డి బీ ఇచ్చిన రిపోర్టు ప్రకారమే మాట్లాడానని చెబుతున్నారు. కానీ ఆ రోజు మీరు వైయస్.జగన్ ప్రభుత్వం లడ్డూలో నెయ్యికి బదులుగా ఆవుకొవ్వు కలిపారని చెప్పలేదా? డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అయితే తిరుమల నుంచి అయోధ్యకి పంపించిన లక్ష లడ్డూల్లో ఆవుకొవ్వు, పందికొవ్వు, చేపనూనె కలిపారని చెబుతున్నారు. ఇవాళ కూడా అదేమాట చెబుతున్నాడు. మీ దగ్గరే బోర్డు సభ్యుడు బోరా ఉన్నాడు ఆయన్ని అడిగితే సరిపోతుంది.

**నా కుటుంబ వ్యవహారాలపైనా అబద్ధాలే...**

నేను నా కుమార్తె కు క్రిస్టియమ్ మ్యారేజ్ చేశానని పోటో వేశారు. నా కుమార్తె పెళ్లిని తిరుపతిలో తిరుచానూరు పరిధిలో 30 వేల మంది అతిథుల సమక్షంలో మీ వియ్యంకుడు , లోకేష్ మామ బాలకృష్ణ సహా వచ్చి అక్షింతలు వేశారు. నీ తమ్ముడు, నా స్నేహితుడు నారా రామ్మూర్తి కూడా వచ్చి అక్షింతలు వేసారు. అదే విధంగా ఆనాటి హైకోర్టు న్యాయమూర్తులు సైతం 13 మంది వచ్చారు. నా కూతురు పెళ్లని హిందూ సాంప్రదాయం ప్రకారం చేశానని ఆ దేవదేవుని సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. తిరుమల ఆలయ ప్రధానార్చకుల దగ్గర నుంచి తిరుమల వేదపారాయణదారులందరూ వచ్చి నా కుమార్తెను ఆశీర్వదించాను. మీరు శాసనసభలో ఆ ఫోటో వేసి నన్ను క్రిస్టియన్ గా మీరు చూపిస్తే.. దీనికేం సమాధానం చెబుతారు? మీరు బైబిల్ పట్టుకుని ఉన్నారు, మీరు క్రిస్టియనా చంద్రబాబూ? నమాజు చేస్తున్న ఈ ఫోటో చూసి మిమ్మల్ని ముస్లిం అంటే ఎలా ఉంటుంది చంద్రబాబూ? మరోవైపు పవన్ కళ్యాణ్ మూడో భార్య క్రిస్టియన్... అలాంటప్పుడు సనాతన ధర్మ పరిరక్షకుడు అని చెప్పుకునే ఆయన్ను క్రిస్టియన్ అని ఎందుకు అనడం లేదు? నన్నెలా అంటున్నారు?. క్రిస్టియన్ యువతలుతో ఉన్న లోకేష్ ని క్రిస్టియన్ అనాలా? మీరు క్రిస్టియన్ అనే చెబుతున్న కరుణాకర్ రెడ్డి చేసినంత భారీ హైందవ ప్రచారం ఇంతవరకు ఏ పాలకమండలి చైర్మన్ చేయలేదు. మీరు ఎన్ని రకాల అబద్ధాలు చెప్పినా కల్తీ నెయ్యి మూలాలు మీ హయాంలోనే మొదలయ్యాయి. వేం నిబంధనలు సడలించడం ద్వారా కొత్తగా వచ్చిన డెయిరీ సంస్థను చూపించండి. మీ హయాంలో నిబంధనలు మీరు రూపొందించనప్పుడే ఇందాపూర్ డెయిరీ, హర్ష్ ఫ్రెష్ డెయిరీగా ఉండి పేరుమార్చుకున్న బోలేబాబా కూడా వచ్చాయి.

**నేను స్వచ్ఛమైన హిందువుని...**

మీ అక్రమాలపై మేం నిలదీస్తున్నామని, మా ప్రశ్నలకు జవాబివ్వడానికి మీకు శక్తి సరిపోవడం లేదు కాబట్టి. .నా పై దుష్ప్రచారం చేస్తూ, నన్ను నాస్తికుడిగా చిత్రీకరించి ఆత్మతృప్తి పొందే ప్రయత్నం చేస్తున్నారు. మమ్మల్ని నేరస్తులుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో మీ హయాంలో రూ.276కు కేజీ నెయ్యి ఇందాపూర్ డెయిరీ సరఫరా చేస్తే.. మా హయాంలో రూ.320కే స్వచ్ఛమైన నెయ్యి వస్తుందా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడు అదే ఇందాపూర్ రేటు భారీగా పెంచి ఏకంగా రూ.658కే కేజీ నెయ్యి సరఫరా చేయడం వెనుక ఉన్న కుట్ర ఏంటో బయటపెట్టాలి. మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ ప్రజలను నమ్మించడానికి మీ కంపెనీల షేర్ల ధరలు పెంచుకోవడానికే శాసనసభను వాడుకుంటున్నారు. ఆర్టీసీ టిక్కెట్లు మీ హాయంలో ముద్రిస్తే.. దాన్ని కూడా మా పై వేసి ఆరోపణలు చేస్తూ ... ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. పవిత్రమైన శాసనసభను సైతం అపవిత్రం చేస్తున్నారని మండిపడ్డారు. సిట్ ఇచ్చిన నివేదకపై కూడా నమ్మకం లేకే ఈ ప్రభుత్వం ఏక సభ్య కమిషన్ ద్వారా మమ్మల్ని నేరస్తులుగా నిలబెట్టడానికి చేస్తున్న ప్రయత్నంలో భాగమే ఇవాళ్టి శాసనసభ చర్చ అని భూమన కరుణాకర రెడ్డి తేల్చి చెప్పారు.

# వరదయ్యపాలెం ఎమ్మార్వో మా మొర ఆలకించండి

### -వీఆర్వో పనితీరుపై ప్రజలు ఆగ్రహం



ప్రజా భూమి ప్రతినిధి: వరదయ్యపాలెం తిరుపతి జిల్లా కలెక్టర్ కి వరదయ్యపాలెం ఎమ్మార్వో కి బత్తల వాళ్ళ గ్రామంలో చెదులపాకు రెవిన్యూ సంబంధించిన వ్యక్తిని నేను అయ్యా వీఆర్వో మాధవి సక్రముగా పనిచేయడం లేదు మమ్మల్ని రెండు నెలలుగా ఇబ్బందులు పెడుతుంది అంతేకాకుండా నా భూమి నాకు సర్వే చేసి నాకు న్యాయం చేయమని ఎన్నో సార్లు మొరపెట్టుకున్న మేడమ్ స్పందించడం లేదని తెలియపరుస్తున్న. నా పేరు చోడవరం చంగయ్య చేదుల పాకం రెవిన్యూ లో సంబంధించిన ల్యాండ్ వ్యక్తిని సచివాలయం కు నేడు ఉదయం 10గంటలకు వచ్చాను 11.40 గంటలు ఆమె సచివాలయం నకు వచ్చింది కాని ఇదో చేస్తా అదో చేస్తా అంటుందే తప్ప మా మొర ఆలకించే వారు కరువు అయ్యారు...మా ఆవేదన వ్యక్తం చేసిన వినని వీఆర్వో మాధవి మేడమ్.. అంతేకాకుండా బత్తుల వాళ్ళశీ పంచాయతీలో వీఆర్వో మాధవి మేడమ్ గారు సక్రమంగా సమయానికి వచ్చి ప్రజలకు న్యాయం చేయలేక పోవడం ప్రధాన సమస్య గా మారింది... ముఖ్యంగా ఎప్పుడు చూసినా మండల్ ఆఫీస్ పేరు చెప్పుకుంటూ ఎక్కడుంటుందో తెలవడం లేని పరిస్థితులు కూడా వస్తున్నాయి..కనీసం ఈ రోజన్నా వస్తాదని ఎదురు చూస్తూ కనీసం పత్రికా ముఖంగా చెప్పుకుంటే అన్న ఉన్నతధికారులు ఆలోచన చేసి మా గోడు వింటారని గాయపడిన ఆవేదంతో సచివాలయం వద్ద ఆవేద వ్యక్తం చేస్తున్న..పంచాయతీ లో ప్రజలకు ఇండ్ల పట్టాలు,పొజిషన్ సర్టిఫికెట్ కనీసం రైతులకు అందుబాటులో లేని పరిస్థితి వీఆర్వో మీద ఎన్నో పలు ఆరోపణలు కూడా వస్తున్నాయి... కారణాలు పై అధికారులు వీఆర్వో మాధవి పై దృష్టి సారించి పెట్టి తదుపరి రైతుకు న్యాయం చేయాలని కోరుతున్నాను

# జిల్లా కోర్టు సముదాయ నిర్మాణానికి సంబంధించి భూమి పూజ ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

### -జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్



ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,

జిల్లా కోర్టు సముదాయ నిర్మాణానికి సంబంధించి భూమి పూజ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం సాయంత్రం దామినేడు సమీపంలో మార్చి ఒకటవ తేదీన జిల్లా కోర్టు సముదాయ నిర్మాణానికి నిర్వహించనున్న భూమి పూజ కార్యక్రమం సందర్భంగా ముందస్తు ఏర్పాట్లను తిరుపతి జిల్లా మూడవ అదనపు జడ్జి ఎం. గురునాథ్, జిల్లా ఎస్పి ఎల్. సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు తదితర అధికారులతో కలిసి ప్రతిపాదిత స్థలాన్ని సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థల విస్తీర్ణం, రహదారి సౌకర్యం, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు, భద్రతా చర్యలు, విద్యుత్ మరియు తాగునీటి సదుపాయాలు వంటి అంశాలను అధికారులతో సమీక్షించారు. భూమి పూజ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసే గౌరవ చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఇతర అతిథులు, న్యాయవాదులు, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో న్యాయ సేవలను మరింత బలోపేతం చేయడంలో ఈ కోర్టు సముదాయ నిర్మాణం కీలక మైలురాయిగా నిలుస్తుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్, ఏఎస్పి రవి మనోహర్ ఆచారి, తుడా ఎస్ ఈ రవీంద్ర, డీఎస్పీలు , రెవెన్యూ,పోలీస్, ఆర్ ఓ బి, విద్యుత్ మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను గడువులోగా సంతృప్తి స్థాయిలో పరిష్కరించాలి

## అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి ఇవ్వాలి, తప్పుడు ఎండార్స్మెంట్ ఇవ్వరాదు: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పై పక్కాగా నిర్వహించాలి

### : జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు




ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి,

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోగా రీ ఓపెన్ కి ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు ఆదేశించారు.మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా,మునిసిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజన్, మండల, తదితర అధికారులతో వర్చువల్ గా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలు పరిష్కారంపై జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోజ్ మాండ్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదనిలో వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. పరిష్కారశీ చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని, తప్పుడు ఎండార్స్మెంట్ ఇవ్వరాదని ఆదేశించారు. రీ ఓపెన్ కి తావు లేకుండా పరిష్కారం చూపాలని అన్నారు. ప్రతి సోమవారం అన్ని మండల పరిధిలో, డివిజన్ పరిధిలో తప్పని సరిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించాలని, ఈ కార్యక్రమం నిర్వహించు ప్రదేశం, సమయం అర్జీదారులకు తెలిసేలా సమాచారం ఇవ్వాలి అని అన్నారు. అర్జీదారులు వారి సమస్యకు పరిష్కారం కొరకు పీజీఆర్ఎస్ కు రావడం జరుగుతుందని సంబంధిత అధికారులు అర్జీ దారునితో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను సావధానశీగా విని సంతృప్త స్థాయిలో పరిష్కారశీ చూపాలని అన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఎ కు వెళ్లకుండా రోజువారీగా అర్జీలను రిఓపెన్ చేసి చూసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తప్పుడు ఎండార్స్మెంటు లేకుండా చూడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ను జిల్లాలో పూర్తి ఖచ్చితత్వంతో, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలు సక్రమంగా నమోదు కావడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరుతాయని తెలిపారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే సందర్భంగాకుటుంబ సభ్యుల వివరాలు, ఆదాయ సమాచారం, సామాజిక--ఆర్థిక స్థితిగతులు పూర్తిగా పరిశీలించి నమోదు చేయాలి,డూప్లికేట్ ఎంట్రీలు, తప్పు సమాచారం నమోదు కాకుండా క్రాస్ వెరిఫికేషన్ తప్పనిసరిగా చేయాలి,ప్రజలకు సర్వే ఉద్దేశ్యం, ప్రయోజనాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలి అని సూచించారు.సర్వే ప్రక్రియలో నిర్లక్ష్యం, తప్పుడు నమోదు జరిగితే సంబంధిత సిబ్బంది, అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రభుత్వ విధానాలకు పునాది లాంటిదని, దీన్ని అత్యంత బాధ్యతగా చేపట్టాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానాన్ని జిల్లాలో ప్రజల భాగస్వామ్యంతో మరింత బలంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు, ప్రజలు కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారుూ3 అమలులో గ్రామ, మండల స్థాయిలో ప్రజల చురుకైన భాగస్వామ్యం ఉండాలి,స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలి,పారదర్శకత, బాధ్యతతో సమన్వయముతో నిర్వహించాలి అని తెలిపారుూ3 ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతాయని, ప్రజల నమ్మకం పెరుగుతుందని పేర్కొంటూ, అందరూ ఆర్డీఓలు, తహసీల్దార్లు ఈ విధానాన్ని ప్రాధాన్యతగా తీసుకొని అమలు చేయాలని తెలిపారు.రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఐ. వి. ఆర్ . ఎస్, పి 4, సర్వే, టెంపుల్, హెల్త్ తదితర అంశాల పై అధికంగా పిర్యాదులు వస్తున్నందున సంబంధిత సచివాలయ సిబ్బంది ఐ. వి. ఆర్. ఎస్. పైన అవగాహన కలిగి ప్రజలకు కూడా అవగాహన కల్పించాలని, ఎటువంటి పిర్యాదులు రాకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత శాఖల వారిదేనని సూచించారు. ఈ సమావేశంలో తిరుపతి,శ్రీకాళహస్తి సూళ్లూరుపేట ఆర్డీఓలు, రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, ,డిడిఓ నారాయణ రెడ్డి, డి ఎస్ డబ్ల్యూ ఎస్ కోఆర్డినేటర్ జగదీష్ సి పి ఓ వెంకటేశ్వర్లు, డిఎంఅండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, డి సి హెచ్ ఎస్ ఆనందమూర్తి,అనిమల్ హస్బండ్రీ జెడి డాక్టర్ రవికుమార్, రవాణా శాఖ అధికారి మురళీమోహన్, డి ఎస్ ఓ రాజు, ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్, డి ఆర్ డి ఏ పి డి శోభన్ బాబు, వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద రావు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవతరగతి పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి -: జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్



ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి

మార్చి నెల 16 వ తేదీ నుండి ఏప్రిల్ 01 తేదీ వరకు జరుగనున్న పదవ పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మార్చి 16 నుండి ఏప్రిల్ 01 వ తేది వరకు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:45 వరకు నిర్వహించే పదవతరగతి పరీక్షలను అత్యంత పటిష్టంగా నిర్వహించాలన్నారు పదవ తరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని అధికారులను ఆదేశించారుజిల్లా నుండి పదవ పరీక్షలకు సంబంధించి సుమారు 31334 మంది అనగా 29165 మంది రెగ్యులర్ విద్యార్థులు, 1178 మంది గత సంవత్సరంలో ఫెయిల్ అయిన విద్యార్థులు మరియు 991 మంది ఓపెన్ స్కూల్స్ ద్వారా పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు హాజరవుతున్నారని అన్నారు. మొత్తం 179 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే పరీక్షా ప్రశ్నా పత్రాలను స్ట్రాంగ్ రూమ్ లకు తీసుకెళ్లేటప్పుడు పటిష్టమైన బందోబస్తు ఉండాలని తెలిపారు. పరీక్షా పేపర్ల తరలింపుపై జిల్లా స్థాయిలో సంబంధిత పోలీస్ అధికారులు, పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని సూచించారు.పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుతో పాటు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిధిలో ఇంటర్నెట్, జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థులు, ఇన్విజిలేటర్లు, ఇతర ఉన్నతాధికారులతో సహా ఏ ఇతర సిబ్బంది ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు తీసుకువెళ్లరాదన్నారు. పోలీసులు ముందుగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎక్కడా మాస్ కాపీయింగ్ లేకుండా చూడాలన్నారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరాలన్నారు. పరీక్ష కేంద్రాలలో తాగునీరు, మరుగుదొడ్లు, లైట్లు, ఫ్యాన్లు, విద్యుత్ సౌకర్యం, ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు, వైద్యాధికారులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ఆర్.టి.సి బస్సులు తగు విధంగా అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కార్యకలాపాలకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఈ ఓ కుమార్,విద్యా శాఖ సహాయ కమిషనర్ శ్రీమతి బి సుధా, తిరుపతి మునిసిపల్ అడిషనల్ కమీషనర్ శారదా దేవి,డి పి ఓ సుశీలా దేవి, డి ఎమ్ అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, రవాణా శాఖ అధికారి మురళీమోహన్, ట్రెజరి అధికారి మృదుల, ఏ పి ఎస్ ఆర్ టి సి సి టి ఎమ్ విశ్వనాథ్, ఏ పి ఎస్ పి డి సి ఎల్ అధికారి, పోలీస్ శాఖ వారు సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ స్టేడియంలో ఏపీ అసెంబ్లీ క్రీడా మహోత్సవాలు -- ఒకే వేదికపై ఎమ్మెల్యేల క్రీడా స్ఫూర్తి!



ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమైన 'ఏపీ అసెంబ్లీ క్రీడా మహోత్సవాలు' ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. ప్రజాప్రతినిధుల క్రీడా స్ఫూర్తికి నిదర్శనంగా ఈ మహోత్సవాలు నిలుస్తున్నాయి. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ, సహచర ఎమ్మెల్యేలతో కలిసి ఒకే కుటుంబ సభ్యుల్లా మైదానంలో ఆడుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. రాజకీయాల్లో నిరంతర పోరాటం, చర్చలు, విమర్శలు సహజమే అయినా.. క్రీడా వేదికపై మాత్రం అందరం రాజకీయ భేదాలను పక్కనబెట్టి కేవలం క్రీడాకారుల్లా పోటీపడుతున్నామని పేర్కొన్నారు. క్రీడలు పరస్పర అవగాహనను పెంపొందించడంతో పాటు స్నేహభావాన్ని బలోపేతం చేస్తాయని, ప్రజాప్రతినిధులు ఆరోగ్యంగా ఉండడం ద్వారా ప్రజాసేవ మరింత సమర్థవంతంగా చేయగలరని అభిప్రాయపడ్డారు.ఈ క్రీడా మహోత్సవాలు ప్రజాప్రతినిధుల్లో ఐక్యతా భావం, క్రీడా స్ఫూర్తి ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించే వేదికగా నిలుస్తున్నాయి. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మినిస్టర్లు తదితరులు పాల్గొన్నారు

## పాఠశాల నుండి వెళ్ళిపోయినా ఇద్దరు అబ్బాయిలను తల్లితండ్రులకు అప్పగించిన కుప్పం రూరల్ పోలీసులు.

**కుప్పం పోలీసులను ప్రత్యేకంగా అభినందించిన జిల్ల ఎస్పీ తుషార్ డూడి,**



ప్రజా భూమి ప్రతినిధి, కుప్పం

మంగళవారం ఉదయం 10 గంటలకి గుడుపల్లి మండలంలోని మహాత్మజ్యోతి బాపులే ఏపీ బీసీ రెసిడెన్షియల్ పాఠశాల నందు చదువుతున్నటువంటి మాదనపల్లి గ్రామానికి చెందిన 8వ తరగతి మరియు 6వ తరగతికి చెందిన ఇద్దరు బాలురు పాఠశాల నుండి వెళ్ళిపోయినారు.బాలురు వెళ్ళిపోయారు అని గుర్తించిన హెడ్ మాస్టర్ వెంటనే గుడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు మేరకు గుడుపల్లి పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ ఎస్.ఐ. నరేష్ కేసు నమోదు చేయడం జరిగింది. కుప్పం డి.ఎస్పీ పార్థసారథి ఆధ్వర్యంలో, కుప్పం రూరల్ సీఐ శ్రీ మల్లేష్ యాదవ్ మరియు ఎస్.ఐ. నరేష్ పోలీస్ సిబ్బందితో కలిసి బృందాలుగా ఏర్పడి బాలురు కోసం గాలింపు చర్యలు చేపట్టగా, వారిని 6 గంటల్లో గుర్తించి వారిని పాఠశాల నందు వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.6 గంటల్లోనే తమ పిల్లలను గుర్తించి వారికి అప్పగించడంతో పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.లి

# రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయా : జిల్లా కలెక్టర్




ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి

రైల్వే ప్రాజెక్ట్ పనులు,శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-1,2, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్పైపు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక బద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో రైల్వే ప్రాజెక్ట్ పనులు,జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులపై నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు,చెన్నై నేషనల్ హైవే పి డి లు, రైల్వే ప్రాజెక్టు అధికారి జె ఈ ప్రభాకర్, సదరన్ రైల్వే ఈ ఈ శేఖర్, ఈ ఈ ఇరిగేషన్ సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ సిటీ ఫేజ్ -2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ -1,2, కొల్లాడం, ఇరుగుళం,పెద్దేటిపాకం,రాళ్లకుప్పం, శ్రీ సిటీ ఫేజ్ -1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న పనులపై నడికుడి - శ్రీకాళహస్తి, ఏర్పేడు - పూడి, గుమ్మడి పూండి-గూడూరు, గూడూరు-రేణిగుంట, తిరుపతి - కాట్పడి సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. ఆరు లైన్ల రహదారులు నిర్మాణం, నాయుడుపేట-రేణిగుంట, , రేణిగుంట- కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. ఎయిర్పోర్ట్, ఇస్సేర్, కరకంబాడి, ఎమ్ ఐ జి లే అవుట్ తిమ్మాజి కండ్రిగ, పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్లు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీఓలు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, శ్రీ సిటీ మేనేజర్ భగవాన్,సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు , సెక్షన్ అధికారులు భాస్కర్, శివప్రసాద్, శిరీష భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకుడిని పరామర్శించిన సమన్వయకర్త



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపల్ పరిధిలోని 20 వార్డుకు చెందిన వైకాపా సీనియర్ నాయకులు బోయ బొంగుల కిష్టప్పను మంగళవారం ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణురెడ్డి పరామర్శించారు. కిష్టప్ప కాలేయ వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఆమె ఆమె వారి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి అతని భార్య, కుటుంబ సభ్యులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి పార్టీ అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ కేబీ శంకరయ్య, లేపాక్షి మండల అధ్యక్షులు నిసార్ అహమ్మద్, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు రామాంజినేయులు, నాయకులు భాస్కర్ రెడ్డి, కేద్రి వెంకటరమణ, కొత్తపల్లి హనుమంతరాయప్ప, మొలోజ్ శ్రీనివాసులు, మనం వేణు, హారతి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో వేగవంతంగా శనగల కొనుగోలు ప్రక్రియ: జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

జిల్లాలో శనగల కొనుగోలు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా వేగవంతంగా చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ కార్యాలయంలోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కొనుగోలు కమిటీ డి ఎల్ పి సి సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ఈ ఏడాది శనగలకు క్వింటాలుకు 5,875 రూపాయలుగా మద్దతు ధరను నిర్ణయించింది. జిల్లా వ్యాప్తంగా పంట సేకరణ కోసం ప్రొక్యూర్మెంట్ ఏజెన్సీలను ఖరారు చేయడం జరిగింది. రైతులు తమ సమీప కేంద్రాల్లోనే పంటను అమ్ముకునేలా పక్కా ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగినన్ని ఖాళీ సంచులు అందుబాటులో ఉంచాలని, సేకరించిన పంటను వెనువెంటనే తరలించేందుకు రవాణా సౌకర్యాలను సిద్ధం చేయాలని, అన్ని ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. చెల్లింపులు విషయమై పంట విక్రయించిన రైతులకు నిర్ణీత కాలపరిమితిలోగా వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ అయ్యేలా చూడాలని ఏజెన్సీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి యం.రవి, ఏపీ మార్క్ ఫెడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పెన్నేశ్వరి, మార్కెటింగ్ ఎడి పి.రాఘవేంద్ర, జిల్లా రవాణా అధికారి బి.సురేష్ నాయుడు, డిఎల్సిఓ కె.వెంకటరామి రెడ్డి, డి.ఆర్.డి.ఏ ఏపీయం యం.నారాయణ స్వామి ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## న్యాయస్థానాలకు బాంబు బెదిరింపు

### -అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం

### -క్షుణ్ణంగా తనిఖీలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా న్యాయస్థానాలకు కోర్టు బెదిరింపు సమాచారం కలకలం రేపింది. ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రంలోని అనంతపురం తో పాటు కదిరి, హిందూపురం, ధర్మవరం తదితర ప్రాంతాల్లోని న్యాయస్థా నాల్లో బాంబులు పెట్టినట్టు ఈ-మెయిల్ ద్వారా సమాచారం రావడంతో జిల్లా యంత్రాంగం అన్ని న్యాయస్థానాల అధికా రులను అప్రమత్తం చేశారు. జిల్లా అధికారుల నుండి హిం దూపురం న్యాయస్థానంలో కూ డా తమిళనాడుకు చెందిన ఎల్. టి.టి.ఈ ఉగ్ర వాద సంస్థ న్యాయస్థానాల్లో ఆర్డీఎక్స్ బాంబు పెట్టారని సమా చారం రావ డంతో ఒక్కసా రిగా న్యాయ వా దులు, కక్షిదారులు ఉలిక్కి పడ్డారు.



వెను వెంటనే న్యాయస్థానాల్లో పనిచేస్తున్న సిబ్బందితోపాటు న్యాయవాదులు, కక్ష దారులు హుటాహుటిన కోర్టు భవన సముదాయాలు నుండి బయటకు వచ్చేశారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సైతం అప్రమత్తమయ్యారు. టూ టౌన్ సీఐ అబ్దుల్ కరీం నేతృత్వంలో ఎస్సై శ్రీధర్ తదితరులు హుటాహుటిన న్యాయ సముదాయాన్ని చేరుకుని పరిశీలించారు. కోర్టు భవనాలతో పాటు న్యాయస్థాన ఆవరణలో నిలబెట్టిన వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అయితే ఎలాంటి బాంబులు లేదని తేలడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అయితే దీనికి కారణంగా రెండు గంటల పాటు కోర్టు సేవలు నిలిచిపోయాయి. ఆకతాయిల చర్యలు శృతి మించుతుండడంతో తీవ్ర విస్మయం వ్యక్తం అవుతుంది. వారంలో ఒకరోజు ఇలా ఏదో ఒకచోట బాంబు పెట్టినట్లు ఈ మెయిల్ ద్వారా సమాచారం పెట్టడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఈ విషయంలో పోలీసు ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకొని ఇలాంటి సందేశాలపై అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## నీటి సరఫరాలో అంతరాయం



ప్రజాభూమి పులివెందుల టౌన్

నేటి నుంచి రెండు రోజులపాటు పులివెందుల పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో నీటి సరఫరా లో అంతరాయం కలుగునుందని ఇన్చార్జ్ మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ తెలిపారు.పులివెందుల పట్టణమునకు సరఫరా చేయు నక్కపల్లి టాంక్ వద్ద పైప్ లైన్ లీక్ అవ్వడంతో వాటి మరమ్మత్తులు చేపట్టిన కారణంగా బుధవారం నుంచి గురువారం వరకు పట్టనములోని బాకరపురము, గుంత బజార్, నగరిగుట్ట, రాజీవ్ కాలనీ ఎస్ బి ఐ కాలనీలకు నీటి సరఫరా లో అంతరాయం కలుగుతుందని ఆయన తెలిపారు. శుక్రవారం యధావిధిగా నీటి సరఫరా అవుతుందని, కావున ప్రజలు మున్సిపల్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

# ప్రజాభూమి

జనరల్

బుధవారం, ఫిబ్రవరి 25, 2026




## ఎమ్మెల్యే కృషితో మల్లాయి చిట్టూరు రోడ్డు నిర్మాణం



**ధన్యవాదములు తెలిపిన సర్పంచ్ రేవతి, టీసీ చైర్మన్ నరసయ్య**

**"పల్లె పండుగ" కార్యక్రమం ద్వారా రూ.కోటితో నూతన రోడ్డు నిర్మాణం**

అవనిగడ్డ ప్రజాభూమి ప్రతినిధి:

కూటమి ప్రభుత్వ సహకారం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రత్యేక శ్రద్ధతో అవనిగడ్డ నియోజక వర్గంలో అనేక గ్రామాల ప్రధాన రహదారులు అభివృద్ధికి నోచుకుంటున్నాయి. తాజాగా ఘంట సాల మండలం పూషడం నుంచి మల్లాయి చిట్టూరు గ్రామ ప్రధాన రహదారి నిర్మాణం పూర్త యింది. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రత్యేక శ్రద్ధతో చేసిన కృషితో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో తమ పంచా యతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మంజూరు చేసిన రూ.కోటి నిధులతో నూతన తారురోడ్డు నిర్మించారు. కూటమి ప్రభుత్వంలో తమ ప్రధాన రహదారి సమస్య పరిష్కారం కావటం పట్ల గ్రామ సర్పంచ్ ఆవుల రేవతి, టీసీ అధ్యక్షులు ఆవుల ధర్మ వెంకట నరసయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## కృష్ణారావుకు రేషన్ డీలర్ల ఘన నివాళి

**ఘనంగా మండలి వెంకట కృష్ణారావు శత జయంతి**



అవనిగడ్డ ప్రజాభూమి ప్రతినిధి:

ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అవనిగడ్డ వంతెన సెంటరులో కృష్ణారావు విగ్రహానికి మంగళవారం అవనిగడ్డ మండల రేషన్ డీలర్లు సిహెచ్.నాగేంద్రరావు, ఎస్.శ్రీనివాస్, పి.పాండు రంగారావు, కటికల బాలాజీ, మెరుగు రంగనాథ్, సనకా రమేష్, కోడూరు పవన్ కుమార్, దామెర్ల రాంబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం కమిటీల ప్రతినిధులు, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, నీటి సంఘాల అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, చుండూరు నాగేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి చిన్నా, మాదివాడ రత్నారావు, యర్రంశెట్టి సుబ్బారావు, గాంధీ క్షేత్రం ప్రధాన కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మానేపల్లి కోటయ్య, గాంధేయవాది గరికపాటి సీతారామయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, టీడీపీ టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కూటమి నాయకులు బండే రాఘవ, కూరాకుల శివప్రసాద్, బచ్చు శ్రీహరి, దేగల రాఘవ, పులిగడ్డ బాలు శ్రీనివాస్, ఆకుల సీతామహాలక్ష్మి, డైరెక్టర్ అన్నపరెడ్డి వెంకటేశ్వరమ్మ, బాలమ్మ, ప్రజా సంఘాల కన్వీనర్ నారేపాలెం శంకరరావు, వార్డ్ సభ్యులు అడపా వెంకటేశ్వరరావు, నాయకులు మండలి రామ్మోహనరావు, లుక్కా వెంకట పిచ్చియ్య, చెన్ను గాంధీ, చెన్ను బాబూరావు, లుక్కా శ్రీనివాసరావు, భోగాది బాలకృష్ణ, బడే సుబ్బారావు, గుగ్గిలం శ్యాంకుమార్, షేక్ మొగల్ మురాద్ బేగ్, బాబావలీ, బషీర్, సోమిరెడ్డి, సీహెచ్ హరినాథబాబు, బడే సుబ్బారావు, యాసం శ్రీరాములు, మైలా హరిబాబు, కొండవీటి పాండురంగారావు, గుడివాక నరహరి, బచ్చు ఆదినారాయణ, గుడివాక రాము, వాహేదుల్లా తదితరులు పాల్గొన్నారు.


## జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్న చిలకం

ప్రజా భూమి, ధర్మవరం



కర్నూలు లో జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు క్రియాశీలక సభ్యత్వ సాధక్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూలు పార్లమెంట్‌కు జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం పరిశీలకులుగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిలకం మధుసూదన్ రెడ్డి, కర్నూలు ఇన్‌చార్జ్ చింతా సురేష్ బాబుతో కలిసి ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ.. జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఐదవ విడత క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం ఈనెల 26వ తేదీన ప్రారంభమవుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి నియోజకవర్గంలో వేలాది సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేసి గ్రామ, గ్రామాలకు ఈ కార్యక్రమాన్ని తీసుకెళ్లి పండగ వాతావరణం నెలకొల్పాలని పిలుపునిచ్చారు. కార్యకర్తల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని సభ్యత్వ రుసుమును రూ.500 నుండి రూ.400కు తగ్గించినట్లు తెలిపారు.

అలాగే ప్రతి నియోజకవర్గం నుండి 70 నుండి 100 మంది క్రియాశీలక సభ్యత్వ సాధక్‌ల జాబితాను కేంద్ర కార్యాలయానికి పంపించాలని సూచించారు. ఈ సభ్యత్వం చేయించుకోవడం వలన సభ్యులకు రూ.5 లక్షల ప్రమాద జీవిత భీమా సౌకర్యం, రూ.50 వేల ప్రమాద



భీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని అలాగే పార్టీ పోరాటానికి మరింత బలాన్ని చేకూర్చేలా కొత్తవారిని ప్రభావితం చేసి పార్టీలోకి ఆహ్వానిస్తూ సభ్యత్వాలు చేయించే వారిని సాధక్ లుగా పవన్ కళ్యాణ్ నామకరణం చేశారని తెలియజేశారు. అదేవిధంగా కర్నూలు పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాల ముఖ్య నాయకులతో ప్రత్యేకంగా సమీక్షా సమావేశాలు నిర్వహించి కార్యాచరణపై సమగ్రంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఇన్చార్జ్, శ్రీశైలం దేవస్థానం బోర్డు మెంబర్ రేఖ గౌడ్, ఆదోని ఇంచార్జ్ మల్లప్ప, మంత్రాలయం ఇంచార్జ్ లక్ష్మణ్, కర్నూలు జిల్లా ఇన్‌చార్జులు, పి.ఓ.సి.లు, స్టేట్ డైరెక్టర్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# టీ-20 క్రికెట్ టోర్నమెంట్ విజేత పుదుచ్చేరి



## రన్నరప్ గా అండమాన్...

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి

అఖిల భారత పోలీస్ క్రీడా నియంత్రణ మండలి న్యూఢిల్లీ వారి ఆధర్యంలో, ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 2వ అఖిల భారత పోలీసు సౌత్ జోన్ టీ-20 క్రికెట్ టోర్నమెంట్ 2025 - 26 పోటీలు మంగళవారం ఘనంగా ముగిశాయి. ఫిబ్రవరి 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు 5 రోజుల పాటు మూలపాడు లోని ఏసీఏ గ్రౌండ్స్ లో జరిగిన ఈ పోటీల్లో మొత్తం 10 జట్లు ఈ టీ-20 క్రికెట్ టోర్నమెంటులో పాల్గొన్నాయి. హోరాహోరీగా జరిగిన టోర్నీ సెమీఫైనల్ లో పుదుచ్చేరి తమిళనాడును, అండమాన్.. తెలంగాణ జట్లను ఓడించి ఫైనల్ కు చేరాయి. రెండు కేంద్రపాలిత ప్రాంతాల జట్ల మధ్య హోరాహోరీగా సాగిన ఫైనల్ మ్యాచ్ లో పుదుచ్చేరి పోలీసు జట్టు అండమాన్ అండ్ నికోబార్ ఐలాండ్స్ జట్టు ను 43 పరుగుల తేడాతో ఓడించి విజేతగా నిలిచింది. అండమాన్ నికోబార్ ఐలాండ్స్ జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోగా, మొదట బ్యాటింగ్ చేసిన పుదుచ్చేరి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. జట్టులోని రాజు అత్యధికంగా 51 పరుగులు చేసి జట్టును పటిష్టమైన స్థితిలో నిలిపారు. అండమాన్ జట్టులోని యశ్వంతరావు అత్యద్భుతంగా బౌలింగ్ చేసి 4 ఓవర్లలో 51 పరుగులిచ్చి 4 వికెట్లను పడగొట్టారు. జట్టులోని మరో బౌలర్ సి.పి. యాదవ్ పొదుపుగా బౌలింగ్ చేసి 4 ఓవర్లలో 26 పరుగులిచ్చి 2 వికెట్లను పడగొట్టారు. 193 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన అండమాన్ 18.3 ఓవర్లలో 158 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్లు శుభారంభం ఇచ్చినా ఆ తరువాత వచ్చిన బ్యాట్స్ మెన్లు తక్కువ స్కోర్లకే వెనుదిరగడంతో అండమాన్ అండ్ నికోబార్ ఐలాండ్ జట్టు రన్నరప్ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. పుదుచ్చేరి బౌలర్లలో బి. ప్రభు అత్యద్భుతంగా బౌలింగ్ చేసి 4 ఓవర్లలో 18 పరుగులిచ్చి హ్యాట్రిక్ సాధించాడు. ఏపీఎస్పీ 6వ బెటాలియన్ గ్రౌండ్స్, మంగళగిరిలో జరిగిన కార్యక్రమంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా టీ-20 క్రికెట్ టోర్నీ విజేత పుదుచ్చేరి మరియు రన్నరప్ గా నిలిచిన అండమాన్ అండ్ నికోబార్ ఐలాండ్స్ జట్లకు ట్రోఫీలు ప్రధానం చేశారు. టోర్నీ ఆసాంతం తన ఆల్ రౌండర్ నైపుణ్యంతో అటు బ్యాటింగ్ ఇటు బౌలింగ్ లో రాణించిన బి. ప్రభు "మ్యాన్ ఆఫ్ ద సిరీస్" మరియు "మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్"లుగా ఎంపికయ్యారు. బెస్ట్ బ్యాట్స్ మెన్ గా ఏపీకి చెందిన రాఘవ రాహుల్, బెస్ట్ బౌలర్ గా కే. పి. యాదవ్ అండమాన్, బెస్ట్ ఫీల్డర్ గా మహమ్మద్ హాసన్ అండమాన్ ఎంపికయ్యారు.

**డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ...**

ఐదు రోజుల పాటు అత్యంత ఉత్సాహభరితంగా సాగిన ఈ టీ-20 క్రికెట్ టోర్నమెంట్ క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణ, టీమ్ స్పిరిట్ కు ప్రతీకగా నిలిచిందన్నారు. దేశం నలుమూలల నుంచి వచ్చి ఈ టోర్నీలో పాల్గొన్న పోలీసు జట్లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రేక్షకులను అలరించాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్), ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ పలు విద్యాసంస్థలు మరియు ఇతర భాగస్వామ్య సంస్థల సహకారంతో ఈ టోర్నమెంట్ విజయవంతమైందని పేర్కొన్నారు. ఇలాంటి జాతీయస్థాయి క్రీడా వేడుకలు, పోలీసు సిబ్బందిలో శారీరక ధృఢత్వం, మానసిక స్థైర్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు. మైదానంలో కనిపించిన క్రమశిక్షణ, పట్టుదల, పోరాటతత్వం సేవలోనూ ప్రతిబింబించాలని పోలీసు దళాలకు ఈ సందర్భంగా డీజీపీ దిశానిర్దేశం చేశారు. మొట్టమొదటి సారిగా ఈ టీ-20 పోలీస్ టోర్నమెంట్ ను డీడీ-స్పోర్ట్స్ ఛానెల్ 160 దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం చేసిందని తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి ఈ టోర్నీలో పాల్గొన్న పోలీసు జట్ల ఆట తీరు ప్రశంసనీయమని, క్రీడా స్ఫూర్తితో పోటీప డి టోర్నమెంట్ గౌరవాన్ని మరింత పెంచారని తెలిపారు. భవిష్యత్తులో క్రీడలను ప్రోత్సహిస్తూ.. పోలీసు దళాల ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు. రాజధాని అమరావతి కేంద్రంగా నిర్మిస్తున్న స్పోర్ట్స్ సిటీకి ఈ పోటీలు స్ఫూర్తిగా నిలిచి భవిష్యత్తులో నిర్వహించబోయే జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు వేదికగా తెలుస్తాయ న్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో అట్టహాసంగా ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుక... ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ టీమ్ ప్రదర్శించిన బైక్ విన్యాసాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి... సాహసకృత్యాలు అలరించాయి. టోర్నమెంట్లో పాల్గొన్న టీంల నుండి డీజీపీ హరీష్ కుమార్ గుప్తా గౌరవ వందనం స్వీకరించారు. ఈ పోటీలను విజయవంతంగా



నిర్వహించిన ఐజీపీ కె.వి.మోహనరావు, (స్పోర్ట్స్ అండ్ వెల్ఫేర్) మరియు డిఐజీ వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ కె.కె. అన్బురాజన్, ఈ టోర్నమెంట్ విజయవంతం కావడానికి విశేషంగా కృషిచేసిన సిబ్బంది. మరియు గ్రౌండ్ స్టాఫ్ లను డీజీపీ అభినం దిస్తూ వారందరికీ మెమోంటోలు అందజేశారు. అత్యంత ఉత్కంఠభరితంగా, హోరాహోరీగా 5 రోజుల పాటు సాగిన సౌతాజోన్ పోలీస్ టీ 20 క్రికెట్ టోర్నమెంట్ ముగిసినట్లు డిజిపి హరీష్ కుమార్ గుప్తాప్రకటించడంతో పోటీలు ముగిసాయి.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీజీ లా అండ్ ఆర్డర్ ఎన్. మదుసూదనరెడ్డి,, ఐజీపీ కె.వి. మోహనరావు, (వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్), డీఐజీ అన్బురాజన్, (వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్), విజయవాడ నగర కమిషనర్ ఎస్వీ. రాజశేఖర్ బాబు, ఐజీపీలు శ్రీకాంత్, బి. రాజకుమారి, రవిప్రకాష్ పోలీసు శాఖకు చెందిన తదితర పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జల్ జీవన్ మిషన్ పనులపై ప్రత్యేక దృష్టిపెట్టండి

- **త్వరితగతిన పూర్తయ్యేలా కృషిచేయండి**
- **తాగునీటి నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ అవసరం**
- **వేసవి సన్నద్ధత పకడ్బందీగా ఉండాలి**
- **జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

జల్ జీవన్ మిషన్ (జేజేఎం) పనులపై ప్రత్యేక దృష్టిపెట్టి త్వరితగతిన పూర్తయ్యేలా చూసి పథకం ఫలాలు ప్రజలకు చేరువయ్యేలా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా జల, పారిశుధ్య మిషన్ (డీడబ్ల్యూఎస్ఎం) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జల్ జీవన్ మిషన్ - కుళాయి కనెక్షన్లలో పురోగతితో పాటు పథకం పనితీరుపై సమీక్షించారు. అదేవిధంగా స్వచ్ఛభారత్ మిషన్ (గ్రామీణ్)- ఓడీఎఫ్ ప్లస్, ఘన ద్రవ వ్యర్థాల నిర్వహణ, నీటి నాణ్యత పర్యవేక్షణ, నిఘా తదితరాలపై చర్చించారు. ఎ.కొండూరు లో మండ లంలోని సీకేడీ ప్రభావిత ప్రాంతాల్లో ఇంటి కుళాయి కనెక్షన్ల భౌతిక స్థితిని పరిశీలించి నివేదిక సమర్పించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. 100 శాతం కనెక్షన్లు కల్పించేందుకు డీపీవోకు ఆదేశాలిచ్చారు. గొల్లమండల తండా, జమలగడ్డ, దీప్లానగర్ ఆవాసాలకు అవసరమైన



క్లియర్ వాటర్ సంప్ నిర్మాణం పూర్తిచేసి మార్చి నాటికి తాగునీటి సదుపాయం కల్పించా ల న్నారు. వేసవిలో ఎక్కడా తాగునీటికి కొరత లేకుండా పకడ్బందీ ప్రణాళికలు అమలు చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. నిరంతర నాణ్యమైన తాగునీటి సరఫరా జరిగేలా చూడాల న్నారు. షెడ్యూల్ ప్రకారం చేతి పంపులు, బోర్‌వెల్స్ మరమ్మ తులు, పైపులైన్ల లీకేజీల నివార ణ, కలుషిత నివారణ వంటి వాటి పనులు జరిగేలా చూడాల న్నారు. ఆరోగ్యం, విద్య, మహి ళా & శిశు సంక్షేమ శాఖలతో సమన్వ యం చేసుకుంటూ జిల్లాలో తాగునీటి సరఫరా వ్యవ స్థలో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు.స్వర్ణాంధ్ర @ 2047 లక్ష్యాల సాధనలో స్వచ్ఛమైన తాగునీటి సరఫ రా కూడా కీలక అంశమని.. ఈ నేపథ్యంలో నీటి నాణ్యత పర్యవేక్షణ వ్యవస్థను పకడ్బందీగా అమలుచేయాలని స్పష్టం చేశారు. మార్గదర్శ కాలకు అనుగుణంగా నిర్దిష్ట కాలపరిమితుల్లో నీటి వనరుల శాంపిళ్లను పరీక్షించి, ఫలితాలను ఆన్‌లైన్లో నమోదు చేయాలన్నారు. పీహెచ్, టీడీఎస్, హార్డ్‌నెస్, ఫ్లోరైడ్, ఐరన్, నైట్రేట్ వంటి వాటితో పాటు భౌతిక, రసాయన, బ్యాక్టీరి యాలజికల్ పరామితులపై దృష్టిసారించాల న్నా రు. క్లోరినేషన్‌తో పాటు పాఠశాలలు, అంగన్వాడీలు, పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, హాస్టళ్లు వంటి వాటిలో ట్యాంకుల శుద్ధి సరైన విధంగా జరిగేలా సమన్వయ శాఖల అధికారుల పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. సమావేశంలో జెడ్‌పీ సీఈవో కె.కన్నమనాయుడు, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఎ.రామకృష్ణారావు, డీపీవో పి.లావణ్యకుమారి, డ్వామా పీడీ ఎ.రాము, వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, విద్య, వైద్యం, ఐసీడీఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నమూనాల ఫలితాలతోనే రాజమహేంద్రవరం కల్తీ పాల మూలాలపై స్పష్టత

**మరో 3 నుంచి 5 రోజుల్లో పరీక్షల ఫలితాల రాక**

**ఏడుగురి పరిస్థితి ఆందోళనకరం**

**చెన్నై, ముంబై నుంచి రానున్న ప్రత్యేక మందులు**

**నిలకడగా మిగిలిన వారి ఆరోగ్యం**

**బాధితుల నివాస ప్రాంతాల్లోని స్థానికుల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ**

**24 గంటలపాటు అందుబాటులో ఉండేలా వైద్యుల నియామకం**

**పాలలో యూరియా కలిసిన ఆనవాళ్ల సమాచారం లేదు**

**రాష్ట్ర వ్యాప్తంగా పాల విక్రయ కేంద్రాల్లో తనిఖీల కోసం ప్రత్యేక డ్రైవ్**

**విలేకర్ల సమావేశంలో వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు వీరపాండియన్, నీలకంఠారెడ్డి వెల్లడి**




ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

రాజమహేంద్రవరం కల్తీ పాల ఘటనకు సంబంధించి ఆసుపత్రిలో ఉన్న వారికి మెరుగైన వైద్యాన్ని అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్ వెల్లడించారు. పాలలో యూరియా ఆనవాళ్ల గురించి ఇప్పటివరకు తమ దృష్టికి రాలేదని చెప్పారు. ఒకవేళ పాలలో యూరియా కలిసినట్లయితే వెంటనే కిడ్నీ ఫెయిల్యూర్, కాలేయం దెబ్బతినడం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవని పేర్కొన్నారు. యూరియా కలిసిన పాలను దీర్ఘకాలం సేవిస్తేనే కిడ్నీ, లివర్ ఫెయిల్యూర్, మూత్రం రాకుండా స్తంభించడవంటి సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు చెప్పారని తెలిపారు. ఇథలిన్ గ్లైకాల్ కలిసిన పాలను సేవించిన మూడు, నాలుగు రోజులకు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని కూడా చెప్పారని పేర్కొన్నారు. అసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొత్త కేసులు మంగళవారం ఏమీ నమోదుకాలేద న్నారు.మంగళగిరిలోని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన విలేకర్ల సమావేశంలో ఇన్స్టిట్యూటు ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఫుడ్ సేఫ్టీ డిపార్టుమెంటు) డైరెక్టర్ నీలకంఠారెడ్డితో కలిసి వీరపాండియన్ విలేకర్ల సమావేశంలో మాట్లాడారు రాజమహేంద్రవరంలో జరిగిన ఘటనకు సంబంధించి పాలను శీతలికరణచేసే మిషన్లో కూలెంటుగా ఉపయోగించిన ఇథలిన్ గ్లైకాల్ లీక్ అయినట్లు పోలీసుల విచారణలో గుర్తించారని చెప్పారు. తాము బాధితుల ఇళ్లల్లో ఉపయోగించగా మిగిలిన పెరుగు, నెయ్యి, వెనిగార్, పాల నమూనాలను 10 వరకు సేకరించి వాటిని పరీక్ష నిమిత్తం హైదరాబాద్, కాకినాడలోని జాతీయ ఆహార భద్రత సంస గుర్తించిన ప్రయోగశాలలకు పంపించామని తెలిపారు విక్రేత విక్రయించిన పాలు దొరకలేదని, అయితే పెరుగు, పన్నీర్, నెయ్యి, మీగడ నమూనాలు సేకరించామన్నారు నీటి ఫలితాలు బుధవారం నుంచి శనివారం మధ్య దశల వారీగా వచ్చే అవకాశం ఉందని తెలిపారు నీటి ఆధారంగానే పాల కల్తీకి సంబంధించి స్పష్టత వస్తుందని భావిస్తున్నామని తెలిపారు.

**ఏడుగురి పరిస్థితి ఆందోళనకరం**

రాజమహేంద్రవరం ఘటనకు సంబంధించి ఇప్పటివరకు నలుగురు మరణించారని తెలిపారు ప్రస్తుతం 15 మంది పలు అసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని తెలిపారు వీరిలో ముగ్గురు వెంటిలేటర్లు, ఇద్దరు డయాలసిస్, మరో ముగ్గురు వెంటిలేటర్-డయాలసిస్పై ఉన్నారని వీరపాండియన్, నీలకంఠారెడ్డి వివరించారు. మొత్తం ఏడుగురి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని పేర్కొన్నారు చికిత్స పొందుతున్న వారిలో ఐదునెలల పాపతోపాటు ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారని తెలిపారు.

**చెన్నై, ముంబయి నుంచి ప్రత్యేక మందుల రాక**

బాధితుల ఆరోగ్య పరిస్థితిని సీనియర్ నెఫ్రాలజిస్ట్ రవిరాజ్ సూచనల మేరకు కిడ్నీల పనితీరు త్వరగా మెరుగుపడేందుకు వీలుగా ఇక్కడ అందుబాటులో లేని మందులను చెన్నై, ముంబయి నుంచి తెప్పిస్తున్నామని తెలిపారు వీటితో వెంటనే బాధితులకు చికిత్స అందిస్తామని వెల్లడించారు. ఈ నెల 16న ఇళ్లకు పాల సరఫరా జరిగిందని కొందరిలో ఆలస్యంగా లక్షణాలు బయటపడే అవకాశం ఉందని తెలిపారు దీనివల్ల 24 గంటలపాటు వైద్యులను సదరు ప్రాంతాల్లో అందుబాటులో ఉంచామని చెప్పారు. మరో నెల వరకు ఈ చర్యలు కొనసాగుతాయని వెల్లడించారు.

**రక్త పరీక్షల ఫలితాలకు అనుగుణంగా ముగ్గుర్ని ఆసుపత్రుల్లో చేర్పించాం**

రక్త పరీక్షల ద్వారా క్రియాటిన్ స్థాయి ఎక్కువగా ఉన్న వారిలో ఇద్దరిని గుర్తించి ఆసుపత్రుల్లో చేర్పించామని అధికారులు వివరించారు. వ్యాపారి దగ్గర పాలు కొనుగోలుచేసి, 110 కుటుంబాలకు చెందిన 315 మంది రక్తనమూనాలు సేకరించామన్నారు వీరిలో ఇద్దరికి క్రియాటినిన్ సాయి ఎక్కువగా ఉండడం, మరొకరిలో అనుమానిత లక్షణాలు కనిపించడంతో ముగ్గురిని చికిత్స నిమిత్తం ఆసుపత్రుల్లో చేర్పించామన్నారు. వీరి ఆరోగ్య పరిస్తితి నిలకడగా ఉందని వెల్లడించారు.

**కొనసాగుతున్న పోలీసుల విచారణ**

రాజమహేంద్రవరం ఘటనకు సంబంధించి పోలీసులు అదుపులో ఉన్న వ్యక్తి నుంచి సేకరించిన సమాచారం ప్రకారం డెయిరీ పాల నిల్వల విషయంలో కూలెంటుగా వాడిన ఇథలిన్ గ్లైకాల్, ఇతర అంశాల గురించి విచారణ సాగుతుందని పేర్కొన్నారు. పాల శీతలీకరణ యంత్రానికి మరమ్మతులు చేసిన మెకానిక్ను సైతం పోలీసులు విచారించారని, అది మరమ్మతుకు గురైతే తాను సరిచేశానని తెలిపారు. ఇంకా తీవ్ర స్థాయిలో విచారణ జరుపుతున్నారని పేర్కొన్నారు.

**పాల విక్రయ, నిల్వ కేంద్రాల్లో తనిఖీలు**

రాష్ట్ర వ్యాప్తంగా పాల వర్తకులు, పాల తయారీదారులు, నిల్వదారులు, హోల్సేల్ వర్తకుల నుంచి నమూనాల సేకరణ బుధవారం నుంచి ప్రారంభించనున్నట్లు ఐపీఎం డైరెక్టర్ నీలకంఠారెడ్డి వెల్లడించారు వారివద్ద ఆధీకృత లైసెన్సులు ఉన్నాయా? లేవా అన్న వాటిపై తనిఖీల్లో గుర్తించనున్నామని తెలిపారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

ప్రజాభూమి

జనరల్ 13

బుధవారం 25, ఫిబ్రవరి 2026

# రీ-సర్వే, పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి.**



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

జిల్లా కలెక్టరేటు జిల్లా కలెక్టరు ఛాంబరు నుండి మంగళవారం జిల్లా కలెక్టరు కె.వెట్రి సెల్వి పాల్గొన్నారు. జలవనరులు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ముఖ్యమంత్రికి ఎక్స్-అఫీషియో ప్రత్యేక సిఎస్ జి.సాయి ప్రసాదు, ల్యాండు అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనరు జి.జయలక్ష్మి సంయుక్తంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో భూ హక్కులు ధృవీకరణ, రైతులకు భద్రత కల్పించడం, రీ సర్వే సంబంధిత లోపాలను సరిదిద్దడం లక్ష్యంగా పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లకు వివరించారు.అమరావతి నుంచి జలవనరులు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మరియు ముఖ్యమంత్రికి ఎక్స్- అఫీషియో ప్రత్యేక సిఎస్ జి.సాయిప్రసాదు, ల్యాండు అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనరు జి.జయలక్ష్మి సంయుక్తంగా మాట్లాడుతూ పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ, రీసర్వే ప్రగతి అంశాలుపై మరింత వేగవంతం చెయ్యాలని, పి జి ఆర్ ఎస్ రెవెన్యూ క్లినిక్లు ముటేషన్లు, ఐవీఆర్ఎస్ సేకరణ రెవెన్యూ డిజిటల్ రికార్డుల రూప కల్పన పురోగతి అంశాలుపై దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో రీసర్వే, పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ ప్రక్రియను పూర్తి చెయ్యాలని సూచించారు. ఈకేవైసీ పూర్తి చెయ్యాలని ప్రతి రెండు రోజులకు సంబంధించిన ప్రగతి నివేదికలను జిల్లా కలెక్టర్లుకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రీసర్వే, మ్యూటేషన్, 1బి నమోదు తదితర అంశాలుపై వివరించారు. జిల్లాలో రీసర్వే పూర్తయిన 182 గ్రామాల్లో 79,500 పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ పంపిణీ చెయ్యడం జరిగిందని వివరించారు. మార్చి నెలలో మరో పది గ్రామాల్లో పంపిణీ చేస్తామని, ఇప్పటివరకు ప్రతి నెల నియోజకవర్గంలో రెండు గ్రామాలు చొప్పున ఈ ప్రక్రియను నిర్వహిస్తున్నామని అన్నారు. రానున్న ఏప్రిల్ మాసం నుండి నియోజక వర్గాలు వారి మరిన్ని గ్రామాలలో పంపిణీ చేసేందుకు కార్యచరణను రూపొందించటం జరిగిందన్నారు. మ్యూటేషన్, డెత్ వంటి కారణాలు వల్ల సమస్యలు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. లబ్ధిదారులకు బయోమెట్రిక్ విధానంలో పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 24 మండలాలకు సంబంధించి 248 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియను ప్రారంభించగా పేజ్-1లో 24 గ్రామాలు, పేజ్ -2 లో 30 గ్రామాలు, పేజ్-3 లో 59 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియను పూర్తి చేశామన్నారు. పేజ్-4 లో జరుగుతున్న 40 గ్రామాల్లో రీ సర్వే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని తెలిపారు. ఏప్రిల్ 02వ తేదీ నాటికి పూర్తి చెయ్యడం జరుగుతుందని జిల్లా కలెక్టరు వివరించారు.వీడియో కాన్ఫరెన్స్ లో నూజివీడు ఇంచార్జి సబ్ కలెక్టరు, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి, కెఆర్ సిసి డిప్యూటీ కలెక్టరు యల్.దేవకీదేవి, జిల్లా సర్వే సహాయ సంచాలకులు అన్సారీ, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ కోర్టు కేసుల్లో ఉచిత న్యాయ సహాయం పై సమీక్ష నిర్వహించిన జడ్జ్ ఎం. మాధురి



**ప్రజాభూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం**

తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో ఫ్యామిలీ కోర్ట్ జడ్జి ఎం. మాధురి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇంచార్జ్ బి. పద్మ, ప్యానల్ న్యాయవాదులు మరియు డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదుల మంగళవారం పాల్గొనగా మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఫ్యామిలీ కోర్ట్ జడ్జి ఎం. మాధురి వివిధ కేసుల్లో ఉచిత న్యాయ సహాయం అందిస్తున్న న్యాయవాదుల నుండి సంబంధిత కేసుల పురోగతి గురించి వివరాలు తెలుసుకున్నారు. అన్ని కేసులు సత్వర పరిష్కారం కావాలని, సమస్యలు ఉన్న సందర్భంలో వెంటనే జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు సమాచారం అందించాలన్నారు.అదనంగా, క్రిమినల్ కేసులకు సంబంధించి బెయిల్ కోసం వేయబడిన అర్జీల వివరాలపై కూడా అవగాహన పొందారు.

## చిన్నారి పునర్వికకు అండగా మేము సైతం అంటూ.....

**అఖిల్ స్కూల్ విద్యార్థులు,ఉపాధ్యాయులు...**
**30 వేల రూపాయలు ఆర్థిక సాయం**
**అభినందించిన చైర్మన్ ఇనకోటి గంగాధర్**



**ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు**

కర్నూలు జిల్లా వెల్దుర్తి గ్రామానికి చెందిన మంగలి సురేష్ కుమార్,పుష్పావతి దంపతుల కుమార్తె చిన్నారి పునర్విక స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ అనే అరుదైన వ్యాధితో బాధపడటంతో పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో చిన్నారి పునర్విక ప్రాణాన్ని కాపాడడానికి ఎవరికి వారే పెద్ద ఎత్తున విరాళాలు సేకరిస్తున్నారు.అందులో భాగంగా పునర్వికకు వైద్య ఖర్చులు నిమిత్తం ప్రత్తిపాడు అఖిల్ స్కూల్ విద్యార్థులు,ఉపాధ్యాయులు మానవతా దృక్పథంతో చలించిపోయి 30 వేల రూపాయలు అందించి విద్యార్థులు ఉదారత చాటుకున్నారు.ఈ సందర్భంగా చిన్నారి పునర్విక ప్రాణాన్ని కాపాడడానికి మేము సైతం అంటూ ముందుకొచ్చి విరాళాలు ఇచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులని చైర్మన్ ఇనకోటి గంగాధర్ అభినందించారు.

# ఏలూరులో జేఏసీ పునర్నిర్మాణ సమావేశం

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**




రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ ఏ విద్యాసాగర్ మరియు సెక్రటరీ జనరల్ కె.ఎస్ ఎస్ ప్రసాద్ నిర్ణయం మేరకు జిల్లాల వారీగా జేఏసీ పునర్నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.ఈ నేపథ్యంలో ఏలూరు జిల్లాలో జేఏసీ పునర్నిర్మాణ అవసరం ఉన్నందున, ఇరిగేషన్ గెస్ట్ హౌస్ (ఇరిగేషన్ డేటా కాంప్లెక్స్) లో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేసంలో ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్గా చోడగిరి శ్రీనివాస్,సెక్రెటరీగా రామారావు ను ఏనుకున్నారు.ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

అనంతరం మీడియాతో మాట్లాడిన నాయకులు,జేఏసీ బలోపేతంతో ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే లక్ష్యమని తెలిపారు.అలాగే ఉద్యోగుల 12వ పి ఆర్ సి, డి ఎ వెంటనే విడుదల చేయాక పోవటం వల్ల నిరసన వ్యక్తం చేశారు.ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తులో ఉద్యమాలను మరింత ఉధృతం చేసే అవకాశం ఉందని వారు హెచ్చరించారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాద్రి జటాయువు ఆధ్వర్యంలో అగ్నిబాధితులకు నిత్యావసరాలు పంపిణీ

**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం**

ఇటీవల మొద్దులగూడెం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో సోడి శరత్, సరోజిని అనే వాళ్లకు చెందిన రెండు పూరిళ్లు అగ్నికి ఆహుతి అయి సర్వం కోల్పోయిన బాధితులకు, లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాద్రి జటాయువు వారి ఆధ్వర్యంలో నిత్యావసరాలు, వంట పాత్రలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ ప్రమాదంలో ఇల్లు పూర్తిగా దగ్ధమవ్వడంతో పాటు, ఇంట్లోని సామాగ్రి, బట్టలు, ధాన్యం కాలిపోయినందకు బాధాకరం అని ఈ విషయం తెలుసుకున్న విఆర్ పురం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు



అండిమేని లీలకృష్ణ నాగేంద్రప్రసాద్ మరియు కాంగ్రెస్ పార్టీ మండల బృందం కుంజా రమేష్ బాధితుడు సోడి శరత్ కుటుంబాన్ని సరోజిని కుటుంబాన్ని పరామర్శించి, ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని ఆ కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నక్క వెంకన్న నిత్యావసర సరుకులు, వంట పాత్రలు అందజేసి, బాధితులకు అండగా ఉంటామని, ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు సూర్యనారాయణ, విజయ్ రెడ్డి, చైతన్య, సత్యనారాయణ, వెంకన్న కుంజ రమేష్ కూనవరం మండల అధ్యక్షులు వెంకటరమణ నరసింహారావు, కుంజ గాంధీ, కారం దేవరాజు, దుర్గారావు, ముత్తయ్య, తెల్లం సాయిబాబు, ముచికి శేఖర్, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ (ఎంఎల్) వినోద్ మిశ్రా మండల కమిటీ సమావేశం

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం.**



లింగంపర్తి గ్రామంలో సిపిఐ(ఎంఎల్) వినోద్ మిశ్రా మండల కమిటీ సమావేశం మంగళవారం జరిగింది.మండల కార్యదర్శి ఎన్నిక నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వర రావు ముఖ్య అతిథిగా పాల్గొని. మండలంలో ప్రజా సమస్యలు విపరీతంగా పెరిగిపోయిన పుటికీ అధికారంలోకి రాకముందు హామీలు ఇచ్చిన కూటమి. తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని. సూపర్ సిక్స్ పథకాలు అరకొర గానే జరిగాయని. సంపూర్ణంగా చిత్తశుద్ధిగా జరగలేదని ప్రజలు విద్యార్థులు కమ్యూనిస్టులు గిరిజనులు రోడ్డు ఎక్కి గొడవ చేస్తే. జ్ఞాపకం వచ్చిన రమణయ్యపేట .జేఅన్నవరం రోడ్డు. 10 సంవత్సరాల నాటికి పనులు మొదలు పెట్టారని అప్పనపాలెం బ్రిడ్జి ఎందుకు వేయలేకపోతున్నారు.. ఏలేశ్వరంలో మెయిన్ రోడ్ వెడల్పు నిమిత్తం డ్రైన్లు వేసి ఎందుకు పనిచేయని డ్రైన్న్ గా. చెత్త చెదారంతో డస్ట్ పిన్ గా, మారిన డ్రైన్స్.. జగన్ ప్రభుత్వం లో ఇచ్చిన ఇండ్ల స్థలాలు కాలనీలు. వ్యాపారంగా మారుతున్నాయని.. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క హౌసింగ్ కాలనీ మంజూరు కాలేదని. నూతన పెన్షన్ అమలు కాలేదు . విద్యుత్ ప్రైవేట్ కర్ణ చేసి. పేదలకు భారం చేశారని కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతి ఉపాధి పథకాన్ని పేరు మార్చేసి నిర్వీర్యం చేస్తున్నారని.. ప్రశ్నించే మన్యంలో అడవి బిడ్డల సంపదను పట్టుకుపోవడానికిఆదివాసీలను నక్సలైట్లుగా ముద్ర వేసి . గిరిజనులను చంపుతా ఉన్నారు.. ప్రజా వ్యతిరేక పాలన పై పోరాడాలి. అభ్యుదయవాదులు కమ్యూనిస్టులు మేధావులు అంబేద్కర్ లిస్టులో అందరూ ఐక్యతతో ముందుకు వెళ్ళినాడే. దోపిడి వర్గానికి భయం పుడుతుందని. సిపిఐ ఎంఎల్ ఆర్గనైజింగ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వర రావు ఈ సందర్భంగా ఆయన అన్నారు.. అనంతరం.16 మందితో. కూడిన ఏలేశ్వరం మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ కమిటీకి. మండలకార్యదర్శిగా.గంటేడీ. పెద నాగమణి.. సహాయ కార్యదర్శిగా కుందుల కృపా ప్రసాద్. నాగులపల్లి అర్జునుడు ఎగ్జిక్యూటి కమిటీ. కందుల క్రాంతి కుమార్. గుమ్మడి పాదాలమ్మ. గునాపు సాయి. బెడుగు రాఘవ. కమిటీ మెంబర్స్ మసీరపు రాజారావు వల్లి కొండలరావు గుడాల వీరబాబు దొమ్మేటి లక్ష్మి. పారేపల్లి అరుజమ్మ. ఎద్దు బుజ్జమ్మ. పాకాలోవబాబు. నాగులపల్లి సంకురయ్య సోమలకుశల. మండల కమిటీ ఎన్నిక కొసిరెడ్డి గణేశ్వరరావు అధ్యక్షతన జరిగినది.

# కల్తీ పాలు ఘటనపై జిల్లా యంత్రాంగం స్పందన అభినందనీయం

- బాధితులకు పూర్తి వైద్య సహాయం
- సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక సహాయం ప్రకటన
- ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి

**ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం**

కల్తీ పాలు సేవించి అనారోగ్యం పాలైన సంఘటనపై జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మరియు జిల్లా అధికారుల తక్షణ స్పందన అభినందనీయమని రాజమహేంద్రవరం పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి తెలిపారు.మంగళవారం ఉదయం స్థానిక కిమ్స్ , రెయిన్బో , ఆదిత్య ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులను ఆమె పరామర్శించారు. ఎంపీ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితుల వద్దకు వెళ్లి, అందుతున్న వైద్య సేవలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ, కల్తీ పాలు సేవించి 15 మంది అనారోగ్యం పాలవడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో నలుగురు మరణించగా, మిగిలిన 11 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని, వీరిలో ఇద్దరు చిన్నారులు ఉండటం మరింత విషాదకరమన్నారు. బాధితులకు అవసరమైన మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు.వారి చికిత్స ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా భరిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గణేష్ అనే పాల వ్యాపారి వద్ద పాల శీతలీకరణ యంత్రం నుంచి ఇథిలిన్ గ్లైకోల్ అనే రసాయనం లీక్ కావడం వల్లే ఈ ఘటన జరిగినట్లు ప్రాథమిక నిర్ధారణలో వెల్లడైందన్నారు. ఈ రసాయనం ప్రభావం ముఖ్యంగా 60 ఏళ్లు పైబడినవారికి, ఐదేళ్ల లోపు పిల్లలకు, అలాగే అధిక రక్తపోటు, మధుమేహం ఉన్నవారికి ఎక్కువగా ఉంటుందని తెలిపారు.సంఘటన వెలుగులోకి వచ్చిన వెంటనే జిల్లా యంత్రాంగం ఆయా ప్రాంతాలకు చేరుకుని బాధితులను ఆసుపత్రులకు తరలించడం, రక్త నమూనాలు సేకరించడం, 42 మంది రైతుల నుంచి పాల నమూనాలు సేకరించి ప్రయోగశాలలకు పంపించడం



వంటి చర్యలను ఆమె ప్రశంసించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా నగరంలోని పాల శీతలీకరణ యంత్రాల పనితీరుపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అలాగే పాడి పశువులకు హార్మోన్ ఇంజెక్షన్లు ఇవ్వకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఘటన వెలుగులోకి వచ్చిన వెంటనే ప్రభుత్వం బాధ్యత తీసుకుని బాధితుల వైద్య ఖర్చును పూర్తిగా భరిస్తోందన్నారు. అధికారులతో పాటు కూటమి నాయకులు పరిస్థితిని సమీక్షిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామన్నారు.

రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ, పాలు వినియోగించిన 293 మందికి రక్త పరీక్షలు నిర్వహించగా, ఇప్పటి వరకు 241 మందికి వచ్చిన నివేదికలు సురక్షితంగా ఉన్నట్లు తెలిపారు. మూల కారణాలను గుర్తించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. సంబంధిత వ్యాపారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలోని ఇతర డెయిరీలపై నిరంతర నిఘా, తనిఖీలు నిర్వహిస్తామని వెల్లడించారు. అలాగే పాలు, ఇతర ఆహార పదార్థాల కల్తీపై ఫిర్యాదుల కోసం ప్రత్యేక ఫోన్ నంబర్ ఏర్పాటు చేయడంతో పాటు, పూర్తిస్థాయి ప్రయోగశాల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించినట్లు తెలిపారు.

## రేకపల్లిలో రెండో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు



**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం**

మండలంలోని రేకపల్లి గ్రామంలో అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షా శిబిరాన్ని స్థానిక సర్పంచ్ పూనెం సరోజిని పూలమాలలు వేసి అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో కీలక సేవలు అందిస్తున్న అంగన్వాడీ కార్యకర్తల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సరికాదని, వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కోరారు. అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, కాలయాపన చేస్తే సహించేది లేదని, సమస్యలు పరిష్కారం కాకుంటే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సున్నం రంగమ్మ, సిపిఎం నాయకులు మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సోయం చిన్నబాబు, మండల నాయకులు పోడియం శ్రీరామ్మూర్తి, ప్రజానాట్యమండలి మండల అధ్యక్షులు సిహెచ్ సుబ్బారావు, అంగన్వాడి నాయకులు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబానికి మాజీ సర్పంచ్ నిత్యావసరాలు పంపిణీ

**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం**


మండలంలోని రాజుపేట గ్రామ పంచాయతీ తోటపల్లి (మొద్దుల గూడెం) గ్రామంలో ఇటీవల సొడి శరత్ కుమార్, సొడి సరోజిని లకు చెందిన 2 పూరి ఇళ్లు అగ్నికి ఆహుతి అవడం జరిగింది. బాధిత కుటుంబాలకి అండగా మేమున్నాం అంటూ తమ స్వంత గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుంజా రమేష్ మరియు తమ కుటుంబీకులు గ్రామ పెద్దలు అందరూ కలిసి బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు వంట పాత్రలు సామాగ్రి 25 కిలోలు బియ్యం నీళ డ్రమ్ము దుప్పట్లు తదితర సామాన్లు ను మంగళవారం పంపిణీ చేయడం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంజా రమేష్, మడకం జానయ్య, కుంజా గాంధీ, తెల్లం సాయిబాబు, కారం దేవరాజు, ముల్లి శ్రీనివాస్, సొడి శ్రీ రామూర్తి, మడకం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## బుధవారం విద్యుత్తు సరఫరా నిలిపివేత

**ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం**

ఉప్పలగుప్తం మండలంలో టి.చల్లపల్లి సబ్ స్టేషన్ పరిధిలో న్యూ 11 కె.వి ఆర్ డి ఎస్ ఎస్ ఫీడర్ వర్క్ జరుగుతున్నందున మండలంలోని టి.చల్లపల్లి,ఎస్.యానం, వాసాలతిప్ప, నక్క రామేశ్వరం, గ్రామాలకు బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించవలసిందిగా అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె రాంబాబు ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండలంలోని అడవినెక్కలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జోనల్ కోఆర్డినేటర్ డి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మత్తు పదార్థాలు ఆరోగ్యంతో పాటు భవిష్యత్తును నాశనం చేస్తాయని హెచ్చరించారు. ఆల్కహాల్, పొగాకు, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు.

## మాట నిలబెట్టుకున్న మంత్రి సారధి
## రూ.1.50 కోట్లతో సిలువగట్టు రహదారి పూర్తి



**ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు**

రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి నూజివీడు సిలువగట్టు పుణ్యక్షేత్రానికి రూ.1.50 కోట్ల వ్యయంతో రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయించారు. గత తిరునాళ్ల సందర్భంగా రహదారి సౌకర్యం కల్పిస్తామని ఇచ్చిన హామీని ఏడాది లోపే నెరవేర్చారు. ఈ పుణ్యక్షేత్రానికి ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు రావడంతో రహదారి అవసరం ఉందని స్థానికులు పేర్కొన్నారు. కొత్త రహదారి అందుబాటులోకి రావడంతో భక్తులకు సౌకర్యం కలిగిందని క్రైస్తవ పెద్దలు తెలిపారు. మంత్రి మాట నిలబెట్టుకున్నందుకు క్రైస్తవ సోదరులు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.

## ఘనంగా ప్రింటర్స్-డే వేడుకలు

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

ప్రింటింగ్ ప్రపంచంలో మారుతున్న కాలానికి అనుగుణంగా అధునాతన టెక్నాలజీని అందిపుచ్చుకుంటు ప్రతిఒక్కరు అభివృద్ధి చెందాలని కె.వి.ఆర్. నరసింహరావు అన్నారు. పాలకొల్లు మాస్టర్ ప్రింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో మంగళవారం ప్రింటింగ్ రంగ పితామహుడు "జొహన్నెస్ గూటెన్ బర్గ్' జన్మదినం సందర్భంగా ప్రింటర్స్-డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలకొల్లు ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ అధ్యక్షులు కారుమూరి వి.ఆర్. నరసింహారావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆఫ్ సెట్ ప్రింటర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ముత్యాల రామా రావు, ఇండస్ట్రీయల్ జిల్లా జనరల్ మేనేజర్ మంగపతిరావు ముఖ్యఅతిథులుగా హాజర య్యారు. ముందుగా గూటెన్బర్గ్ చిత్రపటానికి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అతిధులు మాట్లాడుతూ ప్రింటింగ్ రంగ పితామహుడు జొహన్నెస్ గూటెన్ బర్గ్ జర్మనీకి చెందనవాడని 1398లో జన్మించి, బంగారుపని వృత్తిగా ఎంచుకున్నాడు. 1439 లో ముద్రాణ యంత్రాన్ని కనిపెట్టి ఎందరీ జీవితాలకు ఆదర్శంగా నిలిచారాని కొనియా డారు. అతిథులను ఘనంగా సత్కరించి చిరు జ్ఞాపకలను అందజేశారు.

ప్రజాభూమి

జనరల్ 14

బుధవారం 25, ఫిబ్రవరి 2026

## కల్తీ పాల ఘటన మృతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా అందించిన జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**-ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు**



ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

రాజమహేంద్రంలోని కల్తీ పాల ఘటన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన ఎక్స్ గ్రేషియా సొమ్ము మృతుల కుటుంబాలు ఒక్కరికి 10 లక్షల రూపాయలు చొప్పున మంగళవారం సాయంత్రం అందచేయడం జరిగింది.చౌడేశ్వర నగర్ కు చెందిన శేషగిరి రావు (72 పురుషుడు), గాంధీపురం కు చెందిన తాడి రమణి (58) తాడి కృష్ణ వేణి (76) మరణించారు వారికి మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక్కొక్కరికి 10 లక్షల వంతెన నలుగురికి ప్రభుత్వ ఎక్స్ గ్రేషియా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చేతుల మీదుగా బాధితులకు అందించారు.

## మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్ పులివెందుల పర్యటన

**తనను కలిసిన కార్యకర్తలు, ప్రజలు, అభిమానులకు వైయస్ జగన్ భరోసా**

**పులివెందుల క్యాంప్ కార్యాలయంలో జనంతో మమేకం**

**జై జగన్ నినాదాలతో మార్మోగిన క్యాంపు కార్యాలయం**

**జననేతను కలిసేందుకు కదిలి వచ్చిన జన సందోహం**



ప్రజాభూమి ప్రతినిధి-పులివెందుల

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ ప్రజలతో మమేకమయ్యారు. పులివెందుల చేరుకున్న ఆయన భాకరాపురం క్యాంపు కార్యాలయంలో తనను కలిసేందుకు వచ్చిన అభిమానులు, పార్టీ శ్రేణులు, అన్ని వర్గాల ప్రజలతో మాట్లాడారు. ప్రధానంగా కార్యకర్తల కష్టసుఖాలు అడుగుతూ..కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు, మంచి రోజులు ముందున్నాయని, ఎవరికి ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని ధైర్యమిచ్చారు. టీడీపీ నేతల అరాచకాలతో ఇబ్బందులు పడిన బాధితుల వెతలు వింటూ నేనున్నానని.. మీకేం కాదని భరోసా ఇచ్చారు. ప్రధానంగా కార్యకర్తలు, నాయకులు ప్రతి ఒక్కరితో మాట్లాడుతూ కష్టాలు అడిగి తెలుసుకున్నారు. కొన్నింటికి సంబంధించి ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డితో మాట్లాడి పరిష్కారం చూపాలని సూచించారు. కూటమి ప్రభుత్వం చాలా దారుణంగా వ్యవహరిస్తోందని, అరాచక పాలన సాగిస్తోందని, అకారణంగా దాడులు చేస్తున్నారని పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు వైయస్ జగన్ వద్ద వాపోయారు. దీనికి ఆయన స్పందిస్తూ.. ఎవరూ అధైర్యపడొద్దని భరోసా కల్పించారు. టీడీపీ అరాచకాలను పార్టీ శ్రేణులు ధైర్యంగా ఎదుర్కోవాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ పోరాట పంథాను ఎంచుకుని ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఇటీవల హింసాత్మక రాజకీయాలకు పాల్పడుతున్న కూటమి నేతల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క పోలీసు వ్యవస్థనే కాకుండా అన్ని వ్యవస్థలను ఈ ప్రభుత్వం భ్రష్టు పట్టిస్తోందని వైయస్ జగన్ మండిపడ్డారు. ఏ ప్రభుత్వమైనా అధికారంలోకి వస్తే ప్రజలకు మేలు చేయాలిగానీ.. కీడు చేయకూడదన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలో ఉన్నప్పుడు కులం, మతం, పార్టీ అని చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ మంచి చేశామని వైయస్ జగన్ గుర్తు చేశారు. టీడీపీ కూటమి సర్కార్ ప్రజలకు మేలు చేయడం పక్కనపెట్టి వైఎస్సార్‌సీపీ నేతులు, కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలు చేపట్టుడుమే పనిగా పెట్టుకుందని ఆగ్రహం వ్యక్తం చేశురు.

కష్టాలు వింటూ.. అక్కున చేర్చుకుంటూ.. క్యాంపు కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలు, సమస్యల పరిష్కారం కోసం వచ్చిన బాధితుల నుంచి వినతులను స్వీకరించారు. తెలిసిన ప్రతి ఒక్క కార్యకర్తను పేరు పేరునా పలకరించడమే కాకుండా కష్ట, సుఖాలు, ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. వారిని ఆప్యాయంగా పలకరిస్తూ అక్కున చేర్చుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నేనున్నానని.. ఏదైనా సమస్యలున్నా పార్టీ అండగా ఉంటుందని వివరించారు. కొంతమంది యువత ఆయనను అభిమానంగా వచ్చి కలుసుకున్నారు. వారి కోరిక మేరకు సెల్ఫీలు దిగుతూనే మరోవైపు ప్రతి ఒక్కరితో విడివిడిగా మాట్లాడుతూ వచ్చారు.

### జనమే జనం..

వైయస్ జగన్ పులివెందులకు వస్తున్నారని తెలుసుకున్న జనాలు భారీగా తరలి వచ్చారు. పార్టీ అభిమానులు, క్యాడర్‌తోపాటు యువత, దివ్యాంగులు, వృద్ధులు, మహిళలు ఇలా అందరూ తరలి రావడంతో ఎక్కడ చూసినా జనమే కనిపించారు. కార్యాలయ ప్రాంగణమంతా జగన్‌ను చూసేందుకు వచ్చిన అభిమానులతో పోటెత్తింది. వైఎస్ జగన్ నినాదాలతో హోరెత్తింది. జగన్‌ను చూడగానే ఉప్పొంగిన అభిమానంతో జై జగన్ నినాదాలతో హోరెత్తించారు.

## 24 తేది సాయంత్రం వైద్య ఆరోగ్య శాఖ విడుదల చేసిన హెల్త్ బులిటెన్

- గణేశ్వర రావు నుంచి పాలు కొనుగోలు చేసి నిలవ చేసిన పదార్థాలు వినియోగించ వద్దు
- కలెక్టర్ కీర్తి చేకూరి

ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

వైద్య ఆరోగ్య శాఖ విడుదల చేసిన రిపోర్ట్ ఆధారంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మంగళవారం ఒక ప్రకటనలో వివరాలు తెలియచేయడం జరిగింది. రాజమహేంద్రవరం నగర పరిధిలో నమోదైన పాల కల్తీ ఘటనపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ విడుదల చేసిన నివేదిక ఆధారంగా మంగళవారం మధ్యాహ్నం కలెక్టర్ కీర్తి చేకూరి వివరాలు వెల్లడించారు. 22 ఫిబ్రవరి నాడు కిమ్స్ హాస్పిటల్ నుండి జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి సమాచారం అందగా, లాలాచెరువు పరిధిలోని చౌడేశ్వరనగర్, స్వరూప్‌నగర్ ప్రాంతాలకు చెందిన పలువురు వృద్ధులు అనూరియా, వాంతులు, పొత్తికడుపు నొప్పి, తీవ్ర మూత్రపిండ వైఫల్యంతో ఆసుపత్రిలో చేరినట్లు గుర్తించారు. రక్తంలో యూరియా, సీరమ్ క్రియాటినిన్ స్థాయిలు అధికంగా ఉండటం వల్ల విషపూరిత ప్రభావం ఉన్నట్టు వైద్యులు నిర్ధారించారు. ప్రాథమిక ఎపిడెమియాలజికల్ పరిశీలనలో పాల వినియోగమే ప్రధాన కారణమని తేలింది. నరసాపురం గ్రామం, కోరుకొండ మండలంలోని వరలక్ష్మి మిల్క్ డెయిరీ నుండి 106 కుటుంబాలకు పాల సరఫరా జరిగినట్లు గుర్తించి, వెంటనే సరఫరాను నిలిపివేశారు. ప్రస్తుతం ఈ ఘటనలో 4 మరణాలు నమోదయ్యాయి. 15 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతుండగా, వారిలో 7 మంది ప్రమాదం నుంచి బయటపడ్డారు. మిగిలిన వారు వెంటిలేటర్, డయాలిసిస్ సహాయంతో చికిత్స పొందుతున్నారు. బాధితులకు అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచి, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు.ఘటనపై వెంటనే ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలను ఏర్పాటు చేసి జిల్లా పర్యవేక్షణ అధికారి, వైద్య నిపుణులు, సూక్ష్మజీవ శాస్త్రవేత్తలు, నెఫ్రాలజిస్టులు తదితరులతో



కూడిన బృందాలు రంగంలోకి దిగాయి. 14 ఫీల్డ్ సర్వేలెన్స్ బృందాలు 679 ఇళ్లను సందర్శించి 957 కుటుంబాలను స్క్రీనింగ్ చేశాయి. 110 కుటుంబాల్లో 293 మందిని గుర్తించి 315 రక్త నమూనాలు సేకరించగా, వాటిలో 313 సాధారణంగా ఉండగా 2 మందిలో యూరియా, క్రియాటినిన్ స్థాయులు పెరిగినట్లు వెల్లడైంది.ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.ఆహార భద్రత శాఖ అధికారులు వరలక్ష్మి మిల్క్ డెయిరీ వద్ద తనిఖీలు నిర్వహించి పాలు, పనీర్, నెయ్యి, తాగునీరు, వెనిగర్ నమూనాలను సేకరించారు. ప్రభావిత ఇళ్ల నుంచి కూడా పాలు, పెరుగు నమూనాలు తీసుకున్నారు. వీటిని పరీక్షల కోసం జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ కాకినాడ మరియు వింటా లాబ్స్ కు పంపించారు. సూక్ష్మజీవ, భౌతిక-రసాయన, విషపూరిత కల్తీ పదార్థాల పరీక్షలు జరుగుతున్నాయి.పోలీసు శాఖ టౌన్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లో క్రైం నెం. 90/2026గా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది. అనుమానిత పాల సరఫరాదారుని అదుపులోకి తీసుకొని విచారణ కొనసాగిస్తోంది. మృతదేహాల నమూనాలను ప్రాంతీయ ఫోరెన్సిక్ ప్రయోగశాలకు పంపించారు. అలాగే పశుసంవర్ధక శాఖ నాలుగు వెటర్నరీ వైద్యులతో బృందాన్ని ఏర్పాటు చేసి 41 పాల నమూనాలు, పశువులకు ఇచ్చే ఆహారం, నీటి నమూనాలను సేకరించి వెటరినరీ బయాలజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ కు పంపించింది. అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టడంతో పరిస్థితి ప్రస్తుతం నియంత్రణలో ఉందని కలెక్టర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు.

## అంగరంగ వైభవంగా అవధూత శ్రీ రామక్కమ్మ అమ్మవారి 46వ ఆరాధన గురుపూజోత్సవం

- భక్తులతో క్రికెట్లాడుతున్న అమ్మవారి ఆలయం
- అన్నదానంలో పాల్గొన్న వేలాది మంది భక్తులు

ప్రజా భూమి ప్రతినిధి-నారాయణవనం

చిత్తూరు జిల్లా విజయపురం మండలం కోసల నగరం మిట్టూరు గ్రామంలో వెలిసిన అవధూత శ్రీ రామక్కమ్మ అమ్మవారి ఆలయంలో 46వ ఆరాధన గురుపూజోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 6 గంటలకు శ్రీ రామక్కమ్మ అమ్మవారి చిత్రపటానికి అభిషేకం చేసిన తర్వాత వివిధ పుష్పాలతో సూ మనహారంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు చిత్తూరు తిరుపతి జిల్లాల నుండే కాకుండా తమిళనాడు రాష్ట్రం నుంచి వేలాది మంది భక్తులు వచ్చి శ్రీరామక్కమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీ రామక్క మ్మ అమ్మవారు భక్తులు కోర్కెలు తీర్చే తల్లిగా రుణ బాధలు, వ్యాధుల నుండి విముక్తి చేసి భక్తుల హృదయాలలో కొలిచే దేవతగా రామక్కమ్మ అమ్మవారు పూజలు అందుకుంటున్నారు. ఓం రామక్కమ్మ శ్రీరామక్కమ్మ జయ జయ రామక్కమ్మ అఖండనామ భజనలు సాయంత్రం 6 గంటలకు కోలాట భజనలు రాత్రి 8



గంటలకు గరుడ వాహనంపై శ్రీ రామక్కమ్మ అమ్మవారి చిత్రపటం ఊరేగింపు రాత్రి 10 గంటలకు వీధి నాటకం కార్యక్రమాలతో గురుపూజోత్సవం వైభవముగా జరిగింది. ఉదయం 9 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు భక్తులకు అన్నదానం చేశారు. శ్రీ రామక్కమ్మ అమ్మవారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తమకు తోచిన విరాళాలను అందజేసి కృపా కటాక్షాలు, ఆశీస్సులు పొందగలరని ఆలయ నిర్వాహకులు వాసుదేవస్వామి కోరారు. ఈ కార్యక్రమంలో ఉభయ దారులు,ఉపన్యాసకులు, భజన బృందం,భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యం వీడండి - ప్రాణాలు కాపాడండి..!

- హైవే అధికారుల 'సిమెంట్' మాయాజాలం: ప్రాణాలతో చెలగాటం..
- నడింపల్లి 'బాక్స్ డ్రైన్' వద్ద తప్పిన పెను ప్రమాదం - వాహనం దిగబడటంతో బట్టబయలైన మరో నిజం..
- పూతలపట్టు - నాయుడుపేట జాతీయరహదారిపై
- అడుగడుగునామృత్యుపాశాలు..
- అధికారుల నిర్లక్ష్యంపై భగ్గుమంటున్న స్థానికులు మరియు భక్తులు..
- పూతలపట్టు - నాయుడుపేట జాతీయ రహదారి నడింపల్లి వద్ద నాసిరకం పనుల భాగోతం బయటపడింది..!

ప్రజా భూమి ప్రతినిధి-చంద్రగిరి

హైవే అధికారులు, కాంట్రాక్టర్లు కలిసి చేస్తున్న "నాసిరకం" పనులు ఇప్పుడు సామాన్య ప్రజల ప్రాణాల మీదకు వస్తున్నాయి. భారీ వాహనాలు నిలిపే ట్రక్ లే-బై మరియు సర్వీస్ రోడ్డు మధ్య ఉన్న కాలువలపై పటిష్టమైన కాంక్రీట్ స్లాబ్‌లు వేయాల్సింది పోయి, కేవలం బండ కట్లు (రాతి బండలు లేదా కర్రలు) పరచి, వాటిపై సిమెంట్ పూత పూసి రంగులు అద్దారు. చూసేందుకు బలంగా ఉన్నట్లు కనిపించే ఈ నిర్మాణాలు, వాహనం ఎక్కగానే కుప్పకూలుతున్నాయి.నడింపల్లి 'బాక్స్ డ్రైన్' వద్ద వాహనం దిగబడటంతో బట్టబయలైన నిజం నడింపల్లి వద్ద సర్వీస్ రోడ్డుకు, మెయిన్ రోడ్డుకు మధ్య ఉన్న మిడిల్ కర్బ్ మరియు బాక్స్ డ్రైన్ వద్ద పరిస్థితి మరీ ఘోరంగా ఉంది. మూడు రోజుల క్రితం నడింపల్లి వద్ద సర్వీస్ రోడ్డు నుండి మెయిన్ రోడ్డుకు దాటుతున్న ఒక భారీ వాహనం, ఈ కాలువపై ఎక్కగానే ఆ నాసిరకం కట్లు విరిగిపోయాయి. దీంతో వాహన చక్రం లోతుగా కాలువలో దిగబడింది. అదృష్టవశాత్తూ వాహనం పక్కకు పడిపోకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. భారీ వాహనాలు తిరిగే చోట ఇలాంటి పనికి మాలిన పనులు చేయడం ఏమిటి..? కంకర పోసి, సిమెంట్ పూసి మమ్మల్ని మోసం చేస్తారా...? అని వాహనదారులు అధికారులను నిలదీస్తున్నారు.రహదారి నిర్మాణంలో పను



అనుమానాలను వ్యక్తం చేస్తున్న స్థానికులు... అదుపు తప్పిన వాహనాలు నేరుగా కల్వర్టులను గుద్దుకుంటున్నాయి. ప్రమాదం జరిగిన ప్రతిసారీ "డ్రైవర్ల నిద్రమత్తే కారణం" అని తేల్చేస్తున్న అధికారులు, అసలు రోడ్డు నిర్మాణంలో ఉన్న లోపాలను ఎందుకు సరిదిద్దడం లేదు..? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**గోవింద భక్తుల పరిస్థితి ఏమిటి..?**

ఈ మార్గం గుండా నిత్యం వందలాది మంది శ్రీవారి భక్తులు కాలినడకన వెళ్తుంటారు. రాత్రి వేళల్లో భక్తులు ఈ బలహీనమైన కల్వర్టులపై నడిస్తే, అవి విరిగి కాలువలో పడిపోయే ప్రమాదం ఉంది. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఏ ఒక్క భక్తుడికి ప్రమాదం జరిగినా సహించేది లేదని భక్తులు హెచ్చరిస్తున్నారు.జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారులు వెంటనే నడింపల్లి వద్ద ఉన్న బాక్స్ డ్రైన్లను, లే-బైలను తనిఖీ చేయాలి. కట్లు, కర్రలు తీసేసి ఐరన్ రాడ్లతో కూడిన శాశ్వత స్లాబ్లను నిర్మించాలి. నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టి, బాధ్యులైన అధికారులపై విచారణ జరపాలి.

## ప్రపంచ శాంతి కోసమే.... దివ్యజ్ఞాన సమాజం

### ప్రముఖ ఆడిటర్ సి. శేషాచార్యులు

ప్రజా భూమి ప్రతినిధి-మచిలీపట్నం

ప్రపంచ శాంతి కోసమే భారతదేశం వ్యాప్తంగా దివ్యజ్ఞాన సమాజం కృషి చేస్తుందని ప్రముఖ ఆడిటర్ సీనియర్ సభ్యులు సి. శేషాచార్యులు (అప్పాజీ )అన్నారు. ఇటీవల రాజమండ్రిలో జరిగిన రాష్ట్ర దివ్యజ్ఞాన సమాజ సదస్సుకు మచిలీపట్నం నుండి హాజరైన ఆరు సభ్యులను సన్మానించడానికి మచిలీపట్నం దివ్యజ్ఞాన సమాజం మంగళవారం సాయంత్రం ఈడేపల్లి లో ని ఆల్కట్ లాడ్జ్ బిల్డింగ్ లో మచిలీపట్నం శాఖ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అధ్యక్షతన మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆడిటర్ అప్పాజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కాలాతీత జ్ఞానానికి అంకితం కావాలని, నిత్యం సత్యము అనేది అంతులేని శక్తిని ఇస్తుందని అన్నారు. జిడ్డు కృష్ణమూర్తి రచనల ద్వారా ప్రతి ఒక్కరూ స్వయంకృషితో ఎదగాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆత్మజ్ఞానం పొందాలని అప్పాజీ అన్నారు. కులాలకు మతాలకు ప్రాంతాలకి అతీతంగా ప్రతి ఒక్కరు సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని అప్పాజీ అన్నారు. దివ్యజ్ఞాన సమాజం జాతీయ స్పీకర్ విశ్రాంత అధ్యాపకులు సవరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వివిధ మతాల సర్వోన్నత సత్యాన్ని అందరూ గ్రహించాలని, అన్ని మతాల మానవ మహోన్నత విలువలను నేటి యువతరం అందించాలని అన్నారు. అందుకోసం దివిజ్ఞాన సమాజం 150 సంవత్సరాలుగా కృషి చేస్తుందని తెలియజేశారు. మచిలీపట్నం దివ్యజ్ఞాన సమాజం అధ్యక్షులు న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి సదస్సులో రాజమండ్రిలో గత వారం మచిలీపట్నం నుండి ఆరుగురు



సీనియర్ సభ్యులు హాజరు కావడం అభినందనీయమని అన్నారు. సమాజ మార్పు కోసం యువతలో నైతిక విలువలు పెంచడం కోసం దివ్యజ్ఞాన సమాజం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. మరో సీనియర్ సభ్యులు కారుమూరి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సర్వకాలీనమైన సత్యాన్ని తెలుసుకోవడమే దివ్యజ్ఞానం అని అన్నారు. ప్రతి ఒక్కరూ వారిలోని అంతర్గత శక్తులను తెలుసుకోవాలని అన్నారు. ద్వ్యజ్ఞాన సమాజం కార్యదర్శి కొత్తకొండు రమేష్ రాష్ట్ర సదస్సు కార్యక్రమాలను వివరించారు. అనంతరం గౌరవ అధ్యక్షులు అప్పాజీని రాష్ట్ర సదసు కి హాజరైన ఆరుగురు సభ్యులను మచిలీపట్నం దివ్య జ్ఞాన సమాజం సన్మానించింది. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఎం. సత్యనారాయణ సీనియర్ న్యాయవాది గుడిసేవ మురళి ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## తిరుమలశెట్టి ఆదినారాయణ స్ఫూర్తి ప్రతి ఒక్కరికి ఆదర్శం: బండి రామకృష్ణ

ప్రజా భూమి ప్రతినిధి-మచిలీపట్నం

మచిలీపట్నంకు చెందిన తిరుమలశెట్టి ఆదినారాయణ40,000 వేలరూ విలువచేసే మూడు చక్రాల విద్యుత్ ఛార్జింగ్ తో నడిచే వాహనాన్ని జనసేన పార్టీ ఇంచార్జ్ డీసీఎంఎస్ చైర్మన్ బం డి రామకృష్ణ చేతుల మీదుగా జనసేన పార్టీ మచిలీపట్నం కార్యాలయంలో పెదకానూరుకు చెందిన పట్టపువెంకటస్వామికి అందజేశారు.ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ తిరుమలశెట్టి ఆదినారాయణ ప్రతి ఒక్కరికి స్ఫూర్తి అని పుట్టుకతో నడవలేని విభిన్న ప్రతిభా వంతుడైన పట్టపు వెంకటస్వామికి కు 40 వేల విలువైన విద్యుత్ ఛార్జింగ్ మూడు చక్రాల వాహనాన్ని అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారని తెలిపారు. సమాజంలో నిరుపేదలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అర్హులైన విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం నుండి సహకారం అందజేస్తామని ప్రభుత్వంతోపాటు దాతలు కూడా ముందుకు వచ్చి తమ వంతు సహంకారం



అందించడం మానవత్వానికి నిదర్శనమని బండి రామకృష్ణ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బందరు టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గడ్డంచిన్న శివయ్య లి లిప్రతినిధులు రాసంశెట్టి సాంబశివరావు,దాసరిశివ నాగేంద్రం, కూనసాని శివ నాంచా రయ్య చలమలశెట్టి వెంకటనాగరాజు జనసేన పార్టీ నాయకులు గడ్డంరాజు, దివి మహేశ్ పట్టపు వెంకటేశ్వరరావు, చిమట ఓంకారం, మోపిదేవి ఏడుకొండలు, పంచకర్ల శ్రీనివాస్, చలమలశెట్టి రమేష్, వాళ్లే రామినాయుడు, ఈవన మణిబాబు, తదితరులు పాల్గొన్నారు.